RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

హైదరాబాద్ 23 ఏప్రిల్ 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:273




## కాళేశ్వరం కేసులో హైకోర్టు ఊరట: కేసీఆర్, హరీశ్‌రావుకు తాత్కాలిక ఉపశమనం




హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని తెలంగాణ హై కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీష్ రావు లకు తాత్కాలిక ఊరట లభించింది.కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని ఆరోపణల నేపథ్యంలో సిపి ఘోష్ కమిషన్ నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. అయితే ఆ నివేదికపై చర్యలు తీసుకునే అవకాశముండటంతో కేసీఆర్, హరీశ్రావు హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు పరిశీలించిన హైకోర్టు, కమిషన్ ఏర్పాటు సరైనదేనని పేర్కొంటూనే, కమిషన్ తన నివేదిక రూపొందించే ప్రక్రియలో అవసరమైన నిబంధనలు పూర్తిగా పాటించలేదని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదికలోని నిర్ధారణలు "ప్రస్తుతం అమల్లోకి రాకూడదని స్పష్టం చేసింది.

అదేవిధంగా, ఈ నివేదిక ఆధారంగా పిటిషనర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వం, సంబంధిత అధికారులకు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# 148 కోట్లతో అప్రోచ్ రోడ్ల నిర్మాణం

**1:4 నిష్పత్తిలో ప్రతిపాదనలు పంపండి**

**ఇన్ఫ్రా స్ట్రక్చర్ మరియు క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**రాష్ట్రంలో మూడు సంవత్సరాల క్రితం బ్రిడ్జిలు నిర్మించినప్పటికీ వాటికి అప్రోచ్ రోడ్లు నిర్మించకపోవడం మూలంగా అవి నిరూపయోగంగా ఉన్నాయి, సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఇన్ఫ్రా స్ట్రక్చర్ మరియు క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన రూ.148 కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. సరైన పద్ధతిలో ప్రతిపాదనలు పంపితే ఆమోదం తెలపడం, అమలు చేయడం సులభం అవుతుందని పనులు వేగవంతం అవుతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. 1:4 నిష్పత్తిలో వివిధ శాఖల నుంచి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపితే సబ్ కమిటీలు చర్చించి ఆమోదం తెలుపుతామని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని జూన్ 8 లోపల అప్రోచ్ రోడ్ల నిర్మాణం పూర్తి కావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రగతిని తాను ప్రత్యేకంగా ప్రతి వారం సమీక్షిస్తానని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. టెండర్లు పిలవడం, పనులు చేపట్టడం , నాణ్యతతో పనులు పూర్తి చేయడం వంటి అన్ని అంశాలను తాను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఎక్కడా, ఎవ్వరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు దోషులను వదిలిపెట్టలేదు మహేష్ కుమార్ గౌడ్



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**
హైకోర్టు తీర్పు ఘోష్ నివేదికను తప్పు పట్టలేదు
దోషులను వదిలిపెట్టలేదు
దర్యాప్తు జరిపిన విధానంలో తప్పులను ఎత్తి చూపింది
అవినీతి జరిగింది వాస్తవం, ప్రజలకు తెలుసు
లక్ష కోట్లతో బిఆర్ ఎస్ కట్టిన ప్రాజెక్టు వారి హాయంలోనే కూలిపోయింది కుంగిపోయింది
రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిషన్ ను హైకోర్టు తప్పు పట్టలేదు
ప్రోసీజర్ లాప్స్ వున్నాయమని మాత్రమే చెప్పింది
దోషులను జైలుకు పంపించే ప్రక్రియ ఆగలేదు
కొద్ది రోజులు ఆగవచ్చు కానీ జైలుకు పోవడం ఖాయం
హైకోర్టు తీర్పు సిబిఐ ద్యాప్తుకు కానీ మరో దర్యాప్తు కు కానీ అడ్డంకి కాదు
రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి తదుపరి చర్యలకు పూనుకుంటుంది
కాళేశ్వరం ఏటియంగా మారింది, మాకు అప్పగిస్తే నెల రోజుల్లో చర్యలు వుంటాయని బిజెపి నేతలు చెప్పారు కదా
సిబిఐ కి అప్పగిస్తూ జీవో, నోటిఫికేషన్ జారీ చేసింది
కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదు
బిఆర్ ఎస్, బిజెపికి లోపాయికారీ ఒప్పందం వుండబట్టే చర్యలు తీసుకోవడం లేదా
హైకోర్టు ఎక్కడా, ఎవ్వరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు
దోషులు కాదని, అవినీతికి పాల్పడలేదని ఎక్కడా చెప్పలేదు
ఘోష్ నివేదిక ను ఎక్కడా హైకోర్టు తప్పుపట్టలేదు.
క్లీన్ చిట్ ఇచ్చినట్లు, సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదం
తీర్పును పూర్తిగా అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుంది
రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి అప్పగిస్తూ జీవో జారీ చేసింది, నోటిఫికేషన్ ఇచ్చింది
మరి ఎందుకు సిబిఐ ముందుకు పోవడం లేదో కిషన్ రెడ్డి, బండి సంజయ్ సమాధానం చెప్పాలి

# సంస్థ పరిరక్షణ, ప్రజా శ్రేయస్సు దృశ్య ఆర్టీసీ సమ్మె విరమించండి

## రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైద్రాబాద్ ఏప్రిల్ 22:()ఆర్టీసీ సోదరులకు నా కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి సంస్థ పరిరక్షణ, ప్రజా శ్రేయస్సు దృశ్య ఆర్టీసీ సమ్మె విరమించాలని విజ్ఞప్తి
సమ్మె సమస్యకు పరిష్కారం కాదు..ప్రభుత్వం ఉన్నతమైనటువంటి వ్యక్తిత్వం గల నలుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది..
నాలుగు వారాల్లో కమిటీ నివేదిక ఇవ్వాలని ఆదేశించాం..
కమిటీల పేరు తో కాలయాపన చేస్తామనడం పొరపాటు..
ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన 32 అంశాల్లో 29 అంశాలకు ప్రభుత్వం నుండి ఎలాంటి వ్యతిరేకత లేదు..అన్ని వెంటనే పరిష్కారం అయ్యే అంశాలు..
ఆర్టీసీ విలీనం ,గుర్తింపు సంఘాల ఎన్నికలు రెండు పెండింగ్ లో ఉన్నాయి..
ఈ రెండు అంశాల్లో పలు సాంకేతిక అంశాలు చరించాల్సి ఉంది..వారు అధ్యయనం చేయడానికి నాలుగు వారల గడువు అడిగాం..
ఈ రెండు అంశాలు ముఖ్యమంత్రి దగ్గర ,ఉప ముఖ్యమంత్రి దగ్గర చర్చిస్తామని నలుగురు అధికారుల కమిటీకి తెలియజేశాం..
ఆర్టీసీ విలీనం ఆలస్యం అయిన ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి..
గుర్తింపు సంఘాల ఎన్నికల విషయంలో నాయకుల మధ్య అంతర్యుద్ధం నాయకత్వ అంశాలు ఉన్నాయి
ప్రభుత్వం ఏర్పడగానే గతంలో పెండింగ్ లో ఉన్న 2017 పీఆర్సీ క్లియర్ చేశాం..పెండింగ్ డీఏ లు లేకుండా క్లియర్ చేశాం..
2013 పెండింగ్ బాండ్స్ క్లియర్ చేశాం
రూ.1205 కోట్లు ఉన్న పీఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు తగ్గించాం
రూ.690 కోట్లు ఉన్న సిసిఎస్ బకాయిలను రూ.300 కోట్లకు తగ్గించాం
ఇవే కాకుండా నెల వారిగా పీఎఫ్, సిసిఎస్ కి 75 కోట్లు చెల్లిస్తున్నాం..
ఉద్యోగుల పై పని భారం పడకుండా ఉండడానికి 4538 ఉద్యోగాల నియామకాలు భర్తీ త్వరలోనే పూర్తవుతుంది..
సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న 1134 కారుణ్య నియామకాలు చేపట్టాం..
గత ప్రభుత్వం లో వివిధ కారణాలతో శాశ్వతంగా సర్వీసు నుండి రిమూవ్ అయిన వారిలో ఇప్పటి వరకు దాదాపు 250 మందికి తిరిగి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది..
అన్ని అంశాలు పరిష్కారం చేస్తాం.. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది.. మూలిగే నక్క పై తాటి పండు పడ్డట్టు వద్దు..
గత ప్రభుత్వం లో 10 సంవత్సరాలుగా ఆర్టీసీ లో ఏం జరిగిందో కార్మికులందరికీ తెలుసు
ఆర్టీసీ లో ప్రయాణించింది పేదలు గ్రామీణ ప్రాంత ప్రజలు మన అక్కా చెల్లెల్లు ..
ప్రతి రోజు 65 లక్షల మంది ప్రయాణం చేస్తుంటే అందులో 45 లక్షల మంది మహిళలే ఉన్నారు..

# కాళేశ్వరం పై సీబీఐ విచారణకు సిద్ధమా నిజాయితీ ఉంటే ముందుకు రండి

## బీఆర్ఎస్ నాయకత్వానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్



హైదరాబాద్ :కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని పదే పదే చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు నిజంగా నిర్దోషులైతే, వెంటనే స్వయంగా సీబీఐ విచారణకు డిమాండ్ చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు.

కాళేశ్వరం అంశంపై హైకోర్టు "క్లీన్ చీట్" ఇచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి తీవ్రంగా విమర్శించారు. నిజంగా ఎలాంటి అవకతవకలు జరగలేదంటే, స్వతంత్ర సంస్థ ద్వారా విచారణకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

విచారణ జరిగితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే బీఆర్ఎస్ నాయకత్వం వెనుకడుగు వేస్తోందని, భారీ ఆర్థిక దోపిడీ, కమీషన్ల వ్యవహారం, కాంట్రాక్టుల లోపాలు అన్నీ బహిర్గతమవుతాయనే భయమే వారిని వెంటాడుతోందని మంత్రి అన్నారు. ఇదే భయంతో బీజేపీతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని, విచారణను తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యతపై ఇప్పటికే తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాలు కుంగిపోవడం, పంప్ హౌజ్‌లు దెబ్బతినడం వంటి సంఘటనలు యాదృచ్ఛికం కాదని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రాజెక్టులో జరిగిన పెద్ద ఎత్తున అవినీతికి నిదర్శనాలేనని పేర్కొన్నారు.

ఆనాటి టీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాల కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యత దెబ్బతిందని, అదే విధంగా నిర్మించిన చెక్ డ్యాములు కూడా కుప్పకూలిన ఘటనలు ప్రజల ముందు ఉన్న వాస్తవాలేనని మంత్రి గుర్తు చేశారు.

లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో ఎలాంటి అవినీతి జరగలేదన్నట్టుగా గ్లోబల్ ప్రచారానికి దిగడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని, ఇది టీఆర్ఎస్ పాలనలో పెరిగిన మాయాజాల రాజకీయాలే అని విమర్శించారు. నిజాన్ని దాచేందుకు ప్రచార యంత్రాంగాన్ని వినియోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు.

బీఆర్ఎస్ నాయకత్వం, ముఖ్యంగా కేసీఆర్ మరియు కేటీఆర్ ఈ అంశంపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, విచారణ నుంచి ఎందుకు తప్పించుకుంటున్నారో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్ట్‌పై పూర్తి స్థాయి పారదర్శక విచారణ జరగడం ప్రజాస్వామ్యంలో కనీస బాధ్యత అని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఖర్చు చేసిన ప్రతి రూపాయిపై లెక్క చెప్పాల్సిన రోజు దగ్గరలోనే ఉందని, ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టే వరకు ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. నిజం మీవైపు ఉంటే విచారణకు ముందుకు రావాలని లేకపోతే మీ భయం మీ తప్పును నిరూపిస్తుందన్నారు.

## ఆర్టీసీ సమ్మె పాపం కాంగ్రెస్ సర్కార్‌దే.. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైద్రాబాద్ ఏప్రిల్ 22 :రేవంత్ రెడ్డి 'మహాలక్ష్మి'లను రోడ్డు మీద పడేస్తారా?తెలంగాణ రాష్ట్రంలో రవాణా వ్యవస్థ ఇవాళ అస్తవ్యస్తంగా తయారైందంటే దానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గపు వైఖరే. ఎన్నికల వేళ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కార్మికులకు ఆశ చూపి ఓట్లు వేయించుకున్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వారిని నడిరోడ్డుపై నిలబెట్టారు. ఏడాది కాలంగా కార్మికులు తమ సమస్యల కోసం మొత్తుకుంటున్నా పట్టించుకోకుండా, ఇప్పుడు సమ్మెకు దిగగానే 'కమిటీల' పేరుతో కొత్త డ్రామాలు మొదలుపెట్టారు. ఇది కార్మికులను మోసం చేయడం కాదా?

ఉచిత బస్సు పథకం అని గొప్పలు చెప్పుకున్న రేవంత్ సర్కార్.. ఆ పథకానికి రావాల్సిన రూ.400 కోట్ల బకాయిలను ఆర్టీసీకి విడుదల చేయకుండా సంస్థను కావాలనే దివాలా తీయిస్తోంది. ఇవాళ బస్సులు లేక సామాన్య మహిళలు, గర్భిణీలు, వృద్ధులు రైల్వే స్టేషన్లలో, బస్టాండ్లలో పడుతున్న అవస్థలు చూస్తుంటే బాధ కలుగుతోంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేని ఈ చేతకాని ప్రభుత్వం.. ప్రజల ప్రాణాలతో, ప్రయాణాలతో చెలగాటమాడుతోంది. కరీంనగర్‌లో జరిగిన బస్సు ప్రమాదమే దీనికి నిదర్శనం.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సమస్యను పరిష్కరించాల్సింది పోయి, అహంకారంతో మాట్లాడుతున్నారు. చర్చల పేరుతో పిలిచి మళ్ళీ గడువు అడగడం అంటే కాలయాపన కాక మరేమిటి? కార్మికులపై ఆంక్షలు పెట్టడం, యూనియన్లను అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడానికి మీకు ఎందుకు అంత భయం?

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యంగా ఎన్నికల హామీ ప్రకారం ఆర్టీసీని తక్షణమే ప్రభుత్వంలో విలీనం చేయాలి. పెండింగ్‌లో ఉన్న 400 కోట్ల బకాయిలను విడుదల చేసి సంస్థను ఆదుకోవాలి. అద్దె బస్సు డ్రైవర్లు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి. కార్మికులారా.. మీరు చేస్తున్న ఈ ధర్మపోరాటానికి బిజెపి సంపూర్ణ మద్దతు ఇస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తన మొండివైఖరి వీడి వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకొని సమ్మెను విరమింపజేయాలన్నారు.

# ప్రజాబలం

23 ఏప్రిల్ 2026 గురువారం


## భారత్ లో పెరుగుతున్న ఆటమ్నల్ రొమాన్స్

ఒకప్పుడు అరవై ఏళ్లు వచ్చాయంటే... ఆధ్యాత్మిక చింతన, మనవలు, మనవరాళ్లతో కాలక్షేపం, విశ్రాంతి జీవితం మాత్రమే గుర్తుకు వచ్చేది. కానీ ఆధునిక భారత వృద్ధతరం మాత్రం నాకొక గాల్ ఫ్రెండ్ కావాలిరా అంటూ పాడుకుంటున్నారు. యూత్‌తో పోటీ పడి మరీ డేటింగ్ యాప్‌ల్లో ఖాతాలు తెరుస్తున్నారు. ప్రేమ, తోడు కోసం సెకండ్ ఇన్నింగ్స్ కోసం అడుగులు వేస్తున్నారు. విదేశాల్లో సాధారణమైన ఆటమ్నల్ రొమాన్స్ అంటే మలి వయసు ప్రేమ ఇప్పుడు భారత్‌లో కూడా చాలా వేగంగా విస్తరిస్తోంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా వంటి మెట్రో నగరాల్లో వృద్ధుల కోసం ప్రత్యేకంగా సింగిల్ మిక్సర్స్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ వారు రిటైర్‌మెంట్ ప్లాన్లు, ఆరోగ్య విశేషాలు చర్చించుకుంటూనే తమకు నచ్చిన తోడును ఎంచుకుంటున్నారు. భారత్‌లో సగటు ఆయుర్ధాయం 50 నుంచి 71 ఏళ్లకు పెరిగింది. అంటే రిటైర్‌మెంట్ తర్వాత కూడా సుమారు రెండు దశాబ్దాల జీవితం మిగిలే ఉంటోంది. పిల్లలు విదేశాల్లో లేదా ఇతర నగరాల్లో స్థిరపడటం వల్ల సుమారు 15 శాతం మంది వృద్ధులు నగరాల్లో ఒంటరిగా ఉంటున్నారు. ముఖ్యంగా కోవిడ్ తర్వాత ఒంటరిగా ఉండటం మానసిక ఆందోళనలు, డిప్రెషన్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. వీటిపై అవగాహన పెరిగింది. కేవలం శారీరక ఆకర్షణ కంటే, మనసు విప్పి మాట్లాడే ఒక తోడు ఉండాలనే కోరిక వారిని ఈ దిశగా నడిపిస్తోంది. " మేం కూడా సంతోషంగా ఉండటానికి అర్హులమే" అనే భావన ఇప్పుడు బలపడుతోంది. ప్రముఖ నటుడు ఆశిష్ విద్యార్థి 57 ఏళ్ల వయసులో రూపాలి బరువాను వివాహం చేసుకున్నారు. జీవితంలో ఏ దశలోనైనా తోడు అవసరమని, సంతోషంగా ఉండే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ఆయన చెప్పుకొచ్చారు. వారిద్దరూ కలిసి ఫిఫ్టీ ప్లస్ జిందగీ అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా తమ ప్రయాణాన్ని పంచుకుంటున్నారు. బాలీవుడ్ నటి సుహాసిని ములే 60 ఏళ్ల వయసులో వివాహం చేసుకున్నారు. ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయిన ఒక శాస్త్రవేత్తను పెళ్లి చేసుకున్నారు. సమాజం ఒత్తిడి వల్ల కాకుండా, తనకు తోడు కావాలని అనిపించినప్పుడు మాత్రమే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. సెలబ్రిటీలే కాకుండా సామాన్యులు కూడా ఈ బాటలో ఉన్నారు. కేరళకు చెందిన గోకుల్ శ్రీధర్ అనే వ్యక్తి తన తల్లి పడుతున్న కష్టాలు చూసి పునర్వివాహం చేశాడు. ఇది 2013లో సంచలనంగా మారింది. కునాల్ అశోక అనే ఇద్దరు బాల్య స్నేహితులు సుమారు 35 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. అప్పటికే వారి భాగస్వాములను కోల్పోయారు. చివరకు 2023లో వాళ్ల 60వ ఏట వివాహ బంధంలోకి అడుగు పెట్టారు. టెక్నాలజీ కేవలం యువతకే కాదు, వృద్ధులకు కూడా వరంగా మారింది. నేడు భారతీయ వృద్ధులు ఉపయోగిస్తున్న టాప్ యాప్‌లు ఒకసారి పరిశీలిస్తే ఆసక్తికరంగా ఉంటుంది. 50 ప్లస్ క్లబ్‌ను కేవలం వీళ్ల కోసమే రూపొందించారు. ట్రూలీ మాడ్లీ ఏ యాప్ కూడా 50 ప్లస్ వాళ్లకు క్రియేట్ చేశారు. ఇందులో సబ్‌స్క్రిప్షన్‌లు కోవిడ్ తర్వాత భారీగా పెరిగింది. క్వాక్‌క్వాక్ అండ్ బాంబుల్ అనే యాప్ ప్రాంతీయ భాషల్లో సపోర్ట్ చేస్తుంది. అందుకే ఇందులో ఉండే వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. అయితే డేటింగ్ యాప్‌లలో పురుషులు ఎక్కువగా యూజ్ చేస్తున్నారు. మహిళలు నేరుగా మిక్చర్స్, సిర్ఫ్ కాఫీ వంటి వెరిఫైడ్ సర్వీస్‌లను ఇష్టపడుతున్నారువాడేంటో అప్పుడే బట్టతల వచ్చేసింది. ఇంత తొందరగా ముసలాడు అయిపోయాడు" అని కామెంట్స్ చేస్తుంటారు. కొందరైతే మరీ దారుణంగా బాడీషేమింగ్ చేస్తారు. రియాల్టీ ఏంటంటే ప్రతి ఒక్కరూ లైఫ్‌లో ముసలోళ్లు అవుతారు. కానీ...అందరికీ ఈ వృద్ధాప్యం రెండు సార్లు వస్తుందట. ఇటీవల జరిగిన ఓ రీసెర్చ్‌లో ఇదే విషయం వెల్లడైంది. సాధారణంగా రిటైర్ అయ్యే ఏజ్ వస్తే అప్పుడు ముసలితనం వచ్చేసినట్టు భావిస్తుంటాం. కానీ...అంత కన్నా ముందు నుంచే మన శరీరంలోని కణాల్లో శక్తి తగ్గిపోతుంది. 25-75 ఏళ్ల మధ్యలో ఉన్న వాళ్ల శరీరాల్లోని కణాల పని తీరుని ట్రాక్ చేశారు. ఆ క్రమంలోనే చాలా మందిలో 44 ఏళ్ల నుంచే కణాల్లో వృద్ధాప్య ఛాయలు కనిపించడం మొదలైంది. 60 ఏళ్లకు పూర్తి స్థాయిలో వృద్ధాప్యం వచ్చేసిందని గుర్తించారు. అంటే దాదాపు రెండు సార్లు ముసలితనం వచ్చేసినట్టే లెక్క. ఇలా శరీరంలోని కణాల్లో శక్తి మెల్లగా తగ్గిపోవడాన్నిలైనర్ ఏజింగ్ గా చెబుతున్నారు పరిశోధకులు. సాధారణంగా 40 ఏళ్లు వచ్చాక మహిళల్లో మెనోపాజ్ ఆగిపోతుంది. అప్పటి నుంచే వాళ్లకు వృద్ధాప్యం వచ్చినట్టు పరిగణిస్తారు. అయితే...పురుషుల్లోనూ 40 ఏళ్లు దాటాక ఇదే పరిస్థితి వస్తున్నట్టు ఈ పరిశోధన వెల్లడించింది. 44 ఏళ్లకు ఎప్పుడైతే వృద్ధాప్యం మొదలవుతుందో అప్పటి నుంచి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుందని ఈ రీసెర్చ్ స్పష్టం చేసింది. మద్యం సేవించే వాళ్లకు ఈ ముప్పు మరింత ఎక్కువ. ఇదే వయసులో మిగతా వ్యాధులు వచ్చేందుకూ ఆస్కారముంటుంది. 40-59 మధ్య వయసున్న వాళ్లలో 40% మందికి హార్ట్ అటాక్‌లు వచ్చే అవకాశముందని వివరించింది. 60 ఏళ్లు దాటాక ఈ రిస్క్ 75% వరకూ పెరుగుతుందని తేల్చి చెప్పింది. సరిగ్గా ఇదే వయసులో పార్కిన్‌సన్, అల్జీమర్స్ లాంటి వ్యాధులూ అటాక్ చేసే ప్రమాదముంది. 40 ఏళ్లు దాటగానే కొందరిలో చర్మం ముడతలుబడిపోతుంది. అదే వృద్ధాప్యానికి సంకేతం. ఈ వయసులోనే మోకాళ్ల నొప్పులు మొదలవుతాయి. గాయాలైతే అవి మానడానికీ చాలా సమయం పడుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం..అంతర్జాతీయంగా 40 ఏళ్లకే వృద్ధాప్యం వస్తున్న దాఖలాలు పెరుగుతున్నాయి. పైగా ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. 2019లో 60 ఏళ్లకు వృద్ధాప్యం వచ్చిన వాళ్ల సంఖ్య 100 కోట్లుగా ఉండగా 2030 నాటికి ఇది 140 కోట్లకి, 2050 నాటికి 200 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది.




**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** కర్ణాటక కు చెందిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ విభజన పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై అఖిల భారత అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసీ)రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ , నేషనల్ కోఆర్డినేటర్ వేణు స్వామి, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ జాన్ , కేకేసి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మండల అఖిల్ మరియు కేకేసీ కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ ఎదుట ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలియజేస్తూ.. అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. శాంతియుతంగా క్యాండిల్ వెలిగించి మనం మౌన ప్రకటించి అమరవీరులకు నివాళులర్పించడంతోపాటు తేజస్వి సూర్య వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ ప్రదర్శన చేశారు.

# నిలిచిన ప్రగతి రథ చక్రం..

### డిపోలకే పరిమితమైన 6000 బస్సులు

### 60 లక్షల మంది ప్రయాణికులపై ప్రభావం



హైదరాబాద్, ఏప్రిల్ 22,తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు బుధవారం సమ్మె బాట పట్టారు. ప్రభుత్వంతో నిర్వహించిన చర్చలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో, మంగళవారం అర్ధరాత్రి నుంచే కార్మికులు తమ విధులను బహిష్కరించారు. ఈ సమ్మె కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల్లో ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పలు జిల్లాల్లో బస్సు సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరిస్థితిని అదుపులో ఉంచడానికి ప్రభుత్వం అన్ని ప్రధాన బస్ డిపోల వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసింది.ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల తెలంగాణ ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, ఉద్యోగులందరూ సమ్మె ఆలోచన విరమించి విధులకు హాజరుకావాలని సంస్థ ౧ఉఖీఅ ఎండీ వై. నాగిరెడ్డి పిలుపునిచ్చారు. కార్మికుల డిమాండ్లపై సమగ్రంగా చర్చించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఐఏఎస్ అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ కమిటీ ఇప్పటికే మంగళవారం కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఆయన వివరించారు.కార్మికులు లేవనెత్తిన డిమాండ్లలో కొన్ని ఆర్థికపరమైనవి, సాంకేతిక చిక్కులతో కూడిన అంశాలు ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గాలను అన్వేషించడానికి ప్రభుత్వానికి కనీసం 4 వారాల సమయం అవసరమని నాగిరెడ్డి పేర్కొన్నారు. సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున, ప్రభుత్వం కోరిన గడువుకు సహకరించాలని ఆయన కోరారు.అయితే కొన్ని సంఘాలు వాస్తవాలను పక్కనబెట్టి, సమ్మె పేరుతో కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడి ప్రయాణించే దినసరి కూలీలు, సామాన్య ప్రజలు మరియు విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని ఆయన హితవు పలికారు. సంస్థ ప్రయోజనాలను, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, కార్మికులు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా బాధ్యతాయుతంగా విధుల్లో పాల్గొనాలని ఎండి నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీ సమ్మె.. కార్మికులు ఏం డిమాండ్ చేస్తున్నారు

తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె తీవ్ర రూపం దాల్చింది. ఈ సమ్మెలో కార్మికుల ప్రధాన డిమాండ్ ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయడం. సంస్థను కేవలం ఒక కార్పొరేషన్‌గా కాకుండా ప్రభుత్వ శాఖగా గుర్తించి, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. దీనితో పాటు 2021 నుండి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నారు. ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సులను అద్దెకు తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ, సంస్థే నేరుగా కొత్త బస్సులను కొనుగోలు చేయాలని జేఏసీ స్పష్టం చేస్తోంది.సమ్మెను అడ్డుకునేందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలం కాలేదు. ప్రభుత్వం జీవో నంబర్ 66 ద్వారా ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ, జేఏసీ నాయకులు దానిని ససేమిరా తిరస్కరించారు. కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, తమ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం ఆపేది లేదని జేఏసీ చైర్మన్ ప్రకటించడంతో సమ్మె అనివార్యమైంది.ఈ సమ్మె ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60 లక్షల మంది ప్రయాణికులపై పడనుంది. దాదాపు 6,000 బస్సులు డిపోలకే పరిమితం కావడంతో హైదరాబాద్ సిటీ బస్సులతో పాటు జిల్లాలకు వెళ్లే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నిలిచిపోనున్నాయి. నిత్యం ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనున్నారు. చివరకు ఎయిర్‌పోర్ట్ పుష్పక్ సర్వీసులు కూడా నిలిచిపోవడంతో విమాన ప్రయాణికులకు సైతం కష్టాలు మొదలయ్యాయి.ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించింది. ప్రైవేట్ వాహనాలు, పాఠశాల బస్సులను తాత్కాలికంగా ప్రయాణికుల కోసం వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్ల సహాయంతో కొన్ని బస్సులను నడపాలని ప్రభుత్వం భావిస్తోంది.

## రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆయుష్ హాస్పిటల్స్, క్లినిక్‌లు, కాలేజీలు, తదితర అంశాలపై మంత్రి ఆరా





రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవలపై నేచర్‌క్యూర్ హాస్పిటల్‌లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు.

ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆయుష్ హాస్పిటల్స్, క్లినిక్‌లు, కాలేజీలు, తదితర అంశాలను మంత్రి ఆరా తీశారు.

ప్రభుత్వ కాలేజీలు, హాస్పిటల్ల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు మంత్రి సూచించారు.

భారత సంప్రదాయ వైద్య సేవలకు ప్రాచుర్యం కల్పించి, ప్రజలకు ఉపయోగపడేలా ఆయుష్ డిపార్ట్‌మెంట్ పనివిధానం ఉండాలని మంత్రి సూచించారు.ఓపీ, ఐపీ పేషెంట్ల సంఖ్య మరింత పెరగాలన్నారు. అవసరమైన చోట డాక్టర్లు, సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు.

సిద్ధిపేట, వికారాబాద్, భూపాలపల్లిలోని ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్స్‌లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించి, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.

ఆయుష్ మెడిసిన్ సప్లైలో గ్యాప్ ఉండకూడదని, పేషెంట్లకు అవసరమయ్యే అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

ప్రభుత్వ ఆయుర్వేద, హోమియోపతి డాక్టర్లు, సిబ్బంది అటెండెన్స్‌ను స్ట్రిక్ట్‌గా మానిటర్ చేయాలని మంత్రి ఆదేశించారు.

డ్యూటీలకు గైర్హాజరయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

సరియైన అనుమతులు, అర్హతలు లేకుండా, ఆయుర్వేద, హోమియోపతి తదితర హాస్పిటళ్లు, క్లినిక్‌లు నడిపిస్తూ, తప్పుడు ప్రకటనలతో ప్రజలను దోచుకుంటున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబును మంత్రి ఆదేశించారు.

తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఆయుర్వేద, హోమియోపతి తదితర పేర్లతో నడుస్తున్న క్లినిక్‌లు, హాస్పిటళ్లను తనిఖీ చేయాలని, అవసరమైన అనుమతులు లేని హాస్పిటళ్లపై చర్యలు ప్రారంభించాలని మంత్రి సూచించారు.

## నాదేండ్ల భాస్కరరావు కన్నుమూత

హైదరాబాద్ ఉమ్మడి ఏపీ మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో కొన్ని రోజులుగా హైదరాబాద్ లోని ఆస్పత్రి ఐసియూ లో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం తుది శ్వాస విడిచారు. 1984లో అప్పటి సీఎం ఎన్టీఆర్ హార్ట్ సర్జరీ కోసం అమెరికా వెళ్లినప్పుడు నెల రోజుల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నెల రోజులకే ఆ ప్రభుత్వం కూలిపోయింది. రాష్ట్ర చరిత్రలో అతి తక్కువ కాలం ఆ పదవిలో ఉన్న వ్యక్తిగా నిలిచారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## యువజన క్రీడా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి
## ఉద్యోగ మేళాలు క్రీడా కార్యక్రమాలు
## పోస్టర్ ఆవిష్కరించిన మంత్రులు శ్రీధర్ బాబు వాకిటి శ్రీహరి

హైద్రాబాద్ ఏప్రిల్ 22 :ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 18 నుంచి 23 వరకు యువజన క్రీడ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర యువజన సర్వీసులు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలు తెలిపారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యువజన క్రీడోత్సవాల సందర్భంగా క్రీడా శాఖ రూపొందించిన పోస్టర్ ను

ఈరోజు ఉదయం మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రులుశ్రీధర్ బాబు వాకిటి శ్రీహరిలు మాట్లాడుతూ,

ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు చేరడం మంత్రులు ప్రజాప్రతినిధులు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రజాపాలన ముఖ్య ఉద్దేశమని మంత్రులు తెలిపారు.మార్చి 6 తేదీ నాడు ప్రారంభమై జూన్ 12 వరకు జరుగుతున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో యువజన క్రీడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఘనంగా యువజన క్రీడా వారోత్సవాలు

మే ఒకటి నుండి 12వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు 18 నుంచి 23 వరకు క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మంత్రులు తెలిపారు.

ఇందులో భాగంగా మే ఒకటవ తేదీ మహబూబ్ నగర్ జిల్లాల్లో 2 తేదీ నల్గొండ జిల్లాలో నాలుగవ తేదీ ఖమ్మం జిల్లాలో 5వ తేదీ వరంగల్ జిల్లాలో ఆరవ తేదీ కరీంనగర్ పెద్దపల్లి జిల్లాలో 7 మే నాడు అదిలాబాద్ జిల్లాలో 8వ మే నాడు నిజాంబాద్ మెదక్ జిల్లాలో 11వ తేదీ నాడు రంగారెడ్డి జిల్లాలో 12వ తేదీ హైదరాబాద్



జిల్లాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

మే 18 నుండినుంచి 23 తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా క 18 మే నాడు రాష్ట్రవ్యాప్తంగా మరథాన్ రన్ మరియు ఫిజికల్ లీటరసీ కార్యక్రమాలు నిర్వహిస్తామని 19 నాడు కెరియర్ అండ్ స్కిల్ డే గా పరిగణిస్తామని 20 మే నాడు యూత్ లీడర్షిప్ సమ్మిట్లు నిర్వహిస్తామని 21 మే నాడు క్రీడా దినోత్సవము నిర్వహించి 22 మే నాడు యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ సర్వ్ అండ్ సపోర్ట్ లో యువజన క్రీడాకారులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తామని 23 మే నాడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల ఉద్యోగ సాధన లో ఎంపికైన యువకులకు నియామక పత్రాలు అందజేస్తామని ఈ కార్యక్రమాలన్నింటినీ ఆయా జిల్లా కలెక్టర్ల సమన్వయంతో ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమాలలో రాష్ట్రంలో ఉన్న యువజనులను క్రీడాకారులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని ఉద్యోగ మేళ మరియు ఇతర కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

అన్ని జిల్లాల్లో మంత్రులు శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రులు సూచించారు.

స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ సోనీ బాలాదేవి గారు,

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఐదు అంచెల్లో నిర్వహించిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ 2025 లో దాదాపు 5 లక్షల 64 వేల మంది క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు తీసుకున్నారని అందులో 16 సంవత్సరాల పైబడిన యువజన క్రీడాకారులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడానికి తగిన ఏర్పాట్లు చేశామని మంత్రులకు వివరించారు.

క్రీడా శాఖ పరిశ్రమల శాఖ, ఐటి శాఖ సంబంధిత విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రులు సూచించారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ ఏ సోనీ బాలాదేవితోపాటు పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, యు సర్వీసెస్ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవితేజ "టాస్క్" సీఈవో నితిన్ రెడ్డి "డిట్" అధికారులు రాజేశ్వర్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ పి ఆర్ ఓ కాలేరు సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సదరన్ ట్రావెల్స్‌కు "ప్రిఫర్డ్ ఇంటర్నేషనల్ టూర్ ఆపరేటర్" అవార్డు ప్రదానం



భారతదేశంలోని ప్రముఖ ట్రావెల్ సంస్థలలో ఒకటైన సదరన్ ట్రావెల్స్, Wion ICONIC ట్రావెల్ ఌ టూరిజం సమ్మిట్ 2026లో ప్రతిష్టాత్మకమైన "ప్రిఫర్డ్ ఇంటర్నేషనల్ టూర్ ఆపరేటర్" అవార్డును అందుకుంది. ఈ అవార్డును 2026 ఏప్రిల్ 22న న్యూఢిల్లీ లోని ITC మౌర్య హోటల్‌లో జరిగిన వైభవమైన కార్యక్రమంలో ప్రధాన మంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ డైరెక్టర్ శ్రీ అశ్వని లోహాని గారు మరియు టూరిజం ఌ హాస్పిటాలిటీ స్కిల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ శ్రీమతి జ్యోతి మయాల్ గారు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పరిశ్రమ నాయకులు, ప్రయాణ నిపుణులు మరియు గౌరవనీయ అతిథులు హాజరయ్యారు.

ఈ గౌరవం, అంతర్జాతీయ పర్యాటక రంగంలో సదరన్ ట్రావెల్స్ అందిస్తున్న నిరంతర సేవలకు, వినియోగదారులను కేంద్రంగా ఉంచిన విధానానికి, మరియు ప్రపంచవ్యాప్తంగా మరపురాని ప్రయాణ అనుభవాలను అందించాలనే దృఢ నిబద్ధతకు గుర్తింపుగా లభించింది. గత 56 సంవత్సరాలుగా సదరన్ ట్రావెల్స్ ఈ రంగంలో ముందంజలో నిలిచి, 2000కు పైగా దేశీయ మరియు అంతర్జాతీయ హాలిడే ప్యాకేజీలు, కార్పొరేట్ ట్రావెల్ సొల్యూషన్లు, అలాగే కస్టమైజ్డ్ హాలిడే అనుభవాలను అందిస్తోంది.

ఈ సందర్భంగా సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృష్ణ మోహన్ అలపాటి గారు మాట్లాడుతూ, "Wion ICONIC ట్రావెల్ & టూరిజం సమ్మిట్ 2026లో 'ప్రిఫర్డ్ ఇంటర్నేషనల్ టూర్ ఆపరేటర్' అవార్డు అందుకోవడం మాకు ఎంతో గౌరవంగా ఉంది. ఈ గుర్తింపు మా వినియోగదారులు మాపై ఉంచిన నమ్మకానికి మరియు మా బృందం అంకితభావానికి ప్రతిబింబం. ఎన్నో సంవత్సరాలుగా భారతీయ ప్రయాణికులకు అంతర్జాతీయ ప్రయాణాన్ని మరింత సులభం, అందుబాటులో ఉండేలా మరియు మరింత సార్థకంగా చేయడమే మా లక్ష్యం. ఈ అవార్డు మాకు మరింత ప్రేరణనిచ్చి, భవిష్యత్తులో మరింత వినూత్నమైన ప్రయాణ అనుభవాలను అందించేందుకు ఉత్సాహాన్నిస్తుంది" అని అన్నారు.

భారతదేశవ్యాప్తంగా బలమైన ప్రస్థానం కలిగిన సదరన్ ట్రావెల్స్, 45 లక్షలకు పైగా ప్రయాణికులకు సౌకర్యవంతమైన మరియు మరపురాని ప్రయాణాలను అందిస్తూ ట్రావెల్ రంగంలో మార్పులకు దారితీస్తోంది. వినియోగదారుల అభిరుచులు మారుతున్న కొద్దీ, సాంకేతిక ఆధారిత పరిష్కారాలు, వ్యక్తిగతీకరించిన ట్రావెల్ ప్లానింగ్, మరియు అత్యుత్తమ ఆతిథ్య సేవలను సమన్వయం చేస్తూ సంస్థ నిరంతరం అభివృద్ధి చెందుతోంది.

ఈ అవార్డు సదరన్ ట్రావెల్స్‌ను విశ్వసనీయమైన ట్రావెల్ భాగస్వామిగా మరింత బలపరుస్తూ, పర్యాటక రంగంలో నాయకత్వ స్థానాన్ని మరోసారి నిరూపించింది. భవిష్యత్తులో కూడా సంస్థ తన సేవలను విస్తరించడం, వినియోగదారుల అనుభవాలను మెరుగుపరచడం, మరియు ట్రావెల్ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడం పట్ల కట్టుబడి ఉంది.

Ph: 98480 23236

# కృష్ణ చైతన్య హాస్పిటల్ పై దాడి
# పోలీసుల నిర్లక్ష్యం పై పిర్యాదు

గుంటూరు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు స్వల్ప అస్వస్థత కారణంగా చిన్న శస్త్రచికిత్స జరిగింది. ఆయన వెంటనే కోలుకుని ప్రజలకు సేవ చేసేందుకు మరలా ప్రజల్లోకి వస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని గ్రామ పంచాయితీ లను అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వేసవి ఎద్దడిని తట్టుకునేందుకు అన్ని గ్రామాల్లో చెరువులను నింపే కార్యక్రమం చేపట్టారు. మిర్చియార్డు లో ఉన్న సమస్యలను నివారించేందుకు కొత్త పాలకవర్గం ఎన్నుకోవటం జరిగింది. ప్రతి సంవత్సరం కోటీ నలభై లక్షల మిర్చి టిక్కీలు యార్డుకు వస్తాయి. అయితే గన్నీ బ్యాగు కు నలభై రూపాయలు చేసి రైతులకు మేలు చేసే కార్యక్రమం చేసారని అన్నారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు లోని కృష్ణ చైతన్య హాస్పిటల్ ను కొందరు దుండగులు దాడిచేసి విలువైన ఫర్నీచర్ లారీలో తరలించేందుకు పోయారు. ఆ సమయంలో నల్లపాడు సిఐ ఆపరిసరాల్లోనే ఉన్నారు. కానీ తేలిక పాటి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కానీ అవినీతికి అలవాటుపడిన నల్లపాడు సిఐ బాధితుల్ని రాజీపడమని బెదిరిస్తున్నారు. నల్లపాడు సిఐ దాడులు చేసేవారికి కొమ్ముకాస్తూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటం లేదని అన్నారు.

కృష్ణ చైతన్య హాస్పిటల్ డాక్టర్ గొర్రె శ్రీనివాసరావు మాట్లాడుతూ 19 వ తేదీన నలభై మంది దుండగులు మాస్క్ లు వేసుకొచ్చి హాస్పిటల్స్ ను ధ్వంసం చేశారు. బిల్డింగ్ ఓనర్లతో ఎగ్రిమెంట్ చేసుకున్నాము. కానీ వెంటనే ఖాళీ చేయాలని గొడవకు దిగారు. నేను వారికి ఎటువంటి చెక్కులు ఇవ్వలేదని అన్నారుజనసేన జిల్లా అధ్యక్షులుగాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మిర్చి యార్డు నూతన పాలక వర్గం మిర్చి తెచ్చే రైతులకు లబ్ది చేకూరేలా నిర్ణయం తీసుకున్నారు. ఒక్కో టిక్కీకి రైతులకు 40 రూపాయలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన పాలక వర్గాన్ని అభినందిస్తున్నాము. అద్దెకు ఇచ్చిన వారు ఆసుపత్రిపై దాడి చేసి సామాన్లు అన్నీ లారీలో వేసుకు వెళ్ళటం దారుణం ఆసమయంలో ఆ ప్రాంతంలో తిరిగే సిఐ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించారు. దీనిపై ఎస్పీ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలి. లేకుంటే జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్రానికి జాతిపితగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను ప్రకటించాలి
## తీర్మానం చేసిన బీసీ కుల సంఘాలు నాయకులు



హైద్రాబాద్ ఏప్రిల్ 22 ( ):తెలంగాణ రాష్ట్రానికి జాతిపితగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ అనిబీసీ కుల సంఘాలు నాయకులసమావేశం తీర్మానంచేసింది.అంబర్ పేట్ బీసీ కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశం బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ అడుగడుగునా కార్మికులకు అన్యాయం జరుగుతున్నది. తెలంగాణ తెచ్చినది ప్రజల కోసం నీళ్లు, నిధులు, నియామకాలు, సక్రమంగా జరగాలని గౌరవ పెద్దలు కీర్తిశేషులు ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్ గారు ముందే చెప్పారు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన మహనీయుడు అని కుందారం గణేష్ చారి కొనియాడారు. 1957 ముల్కి ఇడ్లీ,సాంబార్ ఉద్యమం మొదలుకొని 1968 తొలిదశ, మలిదశ ఉద్యమం 2000 నుండి తన ప్రాణం లో ఊపిరి ఉన్నంతకాలం తెలంగాణ కోసం పోరాటం చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అతనిని అధికారికంగా ప్రభుత్వము తెలంగాణ జాతిపిత అని డిక్లేర్ చేయాలి అని కుందారం అనే చారి కోరారు. తెలంగాణ లో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం పక్కన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన జయంతిని ఆయన వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని కుందారం గణేష్ ఆచారి కోరారు. జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 79 సంవత్సరాల నుండి పాలకులు అన్ని విధాల తెలంగాణకు అన్యాయం చేశారు. దీన్ని ఎదిరించి తెలంగాణ సాధించడానికి ముందున్న మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆయన జయంతిని, వర్ధంతిని అధికారిక నిర్వహించాలని కోరారు ఆయనను తెలంగాణ.జాతిపితగా ప్రభుత్వం +ూ తీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ జిల్లా, మండలాల నుండి వచ్చిన నాయకులు మంచిర్యాల బ్రహ్మం కరీంనగర్, అశోక్ చారి సంగారెడ్డి, కమ్మరి మహేష్, శ్రీపాద నరేష్, అక్కెనపల్లి శ్రీనివాస్ చారి, చేపూరి లక్ష్మణాచారి, మూడు చింతలపల్లి బాలకృష్ణ రాచపల్లి శ్రీధర్, మునిగంటి బ్రహ్మచారి, తాటికొండ శ్రీనివాస్, యాదాద్రి కృపాచారి, మెదక్ బిక్షపతి, కృపాకర్ చారి, పాలమాకుల అశోక్ చారి, సాంబచారి, శ్రీధర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం
## గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్ శాఖ మంత్రి

సత్యవేడు నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. రాచెర్లలో 220/132 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం, ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి మాట్లడుతూ 2019లో సబ్ స్టేషన్ ను ప్రారంభిస్తే.. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాచెర్ల సబ్ స్టేషన్ ను పూర్తి చేశాం. రాచెర్ల సబ్ స్టేషన్ ద్వారా చుట్టుపక్కలున్న పరిశ్రమలకు లో ఓల్టేజ్ సమస్యలు ఉండవు. గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం. రాష్ట్ర వ్యాప్తంగా రూ.6 వేల కోట్లతో నూతన సబ్ స్టేషన్ల నిర్మాణం జరుగుతోంది. పారిశ్రామికరంగానికి సరిపడా విద్యుత్ అందిస్తే... రాష్ట్రానికి పెద్ద ఎత్తును పెట్టుబడులను ఆకర్షించవచ్చు. ఎస్సీ,ఎస్టీలకు 2 కిలోవాట్ చెప్పున పీఎం సూర్యఘర్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నాం . వచ్చే మూడు నెలల్లో 6 లక్షల పీఎం సూర్యఘర్ కనెక్షన్లు పూర్తి చేస్తామని అన్నారు.

# ప్రభుత్వ అయుర్వేద కళాశాలలో లైగింక వేధింపులు
## మహిళా కమిషన్ విచారణ

విజయవాడ డాక్టర్ నోరిరామ శాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో లైంగిక వేధింపులు కలకలం రేపాయి. కాలేజీ ప్రొఫెసర్ లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడంటూ విద్యార్థినీలు మహిళా కమిషన్ కి ఫిర్యాదు చేసారు. విద్యార్థనీల ఫిర్యాదుతో మహిళ కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ, కళాశాలలో పర్యటించి, విద్యార్థులతో విడివిడిగా సమావేశమైయారు. కాలేజీ స్టాప్ తో కూడా ప్రత్యేకంగా మాట్లాడారు.

మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మూడు రోజులు ముందు.. మహిళా కమిషన్ కి మెయిల్ వచ్చింది. కల్టీ కొంతమంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారంటూ స్టూడెంట్స్ పడుతున్న ఇబ్బందులు పై కొంతమంది ఫిర్యాదు చేశారు. మార్చిలో ఫిర్యాదు రావడంతో కాలేజీలో ఇంటర్నల్ గా ఎంక్వయిరీ చేశారు. కానీ ఫిర్యాదు చేసిన.. విద్యార్థులను టార్గెట్ చేశారు అని.. విద్యార్థుల మాకు ఫిర్యాదు చేశారు. ఎగ్జామ్స్ రాయనివ్వకుండా ఇబ్బంది పడతారని భయంతో ఫిర్యాదు చేసిన వాళ్ళు భయటకు రావడం లేదు. అందుకే... విద్యార్థులతో విడివిడిగా మాట్లాడి సమాచారం సేకరించాము. లైంగిక వేధింపులతో విద్యార్థుల ఆందోళనకు గురవుతున్నారు. ఆరోపణలు వచ్చిన సదరు ప్రొఫెసర్ తో మాట్లాడాము. దీని మీద విచారణ జరిపి.... నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో చాలా ప్రాంతాల నుండి ఇలాంటి ఫిర్యాదులు వస్తున్నాయి. దీనికోసమే ప్రతి జిల్లాలో రివ్యూ మీటింగ్స్ నిర్వహిస్తున్నాం. లైంగిక వేధింపులకు సంబంధించి ఫిర్యాదు చేసేందుకు.. క్యూఆర్ కోడ్ ను సిద్ధం చేసాం. దాని ద్వారా ఎవరైనా మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసేలా ఏర్పాటు చేస్తున్నాం. ఇలాంట ఘటనలను మహిళా కమిషన్ సీరియస్ గా తీసుకుంటుంది.. ఫిర్యాదు చేసే వాళ్ళ పేర్లు,వివరాలు గొప్యంగా ఉంచబడతాయి..బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేయొచ్చని అన్నారు.

# శంషాబాద్ లో 9 ఎకరాలను కాపాడిన హైడ్రా
## రూ. 90 కోట్ల విలువైన భూమికి హైడ్రా ఫెన్సింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 22: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం, గ్రామంలో 9.05 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా బుధవారం కాపాడింది. దీని విలువ రూ. 90 కోట్లకు పైగా ఉంటుందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. సర్వే నంబర్ 626/2లో మొత్తం 176.05 ఎకరాల ప్రభుత్వ భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం ఉంది. అటవీ అభివృద్ధి సంస్థకు 166 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఇంకా అక్కడ 9.05 ఎకరాల ప్రభుత్వ భూమి మిగిలింది. ఖస్రా పహాణీ( గ్రామ పాత రికార్డుల) ప్రకారం మొత్తం 176.05 ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో నమోదైంది. ఇందులోని 9.05 ఎకరాలను సీఎస్ 14 (నిజాంలకు చెందిన) భూములుగా పేర్కొంటూ కొంతమంది హక్కులు క్లైమ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమి అంటూ రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. మొత్తానికి ఈ వివాదం హైకోర్టులో పెండింగ్ ఉంది. తుది తీర్పు వచ్చే వరకూ ఈ భూమి స్వరూపాన్ని మార్చరాదని, అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు స్టే ఇచ్చింది. స్టేటస్ కో ఆర్డర్‌ను పట్టించుకోకుండా.. తజమ్ముల్ మొయినుద్దీన్ ఖాన్ అనే వ్యక్తి ఆ భూమిని చదును చేసి లే ఔట్‌గా మార్చినట్టు రంగారెడ్డి కలెక్టర్‌తో పాటు.. శంషాబాద్ మున్సిపల్ అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదులందాయి. క్షేత్ర స్థాయిలో పరిశీలించగా.. తజమ్ముల్ మొయినుద్దీన్ ఖాన్ 9.05 ఎకరాల భూమిని చదును చేసి.. ప్రీకాస్ట్ గోడల ద్వారా ఆక్రమించినట్టు రెవెన్యూ అధికారులు గుర్తించారు. భూ ఆక్రమణ చట్టం 1905 ప్రకారం ఆక్రమణలను తొలగించాలని మొయినుద్దీన్‌కు సూచించారు. ఇవేవీ పట్టించుకోకుండా.. అక్కడ కొన్ని ఇంటి స్థలాలు అమ్ముకున్నట్టు కూడా తెలుసుకున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇదే విషయాన్ని హైడ్రాకు చెబుతూ.. ఆక్రమణలు తొలగించాలని లేఖ రాశారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల ఫిర్యాదుతో బుధవారం హైడ్రా ఈ ఆపరేషన్ చేపట్టి.. 9.05 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించింది. చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసింది.

# వివాదాల్లో జననాయగన్



చెన్నై, ఏప్రిల్ 22, మిళ రాజకీయాల్లో 'దళపతి' విజయ్ ఎంట్రీ ఒక సంచలనం. వెండితెరపై అప్రతిహత విజయాలతో దూసుకెళ్లిన ఆయన, రాజకీయ రణక్షేత్రంలోకి అడుగుపెట్టగానే అనూహ్యమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. సాధారణంగా ఎన్నికల సమయంలో నాయకులు ప్రజల మధ్య ఉండాలి, కానీ విజయ్ మాత్రం ఇప్పుడు ప్రజా క్షేత్రం కంటే న్యాయస్థానాల చుట్టూనే ఎక్కువగా తిరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. వృత్తిపరమైన వివాదాలు, వ్యక్తిగత కలతలు, రాజకీయ ఆరోపణలు.. ఇలా అన్ని వైపుల నుండి కేసులు ఆయన్ను చుట్టుముట్టాయి.విజయ్ రాజకీయాల్లోకి రాకముందే ఆయన వ్యక్తిగత జీవితంపై రకరకాల పుకార్లు వచ్చాయి. అయితే, అవి కేవలం గాసిప్స్ మాత్రమే కావని, ఆయన భార్య సంగీత విడాకుల కోసం కోర్టు మెట్లెక్కడంతో స్పష్టమైంది. భరణం కింద ఆమె రూ. 300 కోట్లు డిమాండ్ చేస్తుండగా, విజయ్ మాత్రం రూ. 30 కోట్లు ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. నటి త్రిషతో ఉన్న సాన్నిహిత్యంపై వస్తున్న ఆరోపణలు ఈ వివాదాన్ని మరింత రాజేశాయి. ప్రస్తుతం ఈ కేసు జూన్ 15కి వాయిదా పడింది, ఇది విజయ్ ఇమేజ్‌పై కొంత ప్రభావం చూపే అవకాశం ఉంది.రాజకీయంగా విజయ్‌కు ఎదురైన అతిపెద్ద షాక్.. ఎన్నికల అఫిడవిట్. రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న ఆయన, ఒక అఫిడవిట్‌లో రూ. 115 కోట్లు, మరొకటిలో రూ. 220 కోట్లు అని పేర్కొనడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై మద్రాస్ హైకోర్టు సీరియస్ అయ్యింది. ఆదాయపు పన్ను శాఖ (ఐ), ఎన్నికల కమిషన్ (ఇఅ) స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఒకవేళ ఆస్తుల వివరాల్లో తప్పుడు సమాచారం ఇచ్చారని నిరూపితమైతే, ఆయన అభ్యర్థిత్వంపై వేటు పడే ప్రమాదం ఉంది.

కరూర్ విషాదం

విజయ్ రాజకీయ యాత్రలో 'కరూర్ తొక్కిసలాట' ఘటన ఒక మాయని మచ్చగా మారింది. 60 మంది ప్రాణాలు బలిగొన్న ఈ ఘటనపై ప్రస్తుతం సీబీఐ విచారణ సాగుతోంది. దీనితో పాటు, ఆయన నటించిన 'జననాయగన్' సినిమా లీక్ వ్యవహారం కూడా వివాదాస్పదమైంది. ఇది కేవలం పబ్లిసిటీ స్టంట్లా లేదా రాజకీయ కుట్రనా అన్న కోణంలో చర్చలు జరుగుతున్నాయి."బయట మెరుపులు.. లోపల కలతలు" అన్నట్టుగా ఉంది విజయ్ ప్రస్తుత పరిస్థితి. సినిమా ఇమేజ్‌తో ఓట్లు రాల్చవచ్చు కానీ, కోర్టు కేసులు, నైతికపరమైన ఆరోపణలను ఎదుర్కోవడం కత్తిమీద సామే. ఈ కేసుల వలయం నుండి విజయ్ బయటపడి రాజకీయంగా రాణిస్తారా? లేక చట్టపరమైన చిక్కుల్లో ఇరుక్కుని వెనకబడిపోతారా? అన్నది తమిళనాడు ఎన్నికల ఫలితాలే తేలుస్తాయి.

# 20వ తేదీ దాటేసింది

# కర్ణాటకలో ఉద్యోగుల జీతాలు ఇల్లే

బెంగళూరు, ఏప్రిల్ 22,ఎన్నికల్లో గెలిచేందుకు పార్టీలన్నీ ఇప్పుడు ఉచితాల బాటపట్టాయి. రాష్ట్ర ఆదాయంపై అంచనా లేకుండా నోటికి వచ్చిన హామీలన్నీ ఇచ్చేస్తున్నాయి. దీంతో ప్రజలు కూడా ఉచితాలకు ఆశపడి ఓట్లు వేస్తున్నారు. కానీ, గెలిచాక పరిస్థితి మారుతోంది. ఉచితాల కోసం పాలకులు ప్రజలపై భారం వేస్తున్నారు. అభివృద్ధికి డబ్బులు ఉండడం లేదు. చివరకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి. తాజాగా కర్ణాటక ప్రభుత్వ ఉద్యోగులు ఏప్రిల్ 18 వరకు వేతనాలు పొందకపోవడంతో విస్తృత అసంతృప్తి వ్యక్తం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో 6.4 లక్షల మంది ఉద్యోగులు వివిధ శాఖల్లో పనిచేస్తున్నారు. వీరిలో కొంతమందికి 9, 10 తేదీల్లో చెల్లింపులు జరిగినప్పటికీ, మిగిలిన 5 లక్షల మందికి 19వ తేదీ వరకు డబ్బు చేరలేదు. నెల చివరి వారంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగడంతో ఉద్యోగులు కార్యాలయాలు, మీడియా, సోషల్ మీడియా ద్వారా ఆగ్రహాన్ని తెలియజేస్తున్నారు. బెంగళూరు, మైసూరు వంటి నగరాల్లో పెద్ద ఎత్తున ఫిర్యాదులు వినిపిస్తున్నాయి.వేతనాల ఆలస్యానికి ముఖ్య కారణం ప్రభుత్వం వచ్చిన డబ్బులన్నీ ఉచిత విద్య, ఆరోగ్యం, రైస్?బియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలకు కేటాయించడమే. 2025?26 బడ్జెట్‌లో రెవెన్యూ డెఫిసిట్ రూ.50 వేల కోట్లు దాటింది. జీఎస్టీ, ఆదాయాల పన్నుల సేకరణ తగ్గడం, మౌసం ప్రభావంతో వ్యవసాయ ఆదాయాలు పడిపోవడంతో ఖజానా ఖాళీ అయింది. ఫలితంగా, జీతాలు, పెన్షన్లు ఆలస్యమయ్యాయి. ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి, కేంద్రం నుంచి ప్రత్యేక రుణాలు కోరుతోంది.తెలంగాణలో బీఆర్‌ఎస్ హయాంలో 2023లో 15?20 రోజులు వేతనాలు ఆలస్యమయ్యాయి. కారణాలు ఉచిత పథకాలు, ఆర్థిక ఒత్తిడి. కర్ణాటకలోనూ ఇదే జరుగుతోంది. గతేడాది డిసెంబర్‌లో కూడా ఇలాంటి సమస్య వచ్చింది. రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్/ప్రత్యేక పార్టీల పాలితంలో ఇది సాధారణీకరణ అవుతోంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాంటి ఆలస్యాలు జరిగాయి, కానీ త్వరగా సరిచేశారు.ఈ ఆలస్యం కారణంగా ఉద్యోగులు కుటుంబ బాధ్యతలు, రుణాలు తీర్చడంలో ఇబ్బంది పడుతున్నారు. బ్యాంక్ ఈఎంఐలు, పిల్లల ఫీజులు ఆలస్యమవుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం: వినియోగం తగ్గడం, చిన్న వ్యాపారాలు దెబ్బతినడం. రాజకీయంగా, బీజేపీ, జేడీఎస్ ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ఉద్యోగ సంఘాలు సమ్మెలు, ధర్నాలు ప్రకటించే పరిస్థితి ఏర్పడుతోంది.ప్రభుత్వం త్వరగా చెల్లింపులు పూర్తి చేసి, భవిష్యత్తు కోసం బడ్జెట్ సంస్కరణలు చేపట్టాలి. ప్రాధాన్యతలు మార్చి, జీతాలకు 7వ వేతన కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి. కేంద్ర సహాయం, పన్ను సేకరణ పెంచడం మంచి మార్గాలు. లేకపోతే, ఇది పెద్ద ఉద్యమానికి దారితీస్తుంది.

# దేవినేని ఉమాకు పదవి ఫిక్స్...



విజయవాడ, ఏప్రిల్ 22, తెలుగుదేశంకూటమి అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతోంది. కానీ పార్టీ కోసం పనిచేసి, సీట్లు త్యాగం చేసిన నేతలకు మాత్రం ఇంతవరకు న్యాయం జరగలేదు. అటువంటివారు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. తన విషయంలో నాయకత్వం సరైన రీతిలో వ్యవహరించడం లేదని ఆయన తన అనుచరుల వద్ద బాధపడుతున్నారు. ఈ విషయంలో ఒకరిద్దరు నేతలు కలుగజేసుకొని నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో స్వయంగా సీఎం చంద్రబాబు రంగంలోకి దిగి దేవినేని ఉమామహేశ్వరరావు ను పిలిపించుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీలతో పాటు రాజ్యసభ సభ్యుల ఎంపిక సమయంలో తన పేరు వినిపిస్తుందని.. తరువాత పట్టించుకునే వారు కరువవుతున్నారని.. పార్టీ కోసం త్యాగం చేస్తే తనకు కనీస గుర్తింపు లేకుండా పోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే చంద్రబాబు దేవినేని ఉమామహేశ్వరరావుకు గట్టి హామీ ఇచ్చినట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక టాక్ నడుస్తోంది.దేవినేని ఉమామహేశ్వరరావుతెలుగుదేశం పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్. చంద్రబాబుతో పాటు లోకేష్ కు అత్యంత సన్నిహితుడు కూడా. అటువంటి నాయకుడు వారు చెప్పడంతో టికెట్ త్యాగం చేశారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ వదులుకున్నారు. అయితే అధికారంలోకి వచ్చిన మరుక్షణం కీలక పదవి ఇస్తామన్న హామీ రెండేళ్లు అవుతున్న కార్యరూపం దాల్చడం లేదు. అయితే తప్పకుండా తనకు న్యాయం చేస్తారని ఎప్పటికప్పుడు సముదాయించుకుంటూ వస్తున్నారు దేవినేని ఉమామహేశ్వరరావు. జూన్లో నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేస్తారు. అందులో టిడిపికి చెందిన ఒక్క పదవిని పాత నేతకు కొనసాగిస్తారు. ఉన్న ఒక్క పదవి కోసం చాలా పోటీ ఉంది. రకరకాల పేర్లు వినిపిస్తున్న తరుణంలో దేవినేని ఉమామహేశ్వరరావు తన బాధను సీనియర్ల వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వారిచ్చిన సమాచారంతో చంద్రబాబు దేవినేని ఉమా తో ప్రత్యేకంగా భేటీ అయినట్లు సమాచారం.1998లో తన సోదరుడు దేవినేని వెంకటరమణ అకాల మృతితో టీడీపీ బరిలో దిగారు దేవినేని ఉమామహేశ్వరరావు. ఆ ఎన్నికల్లో గెలిచిన ఆయన.. వరుసగా గెలుస్తూ వచ్చారు. తొలుత నందిగామ నుంచి పోటీ చేసిన ఆయన నియోజకవర్గాల పునర్విభజనతో ఆ నియోజకవర్గము కనుమరుగయింది. 2014లో మైలవరం నుంచి పోటీ చేసి గెలిచిన ఉమాకు మంత్రిగా ఛాన్స్ ఇచ్చారు చంద్రబాబు. ఒకవైపు మంత్రిగా ఉంటూనే తెలుగుదేశం పార్టీ వాయిస్ను బలంగా వినిపించారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన ఆయన పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తూ వచ్చారు. 2024 ఎన్నికల్లో మాత్రం చివరి నిమిషంలో వైసీపీ నుంచి వచ్చిన వసంత కృష్ణ ప్రసాద్ కోసం టికెట్ వదులుకున్నారు. అయితే ఒక బలమైన నేత త్యాగానికి ఫలితం లేకుండా పోయిందన్న ఆవేదన దేవినేని ఉమామహేష్ లో కనిపిస్తోంది.వాస్తవానికి చంద్రబాబుతో పాటు లోకేష్ కు అత్యంత సన్నిహితుడు దేవినేని ఉమామహేశ్వరరావు. ఆయనకు టికెట్ దక్కలేదంటే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ వారిద్దరూ సముదాయించడంతోనే ఆ టికెట్ వదులుకున్నారు. తనకంటే జూనియర్లకు జిల్లాలో పదవులు లభిస్తే.. తాను మాత్రం రెండేళ్ల పాటు పవర్ పాలిటిక్స్ కు దూరంగా ఉండి పోవాల్సి వచ్చిందన్న ఆవేదన ఆయనలో ఉంది. అయితే చంద్రబాబు మాత్రం ఈసారి బలమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. తప్పకుండా దేవినేని ఉమామహేశ్వరరావుకు పదవి అని అనుచరులు చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# హయత్ నగర్ డిపో లో

హయత్ నగర్ రంగారెడ్డి జిల్లా : ప్రభుత్వం నియమించిన కమిటీతో టీజీఎస్ఆర్టిసి జేఏసీ జరిపిన చర్చలు విఫలం కావడంతో కార్మికులు సమ్మెకు దిగారు. హయత్ నగర్ ఆర్టీసీ డిపో 1 మరియు డిపో 2 లో బస్సులు ఎక్కడి అక్కడ నిలిచిపోయాయి. ఆర్టీసీ కార్మికులు డిపో ముందు ధర్నాకు దిగారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. ఉద్యోగులకు ఇచ్చే పేస్కేల్ వెంటనే రిలీజ్ చేయాలి. యూనియన్ల పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేసారు.

ప్రధానంగా ఆర్టీసీ కార్మికులు చేస్తున్న డిమాండ్ ను వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆర్థిక శాఖ మంత్రి మరియు రోడ్డు రవాణా మంత్రి వీటిపై తక్షణమే అమలు చేయాలంటూ డిపో ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేసారు. ...

# పిఠాపురంలోనే ఎందుకు అలా...

కాకినాడ, ఏప్రిల్ 22, పిఠాపురం లో టీడీపీ , జనసేన పార్టీ నాయకుల మధ్య నేడు మరోసారి భగ్గుమనే రేంజ్ లో గొడవలు చెలరేగాయి. పాడా మీటింగ్ కి హాజరు అయ్యేందుకు ఇరు పార్టీ నాయకులకు సంబంధించిన ముఖ్య నేతలు , కార్యకర్తలు హాజరయ్యారు. అయితే ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కొన్ని ఫ్లెక్సీలలో కేవలం పవన్ కళ్యాణ్ ఫోటోలు మాత్రమే ఉండడం , సీఎం చంద్రబాబు ఫోటోలు లేకపోవడం తో , ఇదేంటి అని అధికారులను వర్మ మరియు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ప్రశ్నించారు.

అక్కడి నుండి మొదలైన గొడవ తారా స్థాయికి చేరుకుంది. గతం లో వైసీపీ పార్టీ నుండి పిఠాపురం నియోజగవర్గం ఎమ్మెల్యే గా పని చేసిన పెండెం దొరబాబు , ఇప్పుడు జనసేన పార్టీ లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. పెండెం దొరబాబు కి వర్మ కి మధ్య లో పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే రేంజ్ గొడవలు ఎప్పటి నుండో ఉన్నాయి.ఇక నేడు వీళ్లిద్దరు ఈ గొడవలో ఒకరిని ఒకరు తారాస పడడంతో మాటకు మాట పెరిగింది. పెండెం దొరబాబు అయితే నేరుగా వర్మ ని కొట్టేందుకు ముందుకు దూసుకొని వెళ్ళిపోయాడు. దీంతో అక్కడ ఇరు వర్గాల మధ్య తీవ్రమైన ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పెండెం దొరబాబు పై వర్మ ఒక రేంజ్ లో ఫైర్ అయ్యాడు. ఈ ప్రాంతానికి ఎమ్మెల్యే గా ఉన్నంత కాలం మట్టిని దోచుకున్నాడని, చెరువులను తవ్వేశాడని, అతని పై 150 కోట్ల రూపాయిల అవినీతి ఆరోపణలు ఉన్నాయని , కూటమి అధికారం లో ఉంది కాబట్టి , ఎక్కడ తన అవినీతిని బయటకు తీసుకొస్తారని భయం తోనే ఆయన జనసేన పార్టీలో దూరాడు అంటూ మండిపడ్డాడు. పవన్ కళ్యాణ్ గారిని గెలిపించుకోవడం కోసం మేము ఎంతో కష్టపడి పని చేశాము , కానీ ఈ పెండెం దొరబాబు పవన్ కళ్యాణ్ ని ఓడించడం కోసం కోట్లు ఖర్చుపెట్టాడు , అందుకు నా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయి అంటూ చెప్పుకొచ్చాడు .ప్రైవేట్ కార్యక్రమాల్లో వాళ్ళు ఎవరి ఫోటోలు పెట్టుకున్నా అభ్యంతరం లేదని , కానీ ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం గారి ఫోటోలు లేకపోతే ఎలా ?, అధికారులను ప్రశ్నిస్తే తప్పు అయిపోయింది క్షమించండి అంటూ ఆ ఫ్లెక్సీని తొలగించారు , నిజంగా తప్పు జరగకపోతే అతను క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఏంటని వర్మ నిలదీశాడు. ఇది మొదటిసారి జరగడం కాదని , పది సార్లు జరిగిందని , అసలు పిఠాపురం నియోజగవర్గం లో సీఎం గారి ఫోటో పడడం లేదని , ఆయన ఫోటో పడకపోతే చంద్రబాబు నాయుడు గారైన ఊరుకుంటాడేమో కానీ , మేము అసలు ఊరుకోమని , ఎందుకంటే ఆయన మా నాయకుడని , 22 ఏళ్ళ నుండి కలిసి పని చేస్తున్నాము అంటూ చెప్పుకొచ్చాడు. ఇంకా ఆయన ఏమి మాట్లాడాడో ఈ క్రింది వీడియో లో చూడండి.

పిఠాపురంలో టీడీపీ లబ జనసేన

టీడీపీ నేత వర్మ, జనసేన నేత పెండెం దొరబాబు మధ్య ఫ్లెక్సీ వివాదం

ఫ్లెక్సీలో చంద్రబాబు ఫోటో లేకపోవడంపై టీడీపీ నేత వర్మ తీవ్ర ఆగ్రహం

ఈ విషయంలో వర్మతో వాగ్వాదానికి దిగిన జనసేన నేత తుమ్మలబాబు

తర్వాత వాగ్వాదం ముదరడంతో వర్మపైకి దూసుకెళ్లిన జనసేన నేత పెండెం

టీడీపీ-జనసేన నేతల మధ్య, ఫ్లెక్సీల వార్

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో కూటమి రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గతంలోనే పలుమార్లు విభేదాలు పొడసూపిన టీడీపీ-జనసేన నేతల మధ్య, తాజాగా ఫ్లెక్సీల విషయంలో తలెత్తిన వివాదం తోపులాట వరకు దారితీసింది. పిఠాపురంలో ఏర్పాటు చేసిన ఒక ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో లేకపోవడంపై టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ధర్మాన్ని పాటించకుండా సీఎం ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఎలా వేస్తారని ఆయన ప్రశ్నించారు.

ఈ విషయంలో స్థానిక జనసేన నేతలతో ఆయన వాగ్వాదానికి దిగారు. వర్మ వ్యాఖ్యలపై జనసేన నేత తుమ్మల బాబు గట్టిగా స్పందించారు. మాట మాట పెరగడంతో అక్కడే ఉన్న జనసేన కీలక నేత, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఒక్కసారిగా వర్మపైకి దూసుకెళ్లారు. నేతల మధ్య వాగ్వాదం జరుగుతుండగానే ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరినొకరు తోసుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చూస్తుండగానే తోపులాట పెరగడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు.కార్యకర్తలను చెదరగొట్టి నేతలను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయితే, పిఠాపురం గడ్డపై పవన్ కళ్యాణ్ గెలుపు కోసం అంతా కలిసి పనిచేశామని, కానీ ఇప్పుడు చిన్న చిన్న విషయాలకే ఇలాంటి గొడవలు రావడం కార్యకర్తల్లో ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా కూటమి పాలన సాగుతుంటే, పిఠాపురంలో మాత్రం నేతల మధ్య ఆధిపత్య పోరు తగ్గడం లేదు. ఫ్లెక్సీ వివాదం సాకుతో బయటపడ్డ ఈ విభేదాలు అధిష్ఠానం వరకు వెళ్లే అవకాశం ఉంది. ఈ ఘటనపై అటు చంద్రబాబు, ఇటు పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# డీలిమిటేషన్ అధికార కూటమికి బ్రహ్మాస్త్రం

విజయవాడ ఏప్రిల్ 22, డీలిమిటేషన్ దెబ్బ నుంచి తృటిలో వైసీపీ తప్పించుకుంది. పార్లమెంట్ లో ఈ నెల 17న ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఓటమి పాలు కావడం వైసీపీకి లోలోపల ఆనందాన్ని ఇచ్చింది అని అంటున్నారు. ఎందుకంటే ఈ బిల్లు కనుక సవ్యంగా పాస్ అయి ఉంటే ఏపీలో తొలి దెబ్బ వైసీపీకే పడేది అని అంటున్నారు. అధికారంలో కూటమి ప్రభుత్వం ఉంది. చంద్రబాబు సీఎం గా ఉన్నారు. ఆయన అపర చాణక్యంతో డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది అంటే వైసీపీ బలమంతా దూది పింజె మాదిరిగా ఎగిరిపోయేదని విశ్లేషణలు ఉన్నాయి. వైసీపీ బలం ఉన్న చోట్ వీక్ చేస్తూ ఆ పార్టీ పుట్టి ముంచగలిగే విధంగా ఈ డీలిమిటేషన్ అధికార కూటమికి ఒక బ్రహ్మాస్త్రంగా పనిచేసేది అని అంటున్నారు. ముఖ్యంగా రాయలసీమ వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్. ఇక్కడ ఫ్యాన్ పార్టీ కకావికలు అయ్యే విధంగా కూటమి భారీ స్కెచ్ రూపొందించింది అన్న వార్తలు కూడా ఆ మధ్య వినిపించాయి. ఆఖరికి వైసీపీ అధినేత జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల సైతం రెండు ముక్కలు అయ్యేదని వైసీపీ కుటుంబానికి యాభై ఏళ్ళుగా కంచుకోటగా ఉన్న ప్రాంతం పూర్తిగా కొత్త రూపు సంతరించుకుంటే జగన్ కి పోటీ చేసేందుకు సైతం వేరే నియోజకవర్గం ఎంపిక చేసుకునే పరిస్థితి ఉండేదని కూడా చర్చ సాగింది. అంతే కాదు వైసీపీకి చెందిన దిగ్గజ నేతల స్థావరాలు సైతం డీలిమిటేషన్ ప్రక్రియలో కొట్టుకుని పోయేవని కూడా ప్రచారం సాగింది. అయితే డీలిటేషన్ ప్రక్రియ అన్నదే లేకుండా చివరిలో ఇండియా కూటమి యాంటీ చేసి గండి కొట్టింది. మహిళా బిల్లుని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని డీలిమిటేషన్ కాకుండా చేశారు అని జగన్ భారీ ట్వీట్ చేసి మరీ జాతీయ స్థాయిలో విపక్షాలను విమర్శించినా లోగుట్టు అయితే వైసీపీకి ఈ పరిణామం మహదానందం కలిగించింది అని అంటున్నారు. విపక్షం అంతా ఒక్కటిగా నిలిచి బిల్లుని ఓడించకపోతే ఈపాటికి దేశంలో విపక్షాల భయాలు సందేహాలు ఎలా ఉన్నా ఏపీలో మాత్రం వైసీపీకి అసలుకే ఎసరు వచ్చేసి ఉండేదని అంటున్నారు. దీంతో వైసీపీ నేతలు అంతా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు అని అంటున్నారు. అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి ఇంకా చేతిలో మూడేళ్ళ పాటు అధికారం ఉంది. దాంతో పాటుగా పట్టుదలకు మారు పేరు అయిన ఆయన మరో రూపంలో కనుక ఈ డీలిమిటేషన్ బిల్లు తీసుకుని వస్తే ఎలా అన్నదే చర్చగా ఉంది. అంతే కాకుండా ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో బీజేపీ ఉంది. కేంద్రంలో టీడీపీ మంత్రులు ఉన్నారు. కాబట్టి డీలిమిటేషన్ ప్రక్రియ జాతీయ స్థాయిలో నిలిచిపోయినా ఏపీ తెలంగాణా రాష్ట్రాల మేరకు అసెంబ్లీ సీట్ల పెంపుదలకు గట్టిగా పట్టుబట్టి ఒప్పించినట్లు అయితే ఆ రూపంలో అయినా సీట్లు పెరుగుతాయని అంటున్నారు. అదే జరిగితే పులి మీద పుట్ర అన్నట్లు మరో కొత్త ముప్పు వైసీపీకి పొంచి ఉన్నట్లే అని అంటున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతానికి మాత్రం వైసీపీకి భారీ రిలాక్స్ అయితే వచ్చిందని అంటున్నారు. మరి ఇంతా చేసి ఎందుకు డీలిమిటేషన్ బిల్లుకు వైసీపీ మద్దతు ఇచ్చింది అంటే అక్కడే ఉంది రాజకీయ మతలబు అని అంటున్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కి చెడ్డ కాకుండా అక్కడ ఓటేసినా మనసంతా డీలిమిటేషన్ బెంగతోనే నిండిపోయిందని అంటున్నారు. అలా వైసీపీ బెంగ పడిన వేళ కాగల కార్యాన్ని ఇండియా కూటమి తీర్చేసింది అని అంటున్నారు. మొత్తం మీద అయితే రాహుల్ గాంధీకి వైసీపీ థాంక్స్ చెప్పుకోవాలని సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ పడుతున్నారు

# వైసీపీ కిం కర్తవ్యం

విజయవాడ, ఏప్రిల్ 22,ప్రస్తుతం దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ మీద రాజకీయ చర్చ సాగుతోంది. అధికార ఎన్డీయే తీసుకున్న విధానం పట్ల ఇండియా కూటమిలో తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలు అయితే తమ సీట్లు పెద్ద ఎత్తున తగ్గి రాజకీయంగా అభివృద్ధి పరంగా ఇబ్బంది అవుతుందని కూడా ఆందోళన చెందుతున్నాయి. దక్షిణాదిలోనే ఎక్కువగా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. అయితే ఇందులో ఇండియా కూటమిలో ఉన్న డీఎంకే లాంటివి పూర్తిగా యాంటీ స్టాండ్ తీసుకుంటే అన్నా డీఎంకే జేడీఎస్, టీడీపీ జనసేన వంటివి జై కొడుతున్నాయి. అయితే చిత్రంగా తటస్థంగా ఉన్న వైసీపీ మాత్రం డీలిమిటేషన్ మీద కేంద్రం అనుసరిస్తున్న విధానానికి అనుకూలంగా స్పందిస్తోంది. అదే సమయంలో తెలంగాణాలో ఉన్న మరో ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ అయితే బిల్లు స్వరూప స్వభావాలను చూసి మాత్రమే ఏ సంగతీ చెబుతామని అంటోంది: దేశంలో కొత్తగా సీట్లు పెరిగితే మంచిదే కదా ఎంత మంది యువతకు కొత్త వారికి అవకాశాలు వస్తాయని వైసీపీ అంటోంది. అంతే కాదు చిన్న నియోజకవర్గాల వల్ల అభివృద్ధి కూడా సాగుతుందని చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ పార్లమెంట్ సీట్ల పునర్ విభజన చేసే విధానం పట్ల సంతృప్తిగా ఉన్నామని ఆ పార్టీ నేత సజ్జల రామక్రిష్ణారెడ్డి ప్రకటించడం విశేషం. నిజం చెప్పాలీ అంటే ప్రాంతీయ పార్టీల పట్టుని దెబ్బ తీసే విధంగా డీలిమిటేషన్ ప్రక్రియ ఉండబోతోంది అని అంతా అంటున్న నేపథ్యం ఉంది. స్టాలిన్ విజయ్ వంటి ప్రాంతీయ పార్టీల నేతలు వ్యతిరేకిస్తూ వైసీపీ ఓకే చెప్పడమే అసలైన ట్విస్ట్ ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అయితే డీలిమిటేషన్ మీద ఆచీ తూచీ స్పందించారు. కేంద్రం ప్రవేశపెడుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము మద్దతు ఇస్తున్నట్లుగా ప్రకటించిన బీఆర్ఎస్ డీలిమిటేషన్ విషయంలో మాత్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించడం విశేషం. డీలిమిటేషన్ బిల్లులో పేర్కొన్న అంశాలు అన్నీ చూసిన మీదటనే పార్టీ ఒక నిర్ణయం తీసుకుంటుందని కేసేఅర్ చెప్పడం విశేషం. సహేతుకంగా డిమాండ్ఇదిలా ఉంటే ప్రస్తుతం 543 ఎంపీలు దేశంలో ఉంటే సౌత్ స్టేట్స్ నుంచి 24 శాతం మంది ఎంపీల ప్రాతినిధ్యం ఉంది. ఆ శాతం తగ్గకుండా 50 శాతం సీట్లు పెంచాలని బీఆర్ఎస్ కోరుతోంది. అది కూడా 2011 జనాభా లెక్కల ప్రకారం అయితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని బీఆర్ ఎస్ అంటోంది. మొత్తం మీద డీలిమిటేషన్ విషయంలో బీఆర్ ఎస్ నిర్మాణాత్మకంగానే వ్యవహరించాలని చూస్తోంది. అలాగే ప్రాంతీయ పరమైన అవసరాలను పరిగణనలోకి తీసుకుంటోంది. వైసీపీ మాత్రం ఎన్డీయేకు ఔట్ రేట్ గా మద్దతు ఇవ్వడమే చర్చనీయాంశంగా ఉంది.

## రాజేంద్రనగర్ డిపోలు కార్మికుల సమ్మె

రంగారెడ్డి మంగళవారం అర్ధరాత్రి నుండి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగడంతో జిల్లాలో బస్సు రవాణా పూర్తిగా స్థంభించింది. ముఖ్యంగా రాజేంద్రనగర్ డిపో నుంచి ఒక్క ఆర్టీసీ బస్సు కూడా బయటకు రాకపోవడంతో అన్ని బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ఉదయం ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, అలాగే సెలవులను ఉపయోగించుకుని స్వగ్రామాలకు వెళ్లాలనుకున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వచ్చింది. ఆర్టీసీ జేఏసీ నాయకులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ జరిపిన చర్చలు విఫలమవడంతో కార్మికులు సమ్మెబాట పట్టినట్లు తెలిపారు. సమ్మె నోటీసులు ఇచ్చిన 41 రోజుల తరువాతే ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, తమ సమస్యలను వివరించినప్పటికీ సరైన పరిష్కారం చూపలేదని కార్మికులు ఆరోపిస్తున్నారు.

# వలంటీర్ల వ్యవస్థ ముగింపేనా...

విశాఖపట్టణం, ఏప్రిల్ 22, వాలంటీర్ వ్యవస్థ.. వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు వైసీపీ ఏర్పాటు చేసిన ఔట్ సోర్సింగ్ వ్యవస్థ. ఈ వాలంటీర్ సిస్టమ్‌ను వైసీపీ దుర్వినియోగం చేసిందన్నదానిపైనే ఏపీ ఎన్నికల వేళ పెద్దఎత్తున చర్చ జరిగింది. వాలంటీర్ల సెంట్రిక్‌గానే ఎలక్షన్ ప్రచారం నడిచింది. ఈ నేపథ్యంలో కూటమి వాలంటీర్లపై అప్పట్లోనే సీరియస్ కామెంట్స్ చేసింది. ఇక పవర్‌లోకి వచ్చాక వాలంటీర్ల ముచ్చటే తీయకుండా సున్నితంగా ఆ సిస్టమ్‌కు చెక్ పెట్టగలిగింది.వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని అప్పట్లో సర్పంచ్‌లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా క్లియర్ కట్ క్లారిటీ ఇచ్చేశారాయన. అసలు వాళ్లు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చని, కానీ అసలు వ్యవస్థలోనే లేరని చెప్పేశారు. దీంతో కూటమి సర్కార్ వాలంటీర్ వ్యవస్థకు మంగళం పాడినట్లేనని విమర్శించింది వైసీపీ. తాము లక్షల మంది వాలంటీర్లను పెట్టి ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేస్తే కూటమి సర్కార్ ప్రజలను ఇబ్బంది పెడుతోందని అటాక్ చేసింది. అయితే ఇప్పుడు వైసీపీ కూడా వాలంటీర్ వ్యవస్థపై యూటర్న్ తీసుకుంది. అప్పుడు జరిగిన డ్యామేజ్‌ను కవర్ చేసుకునేందుకు క్యాడర్ మనసు గెలుచుకునేందుకు సరికొత్త స్టేట్‌మెంట్స్‌తో ఇండికేషన్స్ పంపిస్తోంది.గత ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమికి వాలంటీర్ వ్యవస్థే కారణమని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఈ మధ్య కామెంట్స్ చేశారు. పాలనలో ప్రజాప్రతినిధులకు, నాయకులకు ఎటువంటి ప్రాధాన్యం లేకపోవడంతో ప్రజలకు దూరమై, ఓడిపోయామన్నారు. వాలంటీర్ వ్యవస్థతో ప్రజలకు మేలు జరిగి, వైసీపీకి నష్టం జరిగిందన్నారు గుడివాడ. ఈ సమస్యను అధినేత జగన్ కూడా గుర్తించారని, మరోసారి ఇటువంటి పొరపాటు జరక్కుండా చూసుకుంటారని చెప్పారు. 2029 ఎన్నికల తర్వాత మళ్లీ వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చే ప్రసక్తే ఉండదని, అధినేత జగన్ కూడా ఈ విషయమై స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని మాజీ మంత్రి తేల్చిచెప్పారు.ఏపీలో 2019 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చింది. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను పెట్టి వారి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు దగ్గరయ్యేలా చేసింది. దీంతో ప్రజలకు వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులకు మధ్య దూరం పెరిగిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. వాలంటీర్లకు ప్రాధాన్యం ఇవ్వడంపై వైసీపీ క్యాడర్ హర్ట్ అయిందని పార్టీకి, కార్యకర్తల మధ్య ఎమోషనల్ గ్యాప్ వచ్చిందన్న టాక్ ఉండేది. అందుకే 2019 ఎన్నికలకు ముందు కష్టపడి పనిచేసిన కార్యకర్తలు 2024కు వచ్చేసరికి డీలా పడిపోయారని అంటుంటారు.ఇప్పటివరకు ప్రచారంలో ఉన్న ఈ వాస్తవాలను ఇప్పుడు వైసీపీ కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. దీంతో వాలంటీర్ వ్యవస్థను తెచ్చి మళ్లీ పాత తప్పు చేయకూడదని వైసీపీ డిసైడ్ చేసుకున్నట్లు చెబుతున్నారు. గుడివాడ అమర్‌నాథ్ కామెంట్స్‌ను బట్టి చూస్తే..ఏపీలో వాలంటీర్ వ్యవస్థ పూర్తిగా ముగిసిన అధ్యాయమేనన్న క్లారిటీ వచ్చేసింది. తెరమరుగైన వాలంటీర్ల వ్యవస్థను తిరిగి కొనసాగించే అవసరం, అవకాశమే లేదని వైసీపీ నేతలు కూడా డిసైడ్ కావడంతో వాలంటీర్ వ్యవస్థ చరిత్రగానే మిగిలిపోనుంది. వైసీపీ ఇచ్చిన క్లారిటీతో కూటమికి పాజిటివ్‌గా మారే ఛాన్స్ ఉందంటున్నారు. మళ్లీ పవర్‌లోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను తెస్తామని వైసీపీ చెప్తే గనుక అదీ మళ్లీ ఎలక్షన్ ఎజెండాగా మారే అవకాశం ఉంటుంది. వాలంటీర్లు లక్ష మంది వరకు ఉంటారు. పైగా వాలంటీర్ వ్యవస్థ ఉన్నప్పుడు ప్రజలకు నేరుగా సేవలు అందాయన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ వాలంటీర్ వ్యవస్థను తీసుకొస్తామని వైసీపీ చెప్పినా..వాలంటీర్లకు ఎన్నికల ముందు కూటమి ఇచ్చినా హామీలను గుర్తు చేసినా..పొలిటికల్ ఫైట్‌కు దారితీసేది. కానీ వైసీపీనే వాలంటీర్ వ్యవస్థకు మంగళం అని చెప్పేదయం పొలిటికల్ ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది.

# ఫ్యాన్ కిందకు ఆమంచి

ఒంగోలు, ఏప్రిల్ 22, వచ్చే ఎన్నికలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యలాంటివి. ఎట్టి పరిస్థితుల్లో గెలవాల్సిన ఎన్నికలు అవి. లేకుంటే పార్టీకి గడ్డు పరిస్థితులు తప్పవు. అందుకే సర్వశక్తులు ఒడ్డుతోంది ఆ పార్టీ. గెలుపు గుర్రాలను వెతికే పనిలో పడ్డారు జగన్మోహన్ రెడ్డి. గెలిచే ఛాన్స్ ఉన్నవారికి టికెట్లు ఇవ్వాలని భావిస్తున్నారు. అందుకే వివిధ కారణాలతో పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన వారికి తిరిగి గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఓ నేతకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే జరిగితే ప్రకాశం జిల్లా రాజకీయాలు ఒక మలుపు తిరిగినట్టే. ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ కు వైసీపీలోకి వచ్చేందుకు అనుమతి లభించినట్లు ప్రచారం నడుస్తోంది. అందుకే ఆయన చీరాల నియోజకవర్గంలో పర్యటనలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.ప్రకాశం జిల్లా రాజకీయాల్లో ఆమంచి కృష్ణమోహన్ ది ప్రత్యేక స్థానం. ఒక సాధారణ జడ్పీటీసిగా ఉన్న ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. మరోసారి ఇండిపెండెంట్గా పోటీ చేసి ప్రధాన పార్టీ అభ్యర్థులకు ఓడించి మరి ఎమ్మెల్యే అయ్యారు. ప్రధానంగా చీరాల నియోజకవర్గంలో ఆమంచి కృష్ణమోహన్ కు పట్టు ఎక్కువ. బలిజ సామాజిక వర్గానికి చెందిన ఆయన జడ్పీటీసిగా తన ప్రస్తానాన్ని ప్రారంభించారు. రోశయ్య ప్రోత్సాహంతో రాజకీయాల్లో రాణించగలిగారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వైసీపీలోకి.. వైసీపీ నుంచి టీడీపీలోకి.. అక్కడ నుంచి కాంగ్రెస్లో చేరారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గణనీయమైన ఓట్లు సాధించారు. షర్మిల పక్కన కనిపించే ఆమంచి కృష్ణమోహన్ ఇటీవల కాంగ్రెస్ కార్యకలాపాలకు దూరమయ్యారు. తన అనుచరులతో తరచూ చేరాలని నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారు.ప్రస్తుతం చీరాల నియోజకవర్గ ఇన్చార్జిగా కరణం బలరాం కుమారుడు వెంకటేష్ ఉన్నారు. అయితే వారు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. చీరాల నియోజకవర్గంలో తనకంటూ పట్టు నిలుపుకుంటూ వచ్చారు ఆమంచి కృష్ణమోహన్. 2009లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలిచిన ఆయన తెలుగుదేశం పార్టీ అనుబంధ సభ్యుడిగా కొనసాగారు. 2019 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. అయితే చంద్రబాబు అనూహ్యంగా కరణం బలరామును చీరాల అభ్యర్థిగా ప్రకటించారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభంజనం వీచింది. చీరాలలో మాత్రం టిడిపి అభ్యర్థి కరణం బలరాం గెలిచారు. గెలిచిన కొద్ది రోజులకే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. అప్పటినుంచి కరణం బలరాం వర్సెస్ ఆమంచి కృష్ణమోహన్ అన్నట్టు పరిస్థితి మారింది. ఈ క్రమంలో ఆమంచి కృష్ణమోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కరణం బలరాం చూపు మాతృ పార్టీ వైపు ఉందన్న ప్రచారం ఉంది. అదే జరిగితే చీరాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తప్పేలా లేదు. అందుకే అక్కడ పట్టున్న ఆమంచి కృష్ణమోహన్ ను పార్టీలోకి రప్పించి టికెట్ ఇవ్వాలన్న ఆలోచనలో జగన్ ఉన్నారు. అందుకే పార్టీకి దూరంగా ఉంటున్నారు ఆమంచి. త్వరలో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమన్న ప్రచారం సాగుతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# రేవంత్ పేరెత్తకుండానే...

హైదరాబాద్, ఏప్రిల్ 22, చాలా రోజుల తర్వాత జనంలోకి వచ్చారు గులాబీ బాస్. జగిత్యాల వేదికగా తనదైన శైలిలో ప్రభుత్వంపై విమర్శల దాడి చేశారు.

ఏకంగా తన చావును కోరుకుంటున్నారంటూ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చి సోషల్ మీడియాకు కావాల్సిన స్టఫ్ ఇచ్చారు కేసీఆర్. సేమ్‌టైమ్ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టిన ఆయన హైడ్రాను రద్దు చేస్తామంటూ ప్రకటించినా కూడా ఎక్కడా రేవంత్‌రెడ్డి పేరు తీయలేదు. కనీసం ముఖ్యమంత్రి అన్న పదం కూడా ఎత్తకుండా ప్రసంగాన్ని కంప్లీట్ చేశారు. ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. పరోక్షంగా రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు తప్ప ఆయన పేరెత్తలేదు. కేసీఆర్ వ్యూహాత్మకంగానే రేవంత్ పేరు ఎత్తకుండా జాగ్రత్త పడుతున్నారనే గుసగుసలు విన్పిస్తున్నాయి.గతేడాది ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభలో కేసీఆర్ గంటకు పైగా మాట్లాడినప్పటికీ, రేవంత్ రెడ్డి పేరును ఎక్కడా ప్రస్తావించలేదు. అదేసమయంలో డిప్యూటీ సీయం భట్టి ప్రస్తావన సైతం తీసుకొచ్చారు. ఆ సమయంలో అది రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంపై, రేవంత్ సర్కార్ తీసుకొచ్చిన హైడ్రాపై అటాక్ చేసిన కేసీఆర్ ఎక్కడా రేవంత్ రెడ్డి పేరును ఎత్తలేదు. కనీసం ముఖ్యమంత్రి అని గాని, సీఎం అనిగాని ప్రస్తావించలేదు. అయితే ఈసారి పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రస్తావించడం విశేషం.

రెండున్నరేళ్ల ప్రతిపక్ష హోదాలో ఒక్కసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి పేరును పలకకపోవడంపై రాజకీయవర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. రేవంత్‌రెడ్డి మాత్రం ప్రతీసభ, సమావేశం చివరకు చిట్‌చాట్లలోనూ కేసీఆర్‌పైనే అటాక్ చేస్తుండగా.. కేసీఆర్ మాత్రం రేవంత్ పేరు ప్రస్తావనకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు. కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలవనివ్వను అంటు డైరెక్ట్ ఎటాక్ చేస్తున్నారు రేవంత్. కేసీఆర్ చచ్చిన పాము అని, ఫాంహౌస్‌కే పరిమితం చేశానని చెప్పడమే కాదు..వ్యక్తిగత విమర్శలు చేసేందుకు కూడా వెనకాడటం లేదు సీఎం.లేటెస్ట్‌గా రైతు భరోసా నిధుల విడుదల సభలోనూ కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు.

వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా రానివ్వనని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం జీవన్ రెడ్డి లాంటి కరడు గట్టిన కాంగ్రెస్ నేతలు కూడా రేవంత్ తీరుతో బయటకు వస్తున్నారంటూ జగిత్యాల సభలో కేసీఆర్ కచ్చితంగా రేవంత్‌పై అటాక్ చేస్తారని అంతా ఊహించారు. కానీ కేసీఆర్ మాత్రం కనీసం రేవంత్ పేరు తీయకుండానే స్పీచ్‌ను ముగించి మరోసారి చర్చకు తెరలేపారు.

ఇప్పుడే కాదు గత రెండున్నరేళ్ల కాలంలో పార్టీ అంతర్గత సమావేశాల్లోను కేసీఆర్ ఎక్కడా రేవంత్ రెడ్డి పేరును పలకలేదని బీఆర్ఎస్ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. ఇక ముందు కూడా రేవంత్ రెడ్డి పేరును గులాబీ బాస్ కేసీఆర్ పలకకపోవచ్చని పార్టీ నేతలు అంటున్నారు

# కమలంలో జోష్...

విజయవాడ, ఏప్రిల్ 22, జనసేన పార్టీని అన్ని రకాలుగా బలోపేతం చేయాలనే యాక్షన్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేస్తున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఇప్పటికే చాలా వరకు పార్టీ కమిటీల ఏర్పాటును పూర్తి చేసిన జనసేన చీఫ్, సభ్యత్వ నమోదును స్పీడప్ చేశారు. 20 లక్షల సభ్యత్వాలు టార్గెట్‌గా సుదీర్ఘంగా డ్రైవ్ చేస్తున్నారు. ఇదే కాకుండా పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించేందుకు లీడర్లను సిద్ధం చేశారు. ఇందుకోసం ఎంపిక చేసిన అధికార ప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు. ఇటీవల జనసేన పార్టీపైనా, పవన్ కల్యాణ్ పైనా వస్తున్న కొన్ని విమర్శలను తిప్పికొట్టడంలో స్పోక్స్ పర్సన్స్ పూర్తి స్థాయిలో సక్సెస్ కావట్లేదన్న భావనతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొందరు నేతలు పార్టీ వేదికలపై, టీవీ డిబేట్లు, ప్రెస్‌మీట్లలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి..తలనొప్పులు తెచ్చి పెడుతుండటంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అధికార ప్రతినిధులు పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించాలని..అలా అని లైన్ దాటి మాట్లాడొద్దని డైరెక్షన్స్ ఇచ్చారు పవన్.పార్టీ అధికార ప్రతినిధులకు రెండు రోజుల పాటు ట్రైనింగ్ వర్క్‌షాప్ నిర్వహించింది జనసేన. పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికార ప్రతినిధులకు వివిధ అంశాలపై ఈ శిక్షణ తరగతులు పెట్టారు. ముఖ్యంగా మీడియా చర్చల్లో బాధ్యతాయుతంగా, సమర్థంగా పాల్గొనే నైపుణ్యాలను ఈ రెండు రోజుల వారికి శిక్షణ ఇచ్చారు. ఇకపై రెగ్యులర్‌గా వీరంతా పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించనున్నారు. ఇటీవలే పార్టీ కార్యవర్గ సమావేశంలో పవన్ కల్యాణ్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తాను ఒక్కడినే మాట్లాడాలా? మీరంతా ఉండి ఎందుకు అని ప్రశ్నించడంతో కొందరు ఎమ్మెల్యేలు ఇప్పటికే యాక్టివ్ అయ్యారు. అవసరం అయ్యినప్పుడల్లా మాట్లాడుతున్నారు. అయితే చర్చా వేదికల్లోనూ పార్టీ వాయిస్‌ను వినిపించేలా అధికార ప్రతినిధులకు హితబోధ చేశారు.మాట పదునుగా ఉండాలి. బూతులు మాట్లాడొద్దు. మహిళల జోలికి అసలే వెళ్లొద్దు. వ్యక్తిగత అంశాల ముచ్చటే వద్దు. సబ్జెక్ట్ బేస్డ్‌గా కౌంటర్ ఉండాలి. పిన్ టు పిన్ ఇచ్చిపడేయాలంతే అంటూ స్పోక్స్ పర్సన్స్‌కు జనసేన శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇచ్చారు. అనవసర విషయాలను ప్రస్తావించి ఇరకాటంలో పడొద్దని..లైన్ దాటి మాట్లాడితే ప్రజల్లో చులకన అవుతామన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. అలాగని విపక్షం ఏ విమర్శ చేసినా తమకేం పట్టనట్లు ఉంటే కుదరదని తేల్చి చెప్పారు.అధికార ప్రతినిధులు అంటే పార్టీ తరఫున, అధినేత తరఫున గళం వినిపించే బాధ్యత మీపై ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. ఇలా జనసేన అధికార ప్రతినిధులకు వివిధ అంశాలపై డైరెక్షన్స్ ఇచ్చారు. మీడియా చర్చల్లో బాధ్యతాయుతంగా, సమర్థంగా పాల్గొనేలా స్కిల్స్ పెంచుకోవాలని..పార్టీ భావజాలాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పుకొచ్చారు. ఇలా అధికార ప్రతినిధులకు శిక్షణ ఇచ్చి మరీ జోష్ పెంచడం వెనుక సేనాని వ్యూహం ఏంటన్నది ఆసక్తికరంగా మారింది.

# వికారాబాద్ లో స్థంభించిన ఆర్టీసీ రవాణా

వికారాబాద్ జిల్లాలో ఆర్టీసీ కార్మికులు అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగడంతో బస్సు సేవలు పూర్తిగా స్థంభించాయి. సమ్మె ప్రభావంతో వికారాబాద్ డిపో నుంచి ఒక్క ఆర్టీసీ బస్సు కూడా బయటకు రాకపోవడంతో అన్ని బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ఉదయం నుంచే ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సు సేవలు లేకపోవడంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు మరియు తమ పనులకు వెళ్లే ప్రజలు ప్రత్యామ్నాయ రవాణా కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఇక సమ్మె నేపథ్యంలో వికారాబాద్ జిల్లా ఆర్టీసీ డిపో ముందు భారీగా పోలీసులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టారు. ఆర్టీసీ జేఏసీ నాయకులతో ప్రభుత్వం నియమించిన కమిటీ జరిపిన చర్చలు విఫలమవడంతో కార్మికులు సమ్మె బాట పట్టినట్లు తెలిపారు. సమ్మె నోటీసులు ఇచ్చి 41 రోజుల తర్వాత మాత్రమే ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, తమ సమస్యలను వివరించినప్పటికీ సరైన హామీ ఇవ్వలేదని కార్మికులు ఆరోపించారు. తమ డిమాండ్లు కొత్తవి కావని, పాతవేనని కార్మికులు స్పష్టం చేశారు. ఆర్టీసీ విలీనం, సంఘాల ఎన్నికలు నిర్వహించడం, బస్సులను ఆర్టీసీ ద్వారానే నడపడం వంటి అంశాలు తమ ప్రధాన డిమాండ్లు అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దంటే గతంలో 40 రోజులు అమ్మే చేశాం ఇపుడు మరింత పెద్దగా మా డిమాండ్లు నెరవేరే దాకా సమ్మె చేస్తామని ఆర్ టీ సి కార్మికులు డిమాండ్ చేశారు. మా ఆర్ టి సి కార్మికులతో పెట్టుకుంటే గత ప్రభుత్వం ఎలా ఓటమి పాలైందో ఈ ప్రభుత్వం కూడా పడిపోవడం పక్కా అని డిమాండ్ చేస్తున్నారు.

# జూబ్లీ బస్ స్టేషన్ లో నిలిచిపోయిన బస్సులు

సికింద్రాబాద్.. ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో జూబ్లీ బస్ స్టేషన్ లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. పికెట్, కంటోన్మెంట్, రాణిగంజ్ డిపోలలో ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.ఉత్తర తెలంగాణ కు వెళ్లాల్సిన బస్సు సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు ఆర్టీసీ కార్మికుల సమస్యలను తీర్చాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం విజయవంతం కావడానికి ఆర్టీసీ కార్మికులే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు ఆర్టీసీలో పని చేసే వారికి పిఆర్సి ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదని ఇదే విషయమే పలుమార్లు అధికారులతో చర్చలు జరిగినప్పటికీ విఫలం కావడంతోనే తాము సమ్మె నోటీసు వచ్చి సమ్మెకు దిగినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# నీటికి కటకట...

## మండుతున్న సూరీడు...

కరీంనగర్, ఏప్రిల్ 22, మానేరు జలాశయం.. కరీంనగర్, వరంగల్ జిల్లాలకు వరప్రదాయిని. ఖమ్మం, నల్గొండ జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తోంది. కానీ ఇప్పుడు అదే జలాశయం కరీంనగర్‌వాసులకు డంప్‌యార్డుగా మారుతోంది. ట్రాక్టర్లతో చెత్త, మట్టి, కూల్చిన ఇండ్ల డేబ్రిటస్‌తో నింపేస్తున్నారు. వర్షాల సమయంలో ఈ వేస్ట్ నీటిలో కలిసిపోయి చేపలకు ప్రమాదకరంగా మారుతున్నాయి. మరోవైపు పెరుగుతున్న మట్టి దిబ్బలతో జలాశయం నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోంది. ఇది కేవలం పర్యావరణ ప్రమాదమే కాదు, నగరం తాగు, సాగు నీటికి సంబంధించిన పెద్ద సమస్య.మానేరు రిజర్వాయర్‌కు కరీంనగర్ మాత్రమే కాదు, ఉమ్మడి వరంగల్, సూర్యాపేట జిల్లాల్లోని పలు ప్రాంతాల రైతుల జీవనమే ఆధారపడి ఉంది. కానీ ఇటీవల కాలంలో నగరం అంతటి నుంచి తీసుకొచ్చే వేస్ట్ మట్టి, కూల్చిన భవనాల ధ్వంసాలు రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లో పేరుకుపోతున్నాయి. వీటిని డ్యాం లోపలికి పోస్తే వర్షాలు పడగానే నీటిలో కలిసిపోయి అధోభాగంలో మట్టి పొరలు ఏర్పడుతున్నాయి. దీని ఫలితంగా నీటి నిల్వ కెపాసిటీ క్రమంగా పడిపోతోంది.దిగువ మానేరు డ్యామ్ మొత్తం నీటి నిల్వ సామర్థ్యం సుమారు 24 టీఎంసీలుగా ఉండగా, గత కొంత కాలంగా అది సగానికి పడిపోయే స్థితికి చేరుకుంటోంది. డెడ్ స్టోరేజీ కనీస స్థాయికి నీరు పడిపోతే తాగునీటి సమస్య మొదలవుతుంది. ఇప్పటికే కొన్ని సందర్భాల్లో నీటి మట్టం 6?7 టీఎంసీల మట్టికి పడిపోయి, నగరంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. డంపింగ్ వల్ల ఏర్పడే అవక్షేపాలు ఈ సమస్యను మరింత తీవ్రతరం చేసే ప్రమాదం ఉంది.మానేరు తీరంలోని నిత్యం డజన్ల కొద్దీ లారీల చెత్త తీసుకురావడం, డంప్ చేయడం జరుగుతోంది. చెత్తను కాల్చడం కూడా జరుగుతుండడంతో స్థానికులకు దట్టమైన పొగ, ఊపిరితిత్తుల సంబంధమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్లాస్టిక్, కెమికల్ వేస్ట్ వర్షపు నీటిలో కలిసి డ్యాం జలాలను కలుషితం చేసే అవకాశం ఉంది. ఇది కేవలం పర్యావరణ దుష్ప్రభావమే కాకుండా, తాగునీటి నాణ్యతపై నిశితమైన ప్రమాదాన్ని కూడా సృష్టిస్తుంది.స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఈ డంపింగ్ ప్రాక్టీసుపై పూర్తి స్థాయి నిర్వహణ, ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఇంకా పనిబడటం లేదని విమర్శలు వస్తున్నాయి. నగరం వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడానికి సరైన డంపింగ్ యార్డ్, రీసైక్లింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయకుండా మానేరు ప్రాంతాన్ని "సులభ పరిష్కారం" లాగా ఉపయోగించడం పెద్ద విధాన లోపంగా కనిపిస్తోంది.

ప్రజలు మాత్రం ప్రాణంగా భావించిన జలాశయం మట్టి గుట్టల కింద మునిగిపోకూడదని పటిష్టంగా డిమాండ్ చేస్తున్నారు.మానేరు రిజర్వాయర్‌ను కాపాడుకోవాలంటే ముందుగా దాని పరిసర ప్రాంతాల్లో చెత్త, మట్టి డంపింగ్‌ను నిషేధించాలి. నగర వ్యర్థాలను ఒక అనుమతితో కూడిన డంపింగ్ యార్డ్‌లో నిర్వహించడానికి స్థిరమైన ప్రణాళిక అవసరం. ఇప్పటికే ప్రారంభించిన బయోమైనింగ్, రీసైక్లింగ్ ప్రాజెక్టులతో పరిస్థితి మెరుగుపడుతుంది.

# ఓ యూ లో ఈద్ మిలాప్

హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఎన్జీఓల సిబ్బంది సంఘం, సాంకేతిక సిబ్బంది సంఘం మరియు ఉద్యోగుల యూనియన్ సంయుక్తంగా 'ఈద్ మిలాప్' కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఎన్జీఓల సిబ్బంది సంఘం అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, టీజీఈజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, టీఎన్జీఓల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్, టీజీఓల కేంద్ర సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్ బేగారి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాసం అనేది స్వీయ క్రమశిక్షణను నేర్పుతుందని, ఇది శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం 109వ వ్యవస్థాపక దినోత్సవం వైపు పయనిస్తున్న తరుణంలో, సంస్థ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# సింగర్ 200 కోట్ల కథ ఏంటీ



హైదరాబాద్, ఏప్రిల్ 22, సింగర్ మంగ్లీ, రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అవసరం లేని పేరు. తన పాటలతో.. పాటంటే మంగ్లీ, మంగ్లీ అంటే పాట అన్నట్లుగా ఎదిగారు. ఊరువాడ తన గొంతుతో ఉర్రూతలూగించిన ఈ జానపద కోకిల, ఇప్పుడు 'నోట్ల' డప్పు కొడుతోందా? స్టేజ్ మీద స్టెప్పులేసే మంగ్లీ, ఇప్పుడు పోలీస్ స్టేషన్ చుట్టూ చక్కర్లు కొట్టాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అసలు ఈ 200 కోట్ల కథ ఏంటి? ఎవరిని నమ్మించి ముంచేశారు.? ఈ స్కామ్‌లో నిజంగానే మంగ్లీ పాత్ర ఉందా.?ఒకప్పుడు మంగ్లీ గొంతు వింటే పల్లె పులకరించేది.. కానీ ఇప్పుడు మంగ్లీ పేరు వింటే వివాదాలు పలకరిస్తున్నాయి. తాజాగా 200 కోట్ల స్కామ్ ఆరోపణలు ఆమె చుట్టూ ముసురుకున్నాయి. ఒక విధంగా చెప్పలంటే మంగ్లీ టైమ్ అస్సలు బాలేదు.! మొన్న తిరుమలలో ప్రొటోకాల్ వివాదం.. అంతకుముందు బోనాల పాటలో పదాల గొడవ.. ఆ తర్వాత కాళహస్తిలో డ్యాన్స్ ఇష్యూ. ఇలా ఒకదాని తర్వాత ఒకటి ఆమెను వెంటాడుతూనే ఉన్నాయి. అయితే ఇవన్నీ ఒకెత్తు.. ఇప్పుడు వచ్చిన '200 కోట్ల స్కామ్ మరో ఎత్తు. ఇది కేవలం పాటల గొడవ కాదు.. సామాన్యుల జేబులకు పడ్డ కన్నాల గురించి! మంగ్లీ మాట నమ్మి పైసలు పోగొట్టుకున్న బాధితులు, ఇప్పుడు ఆమెపై నిప్పులు చెరుగుతున్నారు.గోకుల నందనగ్రాన్ అనే కంపెనీలో మంగ్లీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారు. అయితే స్కామ్ జరిగింది కూడా ఇదే కంపెనీ పేరుతో కావడంతో మంగ్లీ కూడా ఈ స్కామ్‌లో ఉన్నారనే ఆరోపణలకు మరింత బలం చేకురింది. కంపెనీలో.. మంగ్లీ కేవలం బ్రాండ్ అంబాసిడర్ మాత్రమేనా? లేక వెనకుండి నడిపించిన డైరెక్టరా? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. పోలీసులు 10 కోట్లు అంటే.. బాధితులు 200 కోట్లు అంటున్నారు. అంటే ఇక్కడ లెక్కల్లో భారీ మొత్తంలో తేడా కొడుతోంది! మంగ్లీ ఏమో నాకేం తెలీదు.. నేను అమాయకురాలిని అని నార్సింగిలో ఫిర్యాదు చేశారు. పంజాగుట్టలో ఆమెపై కేసు నమోదైతే.. ఆమె వెళ్లి నార్సింగిలో కంప్లైంట్ ఇవ్వడం చూస్తుంటే.. సీన్ చాలా రివర్స్‌లో ఉన్నట్టు కనిపిస్తోంది. తర్వాత మళ్లీ పంజాగుట్టలో కూడా ఫిర్యాదు చేశారనుకోండి అది వేరే విషయం.విషయానికి వస్తే.. అద్వకేట్ సుబ్బారావు అనే వ్యక్తి మంగ్లీ ఆమె తమ్ముడు శివ, తన స్నేహితులు మధు, భరత్ చౌహాన్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గోకుల నందనగ్రాన్ సంస్థలో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని నమ్మించి సుమారు 150 మందికిపైగా డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వద్దకు వచ్చి బాధితులు మొరపెట్టున్నారని సుబ్బారావు తెలిపారు. ఈ స్కామ్ విలువ సుమారు 200 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని ఫిర్యాదులో చెప్పారు. వాటీతో పాటు భరత్ చౌహాన్ డబ్బు కట్టలను లెక్కిస్తున్న వీడియోను కూడా ఆయన రిలీజ్ చేశారు. దీంతో విషయం మరింత రాజుకుంది. ఈ టీమ్ వసూళ్లకి పాల్పడితే మంగ్లీ ప్రమోషన్ చేశారంటూ బాధితులతో కలిసి పోలీసులకు కంప్లయింట్ ఇచ్చారు. మరోవైపు 'మాకు కంపెనీ గురించి తెలియకపోయినా, మంగ్లీని చూసి, ఆమె మాటలు నమ్మి మా కష్టార్జితాన్ని పెట్టుబడిగా పెట్టాము. ఇప్పుడు కంపెనీ బోర్డు తిప్పేస్తే, ఆమెకు సంబంధం లేదనడం సరికాదు" అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతన్నారు.ఈ విషయంపై కాస్త లేటయినా ఘాటుగా రియాక్ట్ అయ్యారు మంగ్లీ. మనీ మ్యాటర్.. లాయర్ ఆరోపణలు.. ఈ రెండింటిని తిప్పికొట్టారు. తన వ్యక్తిత్వానికి భంగం కలిగేలా.. అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ పంజాగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కోట్ల రూపాయల స్కామ్ అంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదన్నారామె. సోషల్ మీడియాతో ఎదిగిన తనను.. అదే సోషల్ మీడియా అప్రతిష్టపాలు చేస్తుందని ఊహించలేదని మంగ్లీ కన్నీరు పెట్టున్నారు. కాస్త ఎమోషనల్ అవుతూనే ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌తో సంబంధం లేదని మంగ్లీ కుండబద్దలు కొట్టారు. అద్వకేట్ సుబ్బారావు సెలెబ్రిటీగా మారాలి అని టార్గెట్ పెట్టుకున్నారు. ఫేమస్ అవ్వడమే తన లక్ష్యమని మంగ్లీ ఆరోపించారు. శ్రీముఖి అంటే క్రష్ అని చెప్పాడని మంగ్లీ సంచలన వ్యాఖ్యలు చేశారు. నా ద్వారా ఫేమస్ అయి బిగ్‌బాస్ లోకి వెళ్ళాలి సుబ్బారావు అనుకుంటున్నాడని అన్నారు. అందుకే నన్ను ఇలా ఇరికించాలని ప్రయత్నిస్తున్నాడు అంటూ మంగ్లీ ఎమోషనల్ అయ్యింది. మంగ్లీ చెప్పింది నిజమైతే.. మరి స్కీమ్ పేరుతో జరిగిన స్కామ్‌లో ఉన్నదెవరు? పైసా వసూల్ డైరెక్షన్ ఎవరిది? వీడియోలో కన్పిస్తోన్న డబ్బంతా ఎవరి చేతుల్లోకి వెళ్లిపోయింది? మంగ్లీ ఆరోపిస్తున్నట్టు ఫేమ్ అయ్యేందుకే అద్వకేట్ సుబ్బారావు ఇంత హంగామా చేస్తున్నారా అన్నది పోలీసుల విచారణలోనే తేలాలి. ఏది ఏమైనా మంగ్లీ వ్యవహారం ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్ మారింది.

# రేవంత్ రెడ్డి, జీవన్ రెడ్డిల మధ్య మాటల యుద్ధం



కరీంనగర్, ఏప్రిల్ 22, తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి ఉమ్మడి కరీంనగర్ జిల్లాపైనే ఉంది. సీనియర్ నాయకుడు, దశాబ్దాల పాటు కాంగ్రెస్ జెండా మోసిన జీవన్ రెడ్డి అనూహ్యంగా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జీవన్ రెడ్డిల మధ్య మొదలైన మాటల యుద్ధం ఇప్పుడు గత చరిత్రను తవ్వుకునే స్థాయికి చేరింది.భూపాలపల్లి బహిరంగ సభ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి, జీవన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి అన్యాయం చేసిందా? లేక పదవీ వ్యామోహమే ఆయన్ని మార్చిందా? అన్న కోణంలో రేవంత్ విమర్శలు సంధించారు.కాంగ్రెస్ పార్టీ 40 ఏళ్లుగా అన్ని విధాలా గౌరవించిందని, ఒక్క ఏడాది పదవి లేకపోయేసరికి ఆయన తట్టుకోలేక పార్టీ మారారని రేవంత్ ఎద్దేవా చేశారు. 1983లో ఒక సామాన్య లాయర్‌గా ఉన్న జీవన్ రెడ్డికి ఎన్టీఆర్ పిలిచి అవకాశం ఇచ్చి గెలిపించారని, కానీ ఏడాది తిరగకముందే నాదెండ్ల భాస్కర్ రావుతో చేతులు కలిపి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఆయనదని రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. రాజకీయాల్లో విలువలు ముఖ్యమని, ఇలాంటి వెన్నుపోటు రాజకీయాలు జీవన్ రెడ్డి నైజమని రేవంత్ ధ్వజమెత్తారు.రేవంత్ విమర్శలపై జీవన్ రెడ్డి కూడా అదే స్థాయిలో స్పందించారు. ముఖ్యంగా నాదెండ్ల భాస్కర్ రావు ఎపిసోడ్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలకు ఆయన ధీటైన సమాధానం ఇచ్చారు. తనను ఎవరూ మంత్రి పదవి నుంచి తొలగించలేదని, నాదెండ్ల భాస్కర్ రావును ఎన్టీఆర్ తొలగించినప్పుడు నిరసనగా తానే స్వచ్ఛందంగా మంత్రి పదవికి రాజీనామా చేశానని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. ఆ రోజు నాదెండ్ల భాస్కర్ రావుకు కేవలం తాను మాత్రమే కాదు, సాక్షాత్తు ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అంతా మద్దతు ఇచ్చిందని రేవంత్ తెలుసుకోవాలని హితవు పలికారు. తన నిర్ణయం వెనుక వ్యక్తిగత స్వార్థం లేదని, నాడు పార్టీ తీసుకున్న నిర్ణయానికే తాను కట్టుబడి ఉన్నానని రేవంత్ వ్యాఖ్యల్లో సోయి లేదని విమర్శించారు.ఈ వివాదాన్ని గమనిస్తే ఇక్కడ ఇద్దరి వాదనల్లోనూ రాజకీయ ప్రయోజనాలే కనిపిస్తున్నాయి. జీవన్ రెడ్డి వెళ్లిపోవడం వల్ల పార్టీకి నష్టం లేదని కేడర్‌లో ధైర్యం నింపేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. అందుకే జీవన్ రెడ్డిని ఒక అవకాశవాదిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు.మరోవైపు, జీవన్ రెడ్డి మాత్రం పార్టీలో తన ప్రాధాన్యత తగ్గిందని, తన సొంత నియోజకవర్గంలో తనకు తెలియకుండానే నిర్ణయాలు జరుగుతున్నాయన్న అసంతృప్తితోనే బయటకు రావాల్సి వచ్చిందని చెప్పుకొస్తున్నరా?. పాత చరిత్రను రేవంత్ తప్పుగా వాడుతున్నారని ఆయన వాదిస్తున్నారు.కాంగ్రెస్ గొడుగు కింద కలిసి పనిచేసిన ఈ ఇద్దరు నేతలు, ఇప్పుడు పరస్పర ఆరోపణలు చేసుకోవడం కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తోంది. జగిత్యాల రాజకీయాలు ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. జీవన్ రెడ్డి చేరిక బీఆర్ఎస్‌కు ఏ మేరకు బలాన్నిస్తుంది? రేవంత్ రెడ్డి దూకుడు కాంగ్రెస్‌ను ఎలా కాపాడుతుంది? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

# తెలంగాణలో చావు విమర్శలు

హైదరాబాద్, ఏప్రిల్ 22, తెలంగాణ రాజకీయాలంటే ఒకప్పుడు మేధోమథనం, సిద్ధాంత వైరుధ్యం, హుందాతనంతో కూడిన వాదోపవాదాలు. కానీ, దురదృష్టవశాత్తు నేడు ఆ స్థానాన్ని వ్యక్తిగత విద్వేషాలు, జుగుప్సాకరమైన 'చావు' విమర్శలు ఆక్రమిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య సాగుతున్న ఈ తాజా వాగ్వివాదం కేవలం రాజకీయ వైరం మాత్రమే కాదు, ఇది రాష్ట్ర రాజకీయ సంస్కృతి ఏ స్థాయికి దిగజారుతోందో చెప్పే ఒక ప్రమాద సంకేతం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడిచిన కొన్ని నెలలుగా కేసీఆర్‌ను ఉద్దేశించి తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా భూపాలపల్లి సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. "వచ్చే ఎన్నికల్లో నిన్ను జగిత్యాలలో బొందదీసి పాతరేయకపోతే పేరు మార్చుకుంటాను" అని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి స్థానంలో ఉండి, ఒక మాజీ ముఖ్యమంత్రిని, పైగా వయసులో పెద్దవారైన వ్యక్తిని ఉద్దేశించి ఇలాంటి భాష వాడటం ఎంతవరకు సమర్థనీయం?ఇన్నాళ్లు రేవంత్ విమర్శలపై మౌనంగా ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఈసారి తనదైన శైలిలో ఘాటుగా స్పందించారు. "నీవు ఎన్ని జన్మలెత్తినా నేను చావను కొడకా.. మీ అక్రమాల అంతు చూసే వరకు బతికే ఉంటా" అంటూ ఆయన ఇచ్చిన రిప్లై తెలంగాణ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించింది. తన చావును కోరుకునే వారికి, తన ఉనికిని ప్రశ్నించేవారికి ఇది కేసీఆర్ ఇచ్చిన బలమైన సంకేతంగా ఆయన అనుచరులు భావిస్తున్నారు. అయితే, ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఈ పరస్పర దూషణల్లో ప్రజా సమస్యలు ఎక్కడో అట్టడుగుకు వెళ్ళిపోతున్నాయి.తెలంగాణ సమాజం సహజంగానే సంస్కారవంతమైనది. శత్రువునైనా గౌరవించే సంప్రదాయం ఇక్కడిది. రాజకీయం అంటే ప్రజల కోసం చేసే పోరాటం కావాలి కానీ, ఒకరి చావును మరొకరు కాంక్షించే స్థాయికి దిగజారకూడదు. ముఖ్యమంత్రి అనే వ్యక్తి కేవలం ఒక పార్టీకి నాయకుడు మాత్రమే కాదు, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహించే అత్యున్నత పదవిలో ఉన్నవారు. ఆ పదవికి ఒక గౌరవం, హుందాతనం ఉంటాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కేసీఆర్ కర్త, కర్మ, క్రియ. విభేదాలు ఉండవచ్చు, విమర్శలు చేయవచ్చు.. కానీ ఆయన ఉనికినే దెబ్బతీసేలా మాట్లాడటం సామాన్య ప్రజానీకానికి రుచించడం లేదు.రేవంత్ వ్యాఖ్యలను సమర్థించే కాంగ్రెస్ నేతలు, గతంలో కేసీఆర్ కూడా ఇదే స్థాయిలో "బొంద పెడతాం", "నరికి పొలాల్లో వేస్తాం" వంటి వ్యాఖ్యలు చేశారని గుర్తు చేస్తున్నారు. అయితే, నాడు తెలంగాణ ఉద్యమ కాలం. ప్రజల్లో ఆవేశం నింపాల్సిన అవసరం ఉంది. కానీ నేడు మనం ఒక స్వతంత్ర రాష్ట్రంలో ఉన్నాం. ఇప్పుడు కావలసింది కక్షలు కాదు, అభివృద్ధి. ఒక తప్పును మరొక తప్పుతో సమర్థించడం రాజకీయ అపరిపక్వతకే నిదర్శనం. రాజకీయ నాయకులు తమ కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి ఇలాంటి ఘాటైన డైలాగులు పేలుస్తుంటారు. కానీ, ఇవి కేడర్‌లో జోష్ నింపుతాయేమో కానీ, తటస్థ ఓటర్లలో మాత్రం ఏహ్యాభావాన్ని కలిగిస్తాయి. ప్రజాస్వామ్యం అంటే చర్చల వేదిక కావాలి కానీ, శాపనార్థాల వేదిక కాకూడదు.తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కావాల్సింది వివేకం. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు. నాయకులు వాడే భాష, వారు ఇచ్చే గౌరవం భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలి. రేవంత్ రెడ్డి ఇకపైనైనా తన భాషా ప్రయోగాన్ని సమీక్షించుకుంటారని, కేసీఆర్ వంటి సీనియర్ నేతలు చర్చను అభివృద్ధి వైపు మళ్ళిస్తారని తెలంగాణ సమాజం ఆశిస్తోంది. చావు రాజకీయాలు మాని, బతుకు దెరువు రాజకీయాలు చేయడమే నేటి అవసరం.

# గవర్నర్ పైనే రేవంత్ ఆశలన్నీ

హైదరాబాద్, ఏప్రిల్ 22, తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి లోక్‌భవన్ వైపే ఉంది. మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ప్రొఫెసర్ కోదండరాంల ఎమ్మెల్సీ నామినేషన్ల ఫైల్ క్లియరెన్స్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో సీఎం ఆదివారం సమావేశం అయ్యారు.

కానీ క్లారిటీ రాలేదు. దాంతో మరోసారి కేబినెట్ ద్వారా సిఫారసు చేయాలని అనుకుంటున్నారు. తెలంగాణ కేబినెట్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న మహ్మద్ అజారుద్దీన్‌కు ఇప్పుడు సమయం చాలా తక్కువగా ఉంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం, మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరు నెలల్లోపు శాసనసభ లేదా శాసనమండలిలో సభ్యత్వం పొందాల్సి ఉంటుంది. అజహర్ విషయంలో ఆ గడువు ఏప్రిల్ 30, 2026తో ముగియనుంది. అంటే పది రోజులు కూడా గడువు లేదు. ఎమ్మెల్సీగా ఖరారు కాకపోతే, మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది కేవలం అజహర్ వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు, రేవంత్ రెడ్డి ప్రతిష్టకు కూడా ఒక సవాల్‌గా మారింది.ఈ అంశంపై కొంతకాలంగా లోక్‌భవన్‌కు, ప్రభుత్వానికి మధ్య ఉన్న ప్రతిష్ఠంభనను తొలగించేందుకు రేవంత్ రెడ్డి సయోధ్య మార్గాన్ని ఎంచుకున్నారు. గవర్నర్‌తో జరిగిన భేటీలో ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని, అజారుద్దీన్ విషయంలో ఉన్న రాజ్యాంగపరమైన అత్యవసర పరిస్థితిని సీఎం వివరించినట్లు తెలుస్తోంది. గతంలో గవర్నర్ కోటా నామినేషన్లపై కోర్టు కేసులు, సాంకేతిక అడ్డంకులు ఉన్నాయని.. ఇప్పుడు సుప్రీంకోర్టు నుండి కూడా సానుకూల సంకేతాలు ఉన్నాయని గవర్నర్‌కు తెలియజేశారు. రాజ్‌భవన్‌తో ఘర్షణ కంటే చర్చల ద్వారానే పనులు పూర్తి చేసుకోవాలనేది రేవంత్ మార్క్ వ్యూహంగా కనిపిస్తోంది.గతంలో సిఫారసు చేసినప్పుడు ప్రస్తుత గవర్నర్ లేరు. పాత గవర్నర్ ఉన్నప్పుడు కేబినెట్ చేసిన సిఫారసులు కొత్త గవర్నర్ ఆమోదిస్తారో లేదో క్లారిటీ లేదు. అందుకే సీఎం రేవంత్ మళ్లీ కేబినెట్ భేటీ ఏర్పాటు చేసి.. మరోసారి సిఫారసు చేయాలని అనుకుంటున్నారు. అప్పుడు గవర్నర్ నిర్ణయం తీసుకుంటారని అనుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సమయంలో మైనారిటీ నేతగా అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం ద్వారా రేవంత్ రెడ్డి ఒక పెద్ద రాజకీయ సందేశాన్ని ఇచ్చారు. ఇప్పుడు ఆయన పదవిని కాపాడలేకపోతే, అది ప్రభుత్వంపై , ముఖ్యంగా సీఎం నాయకత్వంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. గవర్నర్ క్లియరెన్స్ రాకపోతే ప్లాన్-బి గా అజహర్‌ను మరోసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించడం లేదా హైకోర్టును ఆశ్రయించడం వంటి ఇతర ప్రత్యామ్నాయాలను కూడా ప్రభుత్వం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

అయితే, గవర్నర్ ఈ వారంలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటారని రేవంత్ ధీమాగా ఉన్నారు. ఈ వారం ముగిసేలోపు ఎమ్మెల్సీ స్పష్టత వస్తే రేవంత్ రెడ్డి రాజకీయంగా మరో విజయం సాధించినట్లవుతుంది. ఒకవేళ జాప్యం జరిగితే, ఏప్రిల్ 30 లోపు అజహర్ రాజీనామా చేయాల్సి రావడం ప్రతిపక్షాలకు ఒక బలమైన అస్త్రంగా మారుతుంది. అజహర్ మంత్రి పదవిని కాపాడటం ద్వారా తన పట్టును నిరూపించుకోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డి, గవర్నర్ కోటా ఫైల్ పై సంతకం చేయించడంలో ఎంతవరకు సఫలమవుతారో చూడాలి.

# ఆలయాలకు రక్షణ కరువు...

హైదరాబాద్, ఏప్రిల్ 22, దేవాలయాల్లో దేవుడి సొమ్ముకు రక్షణ కరువవుతోంది. భక్తులు భక్తితో సమర్పించే కానుకలు, ఆభరణాల నిర్వహణలో కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో విలువైన సొత్తు మాయమవుతోంది. చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి బల్కంపేట ఎల్లమ్మ, సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయాల వరకు పలుచోట్ల అవకతవకలు వెలుగుచూశాయి.చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఒక భక్తుడు అందజేసిన 2.30 కిలోల వెండి కిరీటానికి సంబంధించి రశీదు ఇవ్వకపోవడం, దానిని రిపేరు పేరుతో బయటకు పంపి నాలుగేళ్లు దాటినా తిరిగి తీసుకురాకపోవడం చర్చనీయాంశమైంది. దీనిపై దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు విచారణ జరిపి, ఈఓ కె.రామాంజనేయులుపై సస్పెన్షన్ వేటు వేశారు. అలాగే బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో బంగారు, వెండి వస్తువుల నిర్వహణలో లోపాలు, బయోమెట్రిక్ హాజరు పాటించకపోవడం వంటి కారణాలతో ఈఓ శేఖర్, సూపరింటెండెంట్ హైమావతిలను అధికారులు సస్పెండ్ చేశారు.సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో అమ్మవారి ఆభరణాల లెక్కల్లో భారీ తేడాలున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. 2006 నాటి లెక్కల ప్రకారం ఆలయంలో 5 కిలోల 473 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారు ఆభరణాలు ఉండాలి. కానీ 2017లో నాటి ఈఓ స్వాధీనం చేసుకున్న సమయంలో కేవలం 2 కిలోల 132 గ్రాముల 94 మిల్లీగ్రాముల నగలకు సంబంధించిన వివరాలే ఉన్నట్లు సమాచారం. మిగిలిన ఆభరణాల ఆచూకీపై స్పష్టత లేదని ఆలయ పరిరక్షణ సంస్థ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు.చాలాచోట్ల భక్తులు సమర్పించే వెండి, బంగారు కానుకలకు ఆలయ అధికారులు రశీదులు ఇవ్వడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయి. దు?లపల్లికి చెందిన సుజాత అనే భక్తురాలు సంతోషీమాత ఆలయానికి వివిధ సందర్భాల్లో సమర్పించిన 1.25 కేజీల వెండి, 21 గ్రాముల నెక్లెస్, బంగారు ముక్కుపుడకలకు రశీదు అడిగితే అధికారులు దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆలయ ఆభరణాల రక్షణ కోసం దేవాదాయ శాఖ కొన్ని స్పష్టమైన నిబంధనలు విధించింది.భక్తులు సమర్పించే బంగారానికి తూకం వేసిన రశీదు, ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఇవ్వాలి.ప్రతి వస్తువును ఫోటో తీసి, దాని వివరాలను ఈఓ, ఛైర్మన్, అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాలకు పంపాలి.నిత్యం అలంకరించే నగలు అర్చకుల ఆధీనంలో ఉండాలి, మిగిలినవి బ్యాంకు లాకర్లలో భద్రపరచాలి

## పైసలు ల్లేకుండానే పదవులు

## ఉత్సవ విగ్రహాలుగా నామినేటెడ్ నేతలు

హైదరాబాద్, ఏప్రిల్ 22, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెం టనే 37 మందిని చైర్మన్లుగా నామినేటెడ్ పదవుల్లో భర్తీచేసింది. ఆ తర్వాత మరో ఐదారుగు రిని ప్రభుత్వం నియమించింది. ఇంకా భర్తీచేయని నామినేటెడ్ పోస్టులు 30కి పైగానే ఉన్నాయి. అయితే మొదటి విడతలో భర్తీచేసిన వాటిలో కీలకమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ, మహిళా, దివ్యాంగులతో పాటు వివిధ కులాల కార్పోరేషన్లు కూడా ఉన్నాయి.మొదటగా భర్తీచేసిన చైర్మన్ల పదవీ కాలం జూలై రెండోవారంలో ముగుస్తుంది. అయితే వీరి పదవీ కాలంలో ఏ ఒక్కరికి కూడా కార్పోరేషన్ల ద్వారా నిధులు ఇవ్వలేదు. దాంతో కార్పోరేష న్ల ద్వారా సాయం చేయలేని పరిస్థితి నెలకొన్నది. ఆయా కార్పోరేషన్ల చైర్మన్లకు రుణాలు ఇప్పించాలని నిత్యం ఒత్తిడి ఉన్నా.. చైర్మన్లు చేసేదేమిలేక మిన్నకుండిపోతున్నారు.పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు, సమావేశాలకు వెళ్లడం తప్ప.. ప్రభుత్వపరంగా నిరుద్యోగ యువతకు, నమ్ముకున్న కేడర్‌కు న్యాయంచేయలేని పరిస్థితి వారిది. పదవీకాలం ముగియనుండటం తో తమకు మరోసారి అవకాశం కల్పించాలని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. రాష్ట్రంలోని వివిధ కార్పోరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించలేని దుస్థితి నెలకొన్నది. నిధుల లేమితో గతేడాది అట్టహాసంగా ప్రారంభించిన యువ వికాసం పథకం అటకెక్కింది. ఈ పథకం కోసం లక్షలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. అయితే సర్కార్ నిధులు విడుదల చేయకపోడంతో నిరుద్యోగ యువత ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పిషర్మెన్, వికలాంగులతో పాటు వివిధ కులాల ఫెడరేషన్లు, కార్పోరేషన్లలో.. యువతకు ఉమ్మడి రాష్ట్రం లో ప్రతి ఏటా సబ్సిడీ ద్వారా ప్రభుత్వం రుణాలు ఇవ్వడం జరుగుతుండేది. కానీ, రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితి మారి పోయింది. బీఆర్ఎస్ హయాంలో రెండు, మూడేళ్లు నిరుద్యోగ యువతకు రుణాలు ఇచ్చినా.. వాటికి సబ్సిడీని విడుదల చేయలేదు. కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తికావస్తున్నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఆయా కార్పోరేషన్ల ద్వారా రుణాలు ఇవ్వలేదు. ఎన్నికల ముందు ఇప్పుడున్న కార్పోరేషన్లకు అదనంగా కులాలవారీగా కార్పోరేషన్లు ఏర్పాటుచేసి.. ఆయావర్గాల యువతను రుణాలు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేస్తామన్న హామీ నీటి మూటగానే మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ సర్కార్ కార్పోరేషన్ల ద్వారా కొత్త రుణాలు ఇవ్వకపోగా.. గత ప్రభుత్వం హయాంలో ఇ చ్చిన రుణాలకు కనీసం సబ్సిడీ నిధులను కూడా విడుదల చే యడం లేదు. దీంతో గతంలో రుణాలు తీసు కున్న వ్య క్తులు.. తిరిగి బ్యాంకులకు అప్పులు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నది.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా గత ప్ర భుత్వంలో లక్షలాది మంది యువత ఎ క్కువగా వాహనాలు తీసుకొని సొంతంగా నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు.రూ. 1 లక్ష వరకు 80 శాతం, రూ. 2 లక్షల వర కు 70 శాతం, రూ. 3 నుంచి రూ. 10 లక్షల వరకు 60 శాతం వరకు ఇస్తామన్న సబ్సిడీని ప్రభుత్వం ఇప్పటీ వరకు విడుదల చేయకపో వడంతో లబ్దిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గిరిజన కార్పోరేషన్ ద్వారా ఎస్టీ యువత దాదా పు 29 వేల మంది వరకు సబ్సిడీ రుణాల కోసం ఎదురు చూ స్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యాంకుల ద్వారా రు ణాలు తీసుకున్నారు.వీరికి సబ్సి డీ కింద ప్రభుత్వం సుమారుగా రూ. 221 కోట్ల వరకు విడుదల చేయాల్సి ఉంది. ఎస్సీ కార్పోరేషన్ నుంచి కూ డా గత సర్కార్ హయాంలోనే 50 వేల మందికి పైగా పథకాల కింద సబ్సీడీ రుణాలు తీసుకున్నారు. ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ కింద విడుదల చేయాల్సిన రూ. 300 కోట్ల వరకు ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టినట్లు అ ధికారులు పేర్కొంటున్నారు. బీసీ కార్పోరేషన్‌తో పాటు మిగతా కులాల కార్పోరేషన్లలోనూ ఇదే పరిస్థితి.

# హైదరాబాద్‌లో ఘనంగా "దాత్రి దినోత్సవ"




హైదరాబాద్ నగరంలోని కాసుల బ్రహ్మానంద రెడ్డి నేషనల్ పార్క్‌లో ఈ రోజు ఉదయం 8 గంటలకు భూమి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. "లీడ్ ఇండియా ఫౌండేషన్" ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా సాగింది. నగరంలోని ప్రకృతి మధ్యలో నిర్వహించిన ఈ కార్యక్రమం పర్యావరణ ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా "లీడ్ ఇండియా " వ్యవస్థాపకులు డాక్టర్ బి. ఎన్. సుదర్శన్ ఆచార్య ప్రధాన అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, "భూమి మనకు ఇచ్చిన వరాలు అమూల్యమైనవి. వాటిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు భవిష్యత్ తరాలకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయి" అని అన్నారు.




ప్రతి వ్యక్తి తన దైనందిన జీవితంలో చిన్న మార్పులు తీసుకువస్తే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా, లీడ్ ఇండియా అసోసియేషన్ ప్రెసిడెంట్ "విస్తరాకు వేణు" మాట్లాడుతూ, "ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణమే లీడ్ ఇండియా ఫౌండేషన్ ముఖ్య లక్ష్యం. ప్లాస్టిక్ వినియోగం వల్ల నేల, నీరు, గాలి కలుషితమవుతున్నాయి. అందువల్ల ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను అనుసరించాలి" అని పిలుపునిచ్చారు. సమాజంలో సుస్థిరమైన మార్పు కోసం యువత ముందుకు రావాలని ఆయన సూచించారు.నిర్వాహకురాలు డాక్టర్ . సంధ్య రాణి మాట్లాడుతూ, "ప్రత్యామ్నాయ భూగోళాన్ని మనం సృష్టించలేము. అందుకే ఈ భూమిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది. ప్రకృతిని కాపాడితేనే మన జీవితం సురక్షితంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. పర్యావరణంపై అవగాహన పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వందల సంఖ్యలో లీడ్ ఇండియా కార్యకర్తలు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. పాల్గొన్న వారు పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగం, చెట్ల నరికివేత, నీటి వృథా వంటి అంశాలను నిరోధించాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో భాగంగా పర్యావరణ అవగాహన ర్యాలీ, స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. పాల్గొన్న వారు "అవర్ పవర్.. అవర్ ప్లానెట్" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు తెలియజేశారు.

మొత్తంగా, భూమి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. భూమిని కాపాడటం మన అందరి బాధ్యత అనే సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా తెలియజేసింది. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సుస్థిరమైన మార్పుకు దోహదపడతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బైక్ తో టిప్పర్ ను ఢీకొట్టిన వ్యక్తి మృతి



, జన్నారం మంగళవారం రాత్రి జన్నారం మండలం తపాలాపూర్ గ్రామ చెక్ పోస్ట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మందపల్లికి చెందిన బిల్లా మహేందర్ (50) అక్కడికక్కడే మృతి చెందాడు. రోడ్డుపై ఆగి ఉన్న టిప్పర్ ను బైక్ తో వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఎస్సై ఉదయ్ కిరణ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం లక్షెటిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

తూగో జిల్లా.. నల్లజర్ల మండలం అనంతపల్లి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. టోల్ గేట్ సమీపంలో 500 మీటర్ల సూచిక బోర్డు ను కారు ఢీ కొంది. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. మరో వ్యక్తి కి తీవ్రగాయలు అయ్యాయి. అతడి పరిస్థితి విషమంగా వుంది. ఏలూరు వైపు నుంచి రాజమండ్రి వైపు వెళ్తుండగా ఘటన జరిగింది..

# కరీంనగర్లో ఆర్టీసీ బస్సు ప్రమాదం!

## లారీని ఢీకొట్టి ధ్వంసం!

కరీంనగర్లో ఘోర రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. నగరం పరిధిలోని కోతి రాంపూర్ బైపాస్ వద్ద అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు ముందుభాగం పూర్తిగా ధ్వంసమై, పలువురు ప్రయాణికులు గాయాలపాలయ్యారు. ఘటనతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారగా, గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించారు. ఇదిలా ఉండగా, ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో శిక్షణ లేని డ్రైవర్లతో బస్సులు నడిపిస్తోందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమైందని ఆరోపిస్తూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

కర్నూలు కోసిగి మండలం తుమ్మిగనూరు గ్రామానికి చెందిన వారం చిన్న ఉసేని ( 28) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. తన భార్యతో కలిసి మంత్రాలయం మండలం నారాయణపురం గ్రామానికి వెళ్లిన అనంతరం, కొంత పని నిమిత్తం తిరిగి తుమ్మిగనూరు గ్రామానికి వెళ్లిన వారం చిన్న ఉసేని, రాత్రి సమయంలో తిరిగి నారాయణపురం గ్రామానికి తన మోటార్ సైకిల్ పై బయలుదేరినాడు. ఈ క్రమంలో తుమ్మిగనూరు గ్రామం దాటి రాయచూర్ రెడ్డి పొలం సమీపంలో వెళ్తుండగా, హఠాత్తుగా ఒక కుక్క రోడ్డు మీదకు రావడంతో దానిని తప్పించబోయి మోటార్ సైకిల్‌పై అదుపు కోల్పోయి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఆదోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు ప్రకటించారు. మృతుడి భార్య వారం లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోసిగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణ చేపట్టి నట్లు ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు.

# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

వరంగల్ మట్టెవాడ పరిధిలో నివాసం ఉంటూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మహిళా పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న సంగీత(33) ఆత్మహత్య చేసుకుంది. సోమవారం సీఎం బందోబస్తు విధులు ముగించుకుని మంగళవారం మట్టెవాడలోని నివాసానికి చేరుకుని ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పని చేసే చోట శ్రీధర్ అనే కానిస్టేబుల్ వేధింపులే ఆత్మహత్యకు కారణమని సూసైడ్ లెటర్ రాసింద. మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిచికారీ భారం.. సౌర యంత్రాలే పరిష్కారం...

## రైతు భుజాలపై కిలోల బరువు ఇంకెన్నాళ్లు...?

## సాంకేతిక పరిష్కారాలపై దృష్టి సారించాలి..?

మన దేశంలో వివిధ పంటల సంరక్షణలో అత్యంత కీలకమైన పురుగు మందుల పిచికారీ ప్రక్రియ రైతులకు ఇప్పటికీ శ్రమతో కూడుకున్నప్రహసనంగా మిగిలిపోయింది. వీపు వెనుక మోసే నాప్‌సాక్ స్ప్రేయర్ ల ద్వారా పురుగు మందులను పిచికారి చేయడానికి రైతులు గంటల తరబడి ఎండలో కష్టపడే దృశ్యాలు గ్రామీణ భారతంలో ఇప్పటికీ సర్వ సాధారణంగా కనిపిస్తుంది. రోజుకు 5?6 గంటలకంటే ఎక్కువ పని చేయలేని వీపు వెనుక మోసే ఈ పరికరాలు రైతు శక్తిని దోచేస్తున్నాయి. ఇంధన ఆధారిత స్ప్రేయర్లు ఒకవైపు ఖర్చుతో పాటు మరోవైపు అవి అన్ని చోట్లా అందుబాటులో ఉండకపోవడమే గాక, వాటిని రిపేరు చేయించడంలోనూ రైతులు సమస్యలను ఎదుర్కొనే పరిస్థితులు నిత్య కృత్యమే. ఈ పరిస్థితులకు స్వస్తి పలికి మనదేశ రైతుల భుజాలపై మోస్తున్న పిచికారి పంపుసెట్ల భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రత్యామ్నాయ.. డ్రోన్ స్ప్రేయర్‌లు.. కానీ ఖర్చు అధికం...ఇప్పటికే పంటలను పాడు చేసే పురుగులు, కీడల నుండి కాపాడేందుకుగాను పురుగు మందులను చల్లేందుకుగాను అత్యాధునిక సాంకేతికతతో కూడిన డ్రోన్ ఆధారిత స్ప్రేయర్‌లు అందుబాటులోకి వచ్చాయి. కానీ ఈ విధానం అధిక ఖర్చుతో కూడుకుని ఉండడంతో ఎక్కువ మంది రైతులు వాటిని వినియోగించుకోలేని పరిస్థితులున్నాయి. మన దేశంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నది చిన్న, సన్నకారు రైతులే కావడం వల్ల ఎక్కువ ఖర్చుతో కూడుకున్న డ్రోన్ ఆధారిత పిచికారి విధానాన్ని పాటించే రైతుల సంఖ్య చాలా తక్కువే. అందువల్ల అత్యధిక సంఖ్యలో ఉన్నటువంటి చిన్న, సన్నకారు రైతులకు సైతం అందుబాటులో ఉండే పిచికారి విధానాలను ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందుకోసం సహజ ఇంధన వనరుగా సౌర శక్తిని వినియోగించుకునే యంత్రాలను ఆవిష్కరించాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, సౌర శక్తిని ప్రత్యామ్నాయ సహజ ఇంధనంగా వినియోగించుకుని రైతులు సులువైన విధంగా పంటలకు చీడ, కీడలు రాకుండేందుకుగాను నూతన పిచికారి విధానాలు అలవరచుకుంటే ఎంతో మేలు కరంగా ఉంటుంది. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారంగా పాత పిచికారి విధానానికి స్వస్థి పలికే విధంగా, తక్కువ ఖర్చు, తక్కువ శ్రమతో కూడినవిగా ఉండే నూతన ఆవిష్కరణలు అవసరం ఉంది. తక్కువ వ్యయంతోనే తయారు చేయగలిగే అవకాశం ఉన్న సౌర శక్తితో పనిచేసే స్ప్రేయర్ వాహనాలను అందిస్తే రైతులకు ఎంతో మేలుకరంగా ఉంటుంది.సోలార్ స్ప్రేయర్..ఇటీవల సౌర శక్తితో పనిచేసే స్ప్రేయర్ వాహనం గురించి ఒక అధ్యయనంలో రైతుకు ఒక కొత్త మార్గాన్ని చూపుతున్నట్లు గమనించాను. ఈ వాహనం సూర్యకాంతిని విద్యుత్తుగా మార్చే సోలార్ ప్యానెల్లు పిచికారీకి అవసరమైన శక్తిని అందించడమే కాకుండా, రైతుకు నీడను కూడా ఇచ్చే విధంగా రూపొందించినట్లు గమనించాను. ఐదు నాజిల్స్‌తో కూడిన ఈ స్ప్రేయర్ వ్యవస్థ పంటలపై సమానంగా మందులు చల్లుతుందని పరిశీలకులు తమ అధ్యయనంలో అంచనా వేశారు. ఈ స్ప్రేయర్ ద్వారా రసాయనాల వినియోగంలో వృథా తగ్గడమే గాక పంటల ఆరోగ్యం మెరుగుపడే అవకాశాలుంటాయి. సదరు అధ్యయనంలో ఒకే ట్యాంక్‌తో సుమారు 315 చదరపు మీటర్ల విస్తీర్ణాన్ని కవర్ చేయగలగడమే గాక ఒక ఎకరాన్ని 90 నిమిషాల్లో పిచికారీ పూర్తి చేయగలిగిన సామర్థ్యం ఈ యంత్రానికి ఉంటుందని ఒక పరిశోధక జర్నల్‌లో పరిశీలకులు స్పష్టం చేశారు. అంతేగాక ఈ యంత్రం తయారీకి అయ్యే ఖర్చు కూడా భారీగా ఉండబోదని, 25 వేల రూపాయలకు మించకుండా యంత్రాన్ని తయారు చేయవచ్చని పేర్కొన్నారు. సౌర స్ప్రేయర్ వాహనం కేవలం ఒక పరికరం కాదు. ఇది రైతు శ్రమను తగ్గించే సాధనం. ఇది పర్యావరణానికి మేలు చేసే మార్గం. ఇది వ్యవసాయాన్ని స్థిరంగా మార్చే ఒక అవకాశం. రైతు శ్రమ తగ్గించడానికి ఇలాంటి పరికరాలను ప్రభుత్వం ప్రోత్సహించాలి. తక్కువ ఖర్చుతో లభించే సాంకేతికత రైతు చేతికి చేరాలి. పర్యావరణ హిత పరిష్కారాలపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం చొరవ కీలకం.. సబ్సిడీలతో మరింత ప్రోత్సాహం...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరుత్పాదక శక్తిపై పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాయి. కానీ క్షేత్ర స్థాయిలో ఇలాంటి ఉపయోగకరమైన పరికరాలు విస్తారంగా సన్నకారు రైతులకు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉంది. ఇలాంటి వాటికి సబ్సిడీలు, ప్రత్యేక ప్రోత్సాహకాలను ఇవ్వడం ద్వారా ప్రభుత్వాలు వినూత్న ఆవిష్కరణలకు ఊతం అందించాలి. అవగాహన కార్యక్రమాలు రైతులందరికీ చేరే విధంగా ప్రణాళికలు ఉండాలి. వ్యవసాయ యాంత్రీకరణ అంటే కేవలం పెద్ద యంత్రాలకే పరిమితం కాకూడదు. తక్కువ ఖర్చులో ఎక్కువ ప్రయోజనం చేకూర్చే విధమైన నూతన ఆవిష్కరణలు వ్యవసాయాన్ని స్థిరంగా మార్చడానికి ఊతమందిస్తాయి. రైతు శ్రమ తగ్గించడానికి ఇలాంటి పరికరాలను ప్రభుత్వం ప్రోత్సహించాలి. తక్కువ ఖర్చుతో లభించే సాంకేతికత రైతు చేతికి చేరాలి. పర్యావరణ హిత పరిష్కారాలపై చర్యలు తీసుకోవాలి. పాత పద్ధతుల భారాన్ని మోస్తూ రైతు ఇంకా ఎంతకాలం ముందుకు సాగాలి? మార్పు అవసరం అనిపిస్తున్నప్పుడే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.బాక్స్ ఐటం..సౌర శక్తి ఉంది.. సాంకేతికత ఉంది.. అవసరమూ ఉంది... ఇక సంకల్పం మాత్రమే మిగిలింది. రైతు కష్టానికి గౌరవం ఇవ్వాలంటే మార్పు ప్రారంభం కావాలి. ప్రభుత్వం చొరవ తీసుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూర్చే విధమైన సౌర యంత్రాలను అందించడం ద్వారా రైతులకు మరింత మేలు చేయాలి.

ఉదయ్ కుమార్. జి
సీనియర్ జర్నలిస్టు

# ఇరాన్ తో కాల్పుల విరమణ ఒప్పందం గడువు

## పొడిగించుతున్నాం ట్రంప్



న్యూఢిల్లీ ఇరాన్ తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. × పాకిస్థాన్ అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయన తెలిపారు. ఇరాన్ పాలకులు ఏకీకృత ప్రతిపాదనతో చర్చలకు వచ్చే వరకు కాల్పుల విరమణ అమల్లో ఉంటుందని సామాజిక మాధ్యమాల్లో డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. అయితే ఇరాన్ పోర్టుల దిగ్బంధనం మాత్రం కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఇస్లామాబాద్ వేదికగా జరగాల్సిన మలివిడత చర్చలకు రాబోమని ఇరాన్ తెగేసి చెప్పడంతో.. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలోని బృందం పాకిస్థాన్ పర్యటన వాయిదా పడింది.

# శ్రీశైలం ఘాట్‌లో అదుపు తప్పిన బస్సులు..

## తప్పిన పెను ప్రమాదం

## లోయలోకి దూసుకెళ్లి బస్సు బోల్తా.. ,ప్రయాణికులకు గాయాలు

## రెయిలింగ్‌ను ఢీకొట్టి నిలిచిన మరో బస్సు



దోర్నాల....మార్కాపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీశైలం నుంచిదోర్నాల వైపు వస్తోంది. ఘాట్‌రోడ్డులో ఎదురొచ్చిన వాహనాలకు సైడిచ్చే క్రమంలో రోడ్డు మార్జిన్ దిగిం ది. అప్పటికే అక్కడ వర్షపు జల్లులుపడుతుండటంతోపాటు వేగం కారణంగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఇనుప రిటైనింగ్ వాల్‌ను దాటి లోయలోకి దూసుకెళ్లింది. అందులో ఉన్న 30మంది భయాందోళనతో కేకలు వేశారు. అయితే, ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద చెట్లు ఉండడంతో వాటిని ఢీకొట్టి బస్సు నిలిచిపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అదే సమయంలో ఆ బస్సు వెనుకవస్తున్న ఇంద్ర బస్సు కూడా వేగం అదుపు కాక రోడ్డు పక్కన ఉన్న రక్షణ ఇనుప కమ్మీలను ఢీకొట్టి నిలిచిపోయింది. అందులో ఉన్న 12 మంది భయాందోళనకు గురయ్యారు.

## మృతుడి కుటుంబానికి ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన పిచకుంట్ల అంజయ్య అనారోగ్యంతో బాధపడుతు మంగళవారం రాత్రి మృతి చెందదుఅట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డిఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. అంజయ్య అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు పంపగా స్థానిక మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మనిలా లిసురేశ్ కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్ మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు..ప్రోగ్రామ్ లో వార్డు సభ్యుడు సామెల్,సంగయ్య,అంజయ్య, అశోక్, కృష్ణ, గౌరయ్య,రవి, సురేష్, భాస్కర్, బాగయ్య, హరీష్, గంగారాం,శేఖర్, అనంతయ్య, హైమద్, యధగిరి, గ్రామస్తులు తధితరులు పాల్గొన్నారు..

## జిల్లా కోర్ట్ ప్రాంతంలో యూటర్న్ ఏర్పాటు ట్రాఫిక్ సమస్య తగ్గించే ఆలోచనలో రవాణా శాఖ

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 22 ములుగు** జిల్లా కేంద్రంలో గల కోర్ట్ ప్రాంతంలో నిత్యం ప్రజల రద్దీ ఎక్కువగా ఉండడం కోర్ట్ అవసరంల కోసం వాహనాల మీద వచ్చే వారి సంఖ్య కూడా ఉండడంతో ఆ ప్రాంతంలో కొంత ట్రాఫిక్ జామ్ ఎక్కువ కావడం జరుగుతుంది అంతేకాకుండా కోర్టుకు వచ్చేవారు కోర్టు దగ్గర డివైడర్ లేకపోవడంతో వాహనదారులు రాంగ్ రూట్లో రావడం జరుగుతుంది గమనించిన ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగాడి శ్రీనివాస్ జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా ప్రాంతంలో డివైడర్ కు యూటర్న్ ఏర్పాటు చేయడం కొరకు రోడ్ సేఫ్టీ లో భాగంగా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ప్రతిపాదించడం జరిగింది. ఈ ప్రతిపాదనలో జిల్లా రోడ్డు శక్తి ఉమ్మడి తనిఖీ శాఖలు ఆర్ అండ్ బి నేషనల్ హైవే పోలీస్ డిపార్ట్మెంట్ మరియు మున్సిపల్ శాఖలో పాల్గొనడం జరిగింది



## నర్సాపూర్ చెరువు ఆయకట్టు సందర్శించిన ఆవుల రాజిరెడ్డి





**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :నర్సాపూర్ రాయరావు చెరువు నుంచి పంట పొలాలకు వెళ్లే నీటి ప్రవాహంలో కొన్నిచోట్ల సరైన కల్వట్లు లేక రైతులుఇబ్బందులుఎదుర్కొంటున్న విషయం, తెలుసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,నేడుఆప్రాంతాన్నిప్రత్యక్షంగా సందర్శించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన,సమస్యను త్వరితగతిన,పరిష్కరించేందుకు, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు, రైతులకుఎటువంటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా సక్రమంగా జరిగేలా కల్వట్ల నిర్మాణ పనులను వీలైనంత, త్వరగాప్రారంభిస్తామని, హామీ ఇచ్చారు,అనంతరం నర్సాపూర్ పట్టణంలో నూతనంగా ఎంపికైన 70 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు, ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి మరియు ఆవుల రాజిరెడ్డి కి,కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా
## ఎక్సైజ్ ఆఫీసులో వాహనాల వేలం

**ములుగు జిల్లా ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 22 ములుగు** ములుగు ఆవరణలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ములుగు పరిధిలో వేరువేరు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఉన్నది ఉన్నట్లుగా వేలం వేయబడును ఇట్టి వాహనాల వేలంలో పాల్గొనేవారు ధరావత్తుగా 50% అప్సెట్ ప్రైస్ చెల్లించి వేలంలో పాల్గొనవలెను. వేలంలో వాహనం పొందిన వారు అదే రోజు మిగిలిన మొత్తము చెల్లించి వాహనము తీసుకుని వలెను. స్క్రాప్ వెహికల్స్ ను కట్ చేసి మాత్రమే తీసుకెళ్లవలెను. వేలంలో వాహన పొందిన వారు తగిన జీఎస్టీను చెల్లించవలసి ఉంటుంది.

ఇట్టి వాహనాల వేలం ను 23.04.2026 న మధ్యాహ్నం 12.30 గంటలకు జిల్లా ప్రొఫెషన్ ఎక్సైజ్ అధికారి భూపాలపల్లి జిల్లా గారి సమక్షంలో జరుపబడును

## నీటి బోర్లు మరమ్మతులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 22 ఏటూరు నాగారం**వేసవి కాలంలో గ్రామ ప్రజలకు అండగా సర్పంచ్ ముళ్ళకట్ట పంచాయతీ పరిధిలో రాంపూర్ గ్రామం లో త్రాగు నీటి మోటార్ చెడిపోగా విషయం తెలుసుకున్న సర్పంచ్ వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి ఇబ్బంది ఉండకూడదని వెంటనే మోటార్ ను రిపేర్ చేపించి రాంపూర్ గ్రామ ప్రజలకు దాహార్తిని తీర్చిన ముళ్ళకట్ట సర్పంచ్ ఈసం జనార్ధన్ దీనితో ముళ్ళ కట్ట గ్రామ ప్రజలు సర్పంచ్ కు అభినందనలు తెలియజేశారు

## నందిగామ మున్సిపల్ ఆఫీస్ లో ఏసీబీ అధికారుల విచారణ

నందిగామ మునిసిపల్ కార్యాయంలో గతంలో జరిగిన అవినీతి ఆరోపణల పై విచారణ నిమిత్తం ఏసీబీ ఆధికారులు వచ్చారు. అక్రమ గ్రావెల్ పై వచ్చిన అవినీతి ఆరోపణలపై, నిధుల దుర్వినియోగంపై విచారించారు. గతంలో విధులు నిర్వహించిన ఇద్దరు మున్సిపల్ అధికారులు, ఇద్దరు కౌన్సిలర్ లు, మరో ఎనిమిది మంది మున్సిపల్ సిబ్బందిని విచారించారు. ఏసీబీ పోలీస్ ఇన్స్పెక్టర్ జి.వి.వి. సత్యనారాయణ, మున్సిపల్ ఆర్.డి.యమ్.ఏ నాగ నరసింహారావు అధ్వర్యంలో అధికారులు విచారణ చేసారు.

## అకాల వర్షం బీభత్సం.. రైతన్నకు కన్నీరే మిగిలింది



**ములుగు జిల్లా ప్రజా బలం ప్రతినిధి ఏప్రిల్ 22 ఏటూరు నాగారం.** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని చిన్న బోయినపల్లి వద్ద కొనుగోలు కేంద్రం వద్ద అమ్మడానికి ఆరబెట్టిన వడ్లు

ఈరోజు కురిసిన అకాల వడగండ్ల వానతో రైతులకు తీవ్ర నష్టం

కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట చేలు నేలపాలై దెబ్బతిన్నాయి

వడగండ్ల దెబ్బకు వరి గింజలన్నీ రాలి నేలరాలిన వైనం

కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ కాకపోవడంతో రైతుల ఆవేదన

చేతికొచ్చిన పంట నాశనం, మార్కెట్ లేక అమ్ముకోలేని దుస్థితి.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతుల వేడుకోలు..

## గాలి బీభత్సంతో విరిగిపడ్డ భారీ వృక్షాలు దీనితో రెండు గంటలు రాకపోకలు అంతరాయం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 22 మంగపేట** ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈరోజు సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ఈదురుగాలికి రోడ్డు ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలు విరిగి రోడ్డుపై పడడంతో కరెంటు స్తంభాలు విరిగిపోయి వైర్లతో పాటు రోడ్డుపై పడి ప్రయాణికులకు రాకపోకలకు అంతరాయం కలిగింది మంగపేట నుండి కమలాపురం మార్గమధ్యలో గాలి బీభత్సంతో చెట్లు విరిగి కరెంట్ స్తంభాలపై పడడంతో చెట్లతో సహా కరెంటు స్తంభాలు కూడా విరిగి రోడ్డుపై పడ్డాయి దీనితో బాటసారి లు కరెంట్ ఆఫీస్ ఫోన్ చేసి సమాచారం అందించడంతో కరెంటు నిలిపివేసి రవాణా మార్గానికి చెట్లను కరెంటు స్తంభాల తొలగిస్తున్న అధికారులు

## కాలనీ అధ్యక్షుడు ఆత్మహత్య

ఎల్బీనగర్ హయత్ నగర్ లక్ష్మీ ప్రియ కాలనీలో అదే కాలనీ అధ్యక్షుడు మధు ఆత్మహత్య చేసుకున్నాడు. ఓ చెక్ బౌన్స్ కేసులో పోలీసులు బోడ యాదగిరి అనే వ్యక్తి వేధించడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్ నోట్ రాసాడు. బెయిల్ వచ్చిందని చెప్పిన నకిరేకల్ లో ఓ ఫంక్షన్ నుండి పోలీసులు తీసుకొని రావడం తో ఆత్మహత్య చేసుకున్నాడు. తన చావుకు కారణం బోడ యాదగిరి ఆయన తమ్ముడు రమణ పోలీసులే కారణమని సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు. మృతుడి బంధువులు, స్థానికులు, యాదగిరి ఇంటి ముందు మృతదేహం వేసి ఆందోళన చేసారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా యాదగిరి ఇంటికి చేరుకొని ధర్నా చేపట్టారు. మధు సూసైడ్ లెటర్ లో మరో ఇద్దరు పేర్లు కూడా రాసి ఆత్మహత్య చేసుకున్నాడు.



## ఉమెన్స్ పోలీస్ స్టేషన్లో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహిళా సీఐ, మహిళా ఎస్ఐ




వికారాబాద్ ఉమెన్స్ పోలీస్ స్టేషన్లో కుటుంబ గొడవల నేపథ్యంలో ఇర్షాద్ అనే వ్యక్తిపై, ఆయన కుటుంబ సభ్యులపై 498ఏ కింద కేసు నమోదు చేసి, స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి సీఐ, ఎస్ఐ అధికారిణులు లంచం డిమాండ్ చేసారు. ఇర్షాద్ కుటుంబసభ్యులకు ఆరుగురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ.60,000 లంచం మహిళా పోలీస్ అధికారులు డిమాండ్ చేసారు. రూ.40,000 లంచం ఇవ్వడానికి ఒప్పందం జరిగి, రూ.20,000 సీఐకి, ఎస్ఐకి బాధితుడు ఇచ్చాడు. మిగతా రూ.20,000 విషయంలో బాధితుడు ఇర్షాద్ సమాచారం ఇవ్వడంతో సీఐ సరోజ, ఎస్ఐ రాణితో సహా మరో ముగ్గురిని అధికారులు ఆధారాలతో పట్టుకున్నారు.

## తెరుచుకున్న కేదార్నాథ్ ఆలయం

చార్ ధామ్ యాత్రలో కీలక ఘట్టం ప్రారంభమైంది. హిమాలయాల ఒడిలో కొలువైన పుణ్యక్షేత్రం కేదార్నాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల పుష్పాలతో అలంకరించారు. అటు గడ్డకట్టే చలిని సైతం లెక్కచేయకుండా వేలాది భక్తులు శివయ్య ను దర్శించుకోవడానికి తరలివచ్చారు.

## జగ్గయ్యపేట లో మున్సిపల్ ఆర్డీ పర్యటన

జగ్గయ్యపేట యన్.టి.ఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో మున్సిపల్ ఆర్.డి నాగ నరసింహారావు పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్ర కాల్వ కట్టపై పారిశుద్ధ్యం,మురుగు, ప్లాస్టిక్ కవర్లతో నిండిపోవడం చూసి విస్మయాని ఆయన వ్యక్తం చేసారు. ఆర్.డి ఒక్క పక్క తనిఖీలు చేస్తుండగా జేసీబీతో మరో పక్క మున్సిపల్ అధికారులు పూడిక తీయిస్తున్నారు. దీనితో మున్సిపల్ కమిషనర్,డిఇఇ పై ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు.

# 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా GHMC లో బెగ్గర్స్ రిహాబిలిటేషన్ కార్యక్రమం













**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, ఏప్రిల్ 22: 99 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా బుధవారం GHMC పరిధిలోని 30 సర్కిళ్లలో బెగ్గర్స్ రిహాబిలిటేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ప్రధాన చౌరస్తాలు, దేవాలయ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టబడింది.

ఈ డ్రైవ్‌లో పీఓలు, సీఓలు, ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు, ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ బృందాలు, శానిటేషన్ సిబ్బంది, ఎన్జీఓలు, ఇతర సంబంధిత విభాగాల సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం నాంపల్లి రైల్వే స్టేషన్, కాచిగూడ రైల్వే స్టేషన్, కేబీఆర్ పార్క్, అంబర్‌పేట్ చౌరస్తా, అమీర్‌పేట్ చౌరస్తా, బల్కంపేట్ టెంపుల్ పరిసరాలు, నానల్‌నగర్ చౌరస్తా, ఆరాంఘర్ చౌరస్తా ల్లో ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 107 మంది యాచకులను గుర్తించగా, అందులో 37 మందిని చౌటుప్పల్ సమీపంలోని అమ్మా-నాన్న అనాథాశ్రమానికి తరలించగా, అక్కడ వారికి అవసరమైన వైద్య పరీక్షలు మరియు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు.

మరో 40 మందిని GHMC పరిధిలోని వివిధ షెల్టర్ హోమ్స్‌లో ఎన్జీఓల సహకారంతో చేర్పించారు. మిగతా వారిని కౌన్సిలింగ్ చేసి వారి స్వస్థలాలకు పంపించడం జరిగింది.

ఈ కార్యక్రమం ద్వారా నిరాశ్రయుల పునరావాసం, యాచకత్వ నిర్మూలన దిశగా ముఖ్యమైన చర్యలు చేపట్టబడినట్లు అధికారులు తెలిపారు. +నవీజ పరిధిలో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించబడతాయని పేర్కొన్నారు.

## జేఎన్‌టీయూహెచ్‌లో భద్రతా లోపాలపై తీవ్ర ఆందోళన..

### సందీప్ గౌడ్



**కూకట్పల్లి (ప్రజాబలం) ఏప్రిల్ 22:** జవహర్లల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ( జేఎన్టీయూహెచ్ ) లో భద్రతా వ్యవస్థపై గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న అనేక అనుమానాస్పద అంశాలు భద్రతా లోపాలపై ఈ క్రింది అంశాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాము.

2015 సంవత్సరంలో, అప్పటి ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ శైలజా రామయ్యర్ హయాంలో కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థను జేఎన్‌టీయూహెచ్‌లో భద్రతా సేవల కోసం నియమించారు. అయితే సాధారణంగా ఇలాంటి ఒప్పందాలు ప్రతి సంవత్సరం కి ఒకసారి లేదా కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారైనా రీన్యువల్ చేయాల్సి ఉంటుంది.

2015 నుండి ఇప్పటివరకు కేవలం 2019 సంవత్సరంలో మాత్రమే ఈ సెక్యూరిటీ కాంట్రాక్ట్ రీన్యువల్ జరిగినట్లు తెలుస్తోంది. ప్రతి సంవత్సరం రీన్యువల్ ఎందుకు జరగలేదు అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. గత 11 సంవత్సరాలుగా ఒక్కసారి కూడా కొత్త టెండర్ వేయకుండా అదే సెక్యూరిటీ ఏజెన్సీని కొనసాగించడం పారదర్శకతపై అనుమానాలు కలిగిస్తోంది. సుమారు 200 మందికి పైగా సెక్యూరిటీ సిబ్బంది శ్రీ కార్తికేయ సెక్యూరిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో పనిచేస్తున్నారు. కానీ వీరి పని విధానం, నియమ నిబంధనలు, పర్యవేక్షణ వ్యవస్థలపై స్పష్టత లేదు. కార్తికేయ సెక్యూరిటీ సంస్థ మేనేజర్/ఓనర్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీలో జరిగే అక్రమ కార్యకలాపాలు, రాత్రి సమయంలో జరిగే గొడవలు, నాన్-బోర్డర్స్ పాసౌట్ విద్యార్థులు ఐడి కార్డులు లేకుండా క్యాంపస్‌లోకి రావడం వంటి అంశాలకు బాధ్యత వహించాలి. వీరబాబు అనే సెక్యూరిటీ సూపర్‌వైజర్ / అసిస్టెంట్ మేనేజర్ ఈ కార్యకలాపాలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాబట్టి ఆయనే కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. కొన్ని విద్యార్థి నాయకులను మేనేజ్ చేస్తూ, ప్రతి నెలా లక్షల రూపాయలు సెక్యూరిటీ ఏజెన్సీ చెల్లిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని ద్వారా వారికి నచ్చిన వారిని ఎప్పుడైనా క్యాంపస్‌లోకి అనుమతించడం జరుగుతోంది. అలాగే క్యాంపస్‌లో ఎవరు వస్తున్నారు, ఎవరు వెళ్తున్నారు అన్న సమాచారాన్ని కూడా పంచుతున్నట్లు సమాచారం. నాన్-బోర్డర్స్ క్యాంపస్‌లోకి వచ్చి మద్యం సేవించడం, విద్యార్థుల మధ్య గొడవలు పెట్టడం, విద్యార్థులను కొట్టడం వంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఇది యూనివర్సిటీ ప్రతిష్టకు భంగం కలిగిస్తోంది. ఇంత పెద్ద టెక్నాలజికల్ యూనివర్సిటీలో మెయిన్ గేట్ వద్ద సరైన సెక్యూరిటీ మెషిన్లు, బ్యాగ్ స్కానింగ్ మెషిన్లు లేకపోవడం పెద్ద లోపం. రాత్రి సమయంలో వచ్చే వారి బ్యాగులను చెక్ చేయడం లేదు. స్కానింగ్ మెషిన్ ఉంటే కొన్ని సెకన్లలోనే చెకింగ్ పూర్తవుతుంది. క్యాంపస్‌లోకి మద్యం బాటిళ్లు రావడానికి ఇదే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఇటీవల ఒక వారం క్రితం జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీకి బాంబ్ థ్రెట్ రావడం వేలాది మంది విద్యార్థుల్లో తీవ్ర భయాందోళనలు కలిగించింది. ఇది యూనివర్సిటీలో భద్రతా లోపాలు ఉన్నాయని స్పష్టంగా సూచిస్తుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన భద్రతా చర్యలు తీసుకోవాలి. ఇలాంటి పరిస్థితుల్లో యూనివర్సిటీ భద్రతను పటిష్టం చేయడానికి వెంటనే కొత్త టెండర్ ప్రక్రియ చేపట్టాలి, భద్రతా సిబ్బందిపై కఠిన పర్యవేక్షణ ఉండాలి, ఆధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయాలి అన్ని అక్రమ కార్యకలాపాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలి.

డిమాండ్లు:

శ్రీ కార్తికేయ సెక్యూరిటీపై పూర్తి స్థాయి విచారణ

కొత్త టెండర్ ప్రక్రియ చేపట్టడం

క్యాంపస్‌లో ఆధునిక భద్రతా పరికరాల ఏర్పాటు

రాత్రి భద్రతా చర్యలు పెంపు అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు ఈ అంశాలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## ప్రాథమికోన్నత పాఠశాల -పిల్లిగుండ్లలో ఘనంగా స్నాతకోత్సవం




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం, ఎం పి యు పి ఎస్ పిలుగుండ్ల పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఘనంగా కాన్వోకేషన్ డే కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ మర్పల్లి మండల విద్యాధికారి అశోక్ ,మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో జరగడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పెంపొందించాలని, ఉపాధ్యాయులు అకుశీటిత దీక్షతో, మనస్ఫూర్తిగా విద్యాబోధన చేస్తేనే అద్భుతమైన ఫలితాలు వస్తాయని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సమర్థ్యల పెంపొందించటంలో రాజి పడే ప్రసక్తే లేదని తెలిపారు.




ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో అరుదుగా జరుగు తాయని, మన మండలం లో జరగటం సంతోషకరమని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిల్లిగుండ్ల సర్పంచ్ పద్మ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చూడటం ఇదే మొదటి సారి అని,మా ఊరికి ఇలాంటి ఉపాధ్యాయ బృందం రావడం సంతోషకరమని,మా తరఫునుంచి ఉపాధ్యాయులందరికీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని,ఈ ఉపాధ్యాయులు వచ్చినప్పటి నుంచి విద్యార్థులు బాగా చదువుతున్నారని ప్రసంశించారు. తల్లిదండ్రులను అడిగి ఈ విషయాలన్నీ తెలుసుకున్నానని తెలిపారు. అదేవిధంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఎండి మోసిన్ గారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధి గురించి ఉపాధ్యాయ బృందమంతా తీవ్రంగా కష్టపడుతున్నామని అన్నారు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య పెరగడం సంతోషకరమన్నారు. విద్యార్థుల యొక్క బాధ్యత పూర్తిగా తాము వహిస్తామని దయచేసి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఎవరూ కూడా విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపవద్దని విజ్ఞప్తి చేశారు. పాఠశాల అభివృద్ధి కి తొడ్పడుతున్న అందరికి పేరు పేరు న ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మాజీ ఎంపిటిసి సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ పాఠశాలకు అవసరమయ్యే ఏ సహాయమైనా చేయుటకు ఎల్లవేళలా నేను ముందుంటానని తెలియజేశారు. హెడ్మాస్టర్ చేసిన విజ్ఞప్తికి సభాముఖంగా అతి తొందరలోనే పిల్లిగుండ్ల పాఠశాలకు రెండు అదనపు గదులు నిర్మిస్తానని హామీ ఇచ్చారు,ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మంచిగా చదివు చెప్పే ఉపాధ్యాయ బృందం ఉంటే, ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేస్తే మేము ఖచ్చితంగా మా పిల్లల్ని ప్రభుత్వ బడికే పంపిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సఫియా బేగం, సి ఆర్ పి మల్లేశం, ఊధ్యాయులు సుందర్, సుప్రియ,అనూష మరియు ఉప సర్పంచ్ మల్లేశం, వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు అవార్డులతో పాటు షీల్డ్ మరియు సర్టిఫికెట్లు అందజేశారు. పిల్లలకు స్వీట్లు పంచి జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగిశీచారు.

## బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమం విద్యార్థులకు అవగాహన సదస్సు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 22 ములుగు** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోషల్ హెల్పర్ రెసిడెన్షియల్ పాఠశాల ములుగు నందు బాల్య వివాహాల నిరోధంపై అవగాహన ఏర్పాటు చేసిన అధికారులు

సాంఘిక సంక్షేమ నివాస పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకు బాల్య వివాహం బతుకు భారం అనే నినాదంతో బాలికల లో అవగాహన పెంచడం జరిగింది

ప్రభుత్వం నిర్దేశించిన 7 8 9 తరగతుల విద్యార్థులకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు గ్రామస్థాయి నుంచి బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 1098 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు సమాచారం అందించిన వారు వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తద్వారా బాల్యవివాహాలను సమర్థవంతంగా అరికట్టవచ్చునని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వారి హక్కులు చట్టాల పట్ల అవగాహన కల్పించడంలో పాటు వేసవికాలంలో వారు తీసుకువచ్చిన జాగ్రత్తల గురించి కూడా విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డిడబ్ల్యూ ప్రేమలత జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది కృష్ణవేణి సంధ్య కౌన్సిలర్ మరియు సుమన్ సోషల్ వర్కర్ నరేష్ కోఆర్డినేటర్ సోషల్ హెల్పర్ రెసిడెన్స్ పార్సెల్ టీచర్లు పాల్గొన్నారు

## జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లి,, ములుగు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 22 ములుగు** తెలంగాణా రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల సహకార అభివృద్ధి సంస్థ హైదరాబాద్ లేఖ పంపుతూ తెలంగాణ ప్రభుత్వం "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను తేది.06.03.2026 నుండి 12.06.2026 వరకు అమలు చేయగలరని ఉత్తర్వులు జారీచేసినందున, ఈ కార్యక్రమంలో భాగంగా తేది 20.04.2026 నుండి 26.04.2026 వరకు సంక్షేమ వారోత్సవం నిర్వహించబడుతోంది. ఇందులో 5వ రోజు (24.04.2026) నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించబడిందని, ఇట్టి ఈ కార్యక్రమం "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" లో భాగంగా సంక్షేమ వారోత్సవాలు తేది.20.04.2026 నుండి 26.04.2026 వరకు నిర్వహించబడుతునందున, ఇట్టి ఈ కార్యక్రమం నిరుద్యోగ యువతలో, ముఖ్యంగా పేద వర్గాలకు చెందిన వారికి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరియు వ్యాపార ప్రోత్సాహక పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడం, పరిపాలనలో బాధ్యతాయుతతను పెంపొందించడం మరియు సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా కలిగి ఉంది. ఈ కార్యక్రమంనకు అనుగుణముగా జిల్లా స్థాయిలో ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతకు సమాచారం చేరుకోవుటకు 5వ రోజున (తేది.24.04.2026) నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై పెద్ద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగలరని సూచించారు. కావున, ములుగుజిల్లా లోని అన్ని మండలాల పరిది లోని షెడ్యూల్డ్ కులములకు చెందిన అభ్యర్ధులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించుటకు గాను తేది.24.04.2026 రోజున ఉదయం 11:00 గంటలకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడుతునడాని, ఇట్టి కార్యక్రమమునకు ములుగు జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ యువత హాజరై నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరియు వ్యాపార ప్రోత్సాహక పథకాలపై పూర్తి అవగాహన చేసుకోగలరని కోరుతూ శ్రీయుత జిల్లా కలెక్టర్/అధ్యక్షులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లి. తెలియజేసినారు.

# క్షుద్ర పూజల కలకలం భయాందోళనలో బాటసారులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 22 వెంకటాపురం** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని నుగురు బోధపురం గ్రామంలో అర్ధరాత్రిలో క్షుద్ర పూజలు చేసి రోడ్డు ఇరువైపులా పసుపు కుంకుమ తెల్ల బట్టలు జిల్లేడు నిమ్మకాయలు తదితర వస్తువులను రోడ్డుపై వదిలేసి బాటసారిలకు భయాన్ని పెంచే పరిస్థితి కనబడింది

రోడ్డుపై వెళ్తున్న బాటసారులు ఒకసారిగా ఆ ప్రదేశాన్ని చూసి అవ్వక్కైపోయారు ఏం జరిగింది అనే ఆలోచనలో పడ్డారు

ఈ క్షుద్ర పూజలు మనిషి కోసమా లేక గుప్త నిధుల కోసం చేశారా ఆలోచిస్తున్నారు ములుగు జిల్లాలో అనేకసార్లు క్షుద్ర పూజలు చేసిన సంఘటనలు కనబడుతున్నాయి ఏటూరు నాగారం మండల కేంద్రంలో గుప్త నిధుల తవ్వకాలు అని పలుమార్లు పేపర్లో వచ్చిన పట్టించుకునే నాధుడు లేకుండా పోయారు క్షుద్ర పూజలు చేసే ప్రాంతాలు ఏజెన్సీ ప్రాంతాలుగా టార్గెట్ చేసుకుని గుప్త నిధుల తవ్వకాలను గుట్టుచప్పుడు కాకుండా బంగారం వ్యాపారం చేసే వ్యక్తులు పెద్ద ఎత్తున గుప్త నిధుల కోసం తవ్వకాలు చేస్తున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా పోలీసు అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని ఇలాంటి వాటిపైన నిఘా ఏర్పాటు చేసి వారిపైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ఆర్టీసీ సమ్మెతో ఆగిన రవాణా వ్యవస్థ

## ప్రైవేట్ వాహనాల రెట్టింపు చార్జీలకు బలైతున్న ప్రజలు
## ప్రజా ప్రభుత్వంలో ప్రజల కష్టాలు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 22 ములుగు**రాష్ట్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె కారణంగా సామాన్య ప్రజల జీవితం పూర్తిగా అస్తవ్యస్తమైందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఆధారమైన ప్రభుత్వ రవాణా వ్యవస్థ స్తంభించిపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు ఉచిత బస్సు కారణంగా ఇబ్బందులు పడ్డ ప్రైవేట్ వాహనదారులు




ఈ సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకున్న ప్రైవేట్ టాక్సీలు, ఆటోలు ప్రజలపై బలమైన భారం మోపుతున్నాయని జంపన్న మండిపడ్డారు. ప్రైవేట్ వాహనదారులు ప్రయాణికుల జేబులు కొడుతున్న పరిస్థితి

"ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలే మిగిలాయి తప్ప ఉపశమనం కనిపించడం లేదు" అని జంపన్న ఘాటుగా విమర్శించారు. ఆర్టీసీ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల సమస్యలను పట్టించుకోని నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు.

ప్రస్తుతం ప్రజలు రోజువారీ అవసరాల కోసం బయటకు వెళ్లడమే భారంగా మారిందని, రవాణా లేక ఇళ్లలోనే ఇరుక్కుపోయే పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆర్టీసీ సమ్మెను పరిష్కరించాలి.

ప్రజల సమస్యలను విస్మరించే పాలన కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరిస్తూ, తక్షణమే చర్యలు తీసుకుని రవాణా వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.

# ప్రజా ప్రభుత్వంలోనే పేదింటి కల సాకారం
## -బొల్లంపల్లి సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్.



వెల్దండ : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లోనే పేదోడి సొంతింటి కల సాకార మౌతుందని బొల్లంపల్లి సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ అన్నారు . వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీ సమీపంలో అంకమోణికుంట గ్రామానికి చెందిన కొమ్ము రమేష్ కు మంజూరైనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బుధవారం సర్పంచ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనె పేదోడి సొంత ఇంటి కల సాకారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, గ్రామస్తులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పుకు ఉపాధ్యాయులే కీలకం....




**నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి:** కోడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాడి సుగుణ కుమారి పదవి విరమణ అభినందన సభలో పాల్గొన్న మండల విద్యాధికారి భాస్కర్ రావు మాట్లాడుతూ సామాజిక మార్పుకు ఉపాధ్యాయులే కీలక పాత్ర అని అన్నారు.పదవి విరమణ ఉద్యోగంలో చివరి భాగం అని,ఆది వయస్సుకే తప్ప మనసుకు కాదని ఆపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి అన్నారు.గాడి సుగుణకుమారి మాట్లాడుతూ నా 28 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది ఉత్తమ విద్యార్థులను తయారుచేసిన తృప్తి జీవితంలో చాలా ఆనందాన్ని సంతృప్తిని మిగిల్చిందన్నారు. విద్యార్థులు సమాజంలో సేవా తత్పరతను కలిగి ఉండాలని ఆమె కోరారు.కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమని జీవితంలో ఉత్తమ శిష్యులకు మార్గదర్శమని అన్నారు. ఉపాధ్యాయులు రాఘవేందర్,ఖలీల్, రాజేష్,గోపాలకృష్ణ వెంకటస్వామి,కుర్మయ్య సరళ,కవిత,తదితరులు సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గాడి సురేందర్ సూర్య కళ,సుధాకర్, జ్యోత్స్న, దుర్గా ప్రసాద్,జస్వంత్, మిత్రులు శిష్యులు,బంధువులు పెద్ద సంఖ్యలో

# ఆర్ టి సి కార్మికుల సమ్మెకు మద్దతు పలికిన మణికొండ బి.ఆర్.ఎస్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 22 ఏప్రియల్ 2026**స్వర్గీయ పట్లోల్ల ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భముగా కౌకుంట్లకు వెళ్ళే ముందు భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు నెక్నంపూర్ పాఠశాల వద్ద అతని ఆత్మ శాంతికై ఒక నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగినది. మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రోడ్డు రవాణా సంస్థ కార్పొరేషన్ ను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగు లతో సమానంగా జీతాలు ఇస్తామని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని, రిటైర్మెంట్ ప్రయోజనాలను తక్షణం అందిస్తామని, ప్రైవేటీకరణకు పాల్పడ బోమని, డ్రైవర్ల మరియు కండక్టర్ల నియామకాలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగినది. కానీ రెండున్నర సంవత్సరాలు గడిచినను, ఇట్టి హామీలలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. అంతేకాక, మార్చి 13 న సమ్మె చేస్తామని నోటీసు ఇచ్చినప్పటికీ నిన్నటి వరకు లేబర్ కమిషనర్ గానీ, ప్రభుత్వం గానీ చర్చలు ప్రారంభించేందుకు ముందుకు రాక పోవడం





ప్రభుత్వం రోడ్డు రవాణా సంస్థ కార్పొరేషన్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నది. ఇప్పుడు కమిటీ ఏర్పాటు చేసి సమస్యలను పరిశీలిస్తామని చెప్పడం కేవలం కాల యాపన చర్య మాత్రమే. ప్రజా ప్రణాళికలు లేవు, ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి లేదు. గండిపేట ప్రాంతంలోని రోడ్డు రవాణా సంస్థ కార్పొరేషన్ ఉద్యోగు లందరికీ మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ తన పూర్తి మద్దతును తెలియజేస్తూ, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. తదనంతరం కౌకుంట్ల గ్రామానికి వెళ్లి స్వర్గీయ పట్లోల్ల ఇంద్రారెడ్డి సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో మణికొండ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాద్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, భాను చందర్, జైరామ్, షేక్ ఆరిఫ్ మొహమ్మద్, సుమనళిని, బాబు రావు, శ్రీనివాస్, శివ, తిరుపతి, నూకల మంజు, శ్యామలేట్ రేఖ, శ్రీను తది తరులు పాల్గొనడం జరిగినది.

# కాళేశ్వరం పై హైకోర్టు తీర్పు

## ప్రభుత్వ కుట్రలకు చెంపదెబ్బ ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబులిబి

**జిల్లా ప్రజాపాలం ప్రతినిధి ఏప్రిల్ 22 ములుగు** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని చేస్తున్న విష ప్రచారాన్ని, కుట్రలను హైకోర్టు తీర్పుతో ప్రకృతి ముఖాన కొట్టినట్లయిందని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రంగా ఖండించారు.



కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలు భగ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం రాజకీయ కక్షతోనే కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్‌ను వేసిందని, ఆ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతా అర్థరహితమని కోర్టు తీర్పుతో తేలిపోయిందని ఆయన విమర్శించారు.

కోర్టు తీర్పు చారిత్రాత్మకం పీసీ ఘోష్ కమిషన్ విచారణ తీరును హైకోర్టు తప్పుబట్టడం, ఆ నివేదికను నిలిపివేయడం తెలంగాణ ప్రజల విజయమని లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు.

ప్రభుత్వ కనుసన్నల్లో సాగే విచారణలకు కాలం చెల్లిందని ఆయన హెచ్చరించారు.

కాళేశ్వరమే జీవాధారం ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, అబద్ధాలు ప్రచారం చేసినా తెలంగాణ రాష్ట్రానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఒక వరప్రదాయిని అని, అది కోట్లాది మంది రైతుల జీవనాడి అని ఆయన స్పష్టం చేశారు.

కేసీఆర్ గారి దార్శనికత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎంతో దార్శనికతతో నిర్మించిన ఈ అద్భుత కట్టడాన్ని బదనం చేయాలని చూస్తే

# శిధిలావస్థలో ఉన్న నీటి ట్యాంకు తొలగింపు



వెల్దండ :మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు శిథిలావస్థలో ఉన్న నీటి ట్యాంకును తొలగింపు చేయాలని గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అభ్యర్థన మేరకు బుధవారం అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరి అవసరాల నిమిత్తం 40 ఏళ్ల క్రిందట నిర్మించిన నీటి ట్యాంకు శిథిలావస్థలోకి చేరి కూలిపోయే స్థితిలోకి వచ్చిందన్నారు.ఎమ్మెల్యే సహకారంతో పాత నీటి ట్యాంకు ను తొలగించి కొత్త ట్యాంకు నిర్మిస్తామనిన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి బస్నమోని శ్రీనివాస్, ఆర్ డబ్లుఎస్ డిఇ సంధ్యారాణి, ఆర్ డబ్లుఎస్ ఏఇ లలిత, వార్డు సభ్యులు ఎస్ శేఖర్,బాదేపల్లి రమేష్ , కార్యదర్శి గిరి, మంగళగిరి శ్రీను, ఆర్ డబ్లు ఎస్ సిబ్బంది రామకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వం అండగా

## విధి నిర్వహణలో మరణించిన గిగ్ వర్కర్ల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా -- మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్: ఏప్రిల్ 22: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్కర్ల కుటుంబ సభ్యులకు కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి గారు ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.

గిగ్ వర్కర్లు లోకుర్తి నరేష్, జీ. శ్యామ్ సుందర్ మరియు అహ్మద్ బిన్ అబ్దుల్ ఖాదర్ కుటుంబ సభ్యులకు మంత్రి స్వయంగా చెక్కులు అందజేశారు.

సెక్రటేరియట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్లకు అండగా నిలుస్తూ అసెంబ్లీలో గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ చట్టాన్ని ఆమోదించిందని తెలిపారు. గిగ్ వర్కర్లకు ఇలాంటి రక్షణ, భద్రతా వలయం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఏ కార్మికుడికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. గిగ్ వర్కర్లు అయినా, హమాలీలు



అయినా అందరికీ ప్రభుత్వం నుండి తగిన సహాయం, పరిరక్షణ అందాల్సిందేనని అన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గిగ్ వర్కర్ల యూనియన్ కీలక పాత్ర పోషించిందని, వారు కార్మిక శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ చర్యలను సాధ్యంచేసారని మంత్రి అభినందించారు.

ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ గిగ్ వర్కర్లు మరియు బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేయదని, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమం లో కార్మిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ ఈ. గంగాధర్, గిగ్ వర్కర్ల యూనియన్ నాయకుడు సలావుద్దీన్ మరియు ఇతరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించడంతో పాటు తమకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారికి, కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ గ మారిన ఏటూరు నాగారం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 22 ఏటూరు నాగారం** ఏటూరు నాగారం మండల పరిధిలోని ఆకుల వారి ఘనపురం రెవెన్యూ గ్రామ శివారులో గల రాళ్ల కుంట చెరువు శీఖాశీ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న గిరిజనులు గిరిజ నేతలు నిర్మిస్తున్న ఇండ్లను ఈరోజు ఎమ్మార్వో కార్యాలయం నుంచి సంబంధిత సిబ్బందితో నిర్మించిన ఇళ్లను తొలగించారు ఎమ్మార్వో జగదీష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్లను తొలగిస్తూ వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు



# జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి ముందు నివసిస్తున్న ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్ కు తప్పిన పెను ప్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :ఆందోల్ మండలశీ జోగిపేట పట్టణంలో కొన్ని రోజులుల నుంచి భారీగా ఎండలు కొట్టడంతో ప్రజలు బయటికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో ఒక్కసారిగా వాతావరణం మారడంతో ఈదురుగాలులతో వర్షం రావడంతో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉంటున్నటువంటి ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లు వర్షం రావడంతో మున్సిపల్ ఆఫీస్ పక్కనే ఉన్నటువంటి షెడ్డులోకి వెళ్లే క్రమంలో పెద్ద చెట్టు విరిగి షెడ్ పై పడింది గమనించినటువంటి డ్రైవర్ అక్కడ నుండి వెళ్లడంతో తృటిలో ప్రమాదం తప్పింది. ప్రమాదం తప్పడంతో అక్కడ ఉన్నటువంటి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదంగా ఉన్నటువంటి చెట్లను వెంటనే తొలగించాలని అధికారులకు ప్రజలు సూచించారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు శాఖల వారీగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** ఏప్రిల్ 22, 2026-నిర్మల్:- మన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు గాను ఇప్పటి నుంచే సంబంధిత శాఖల అధికారులందరూ తగు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాబోవు రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు ముందస్తు ప్రణాళికలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి, ఎక్సై జ్, మున్సిపల్, తదితర శాఖల ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో నాటే మొక్కలకు సంబంధించి ప్రణాళికలు ఇప్పటినుంచి సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో నాటిన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖ ఆధ్వర్యంలో వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకానికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం: 'రివర్స్ టూరిజం'

**'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' కు జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

**ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించిన మంత్రి జూపల్లి**

**హైదరాబాద్ పయనమైన 250 మంది అడవి బిడ్డలు**

**మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్న ఆదివాసీ బృందం**

**తారామతి బారదరి లో సాదర స్వాగతం పలకనున్న పర్యాటక శాఖ అధికారులు**




ఉట్నూరు, ఏప్రిల్ 22: రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో సరికొత్త ఒరవడికి నాంది పడింది. కేవలం నగరవాసులు ప్రకృతిని చూడటానికి పల్లెలకు వెళ్లడమే కాకుండా, అడవి బిడ్డలు సైతం ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వైభవాన్ని కళ్లారా చూడాలన్న సంకల్పంతో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'రివర్స్ టూరిజం'కు శ్రీకారం చుట్టారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం గోండు గూడెంలో బుధవారం నిర్వహించిన 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఆదివాసీలకు కొత్త అనుభవాలు ఇవ్వడం, నగర జీవన విధానం పరిచయం చేయడం, ఆత్మవిశ్వాసం పెంచడం, రెండు సంస్కృతుల మధ్య అవగాహన పెంచడం, సాంస్కృతిక మార్పిడి, అంతిమంగా ఆదివాసీల



జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు వివరించారు.

ఆదివాసీలతో మమేకమైన మంత్రి

కార్యక్రమాన్ని ప్రారంభించడమే కాకుండా, మంత్రి జూపల్లి స్వయంగా ఆదివాసీలతో కలిసి బస్సులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రయాణ పొడవునా వారితో ముచ్చటిస్తూ పర్యటన లక్ష్యాన్ని వివరించారు. "బయటి ప్రపంచంతో అనుసంధానం కావడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నగరాల్లోని అభివృద్ధిని చూసి చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలి. ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలి. అప్పుడే ఆదివాసీల జీవన ప్రమాణాల్లో మార్పులు వస్తాయి" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

నగర నాగరికతకు – సంస్కృతికి వారధి

ఆదివాసీల విశిష్ట సంస్కృతికి, నగర నాగరికతకు మధ్య ఈ కార్యక్రమం ఒక వారధిలా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. 5 ప్రత్యేక బస్సుల్లో బయలుదేరిన 250 మంది ఆదివాసీలు మధ్యాహ్నం హైదరాబాద్‌లోని తారామతి బారాదరికి చేరుకుంటారు. రెండు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో విమానాశ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, లుంబినీ పార్క్, శిల్పారామం వంటి ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ కామ్డే పాల్గొన్నారు. వీరితో పాటు డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆత్రం సుగుణ, కాంగ్రెస్ నాయకులు ఆత్రం సక్కు, సోయం బాపురావు, ఆడే గజేందర్ తదితరులు పాల్గొన్నారు,

# మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి :: జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్ జి




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 22 ములుగు**బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి శాపంగా మారిన మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

యువత, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా పోలీస్, ఎక్సైజ్ మరియు విద్యాశాఖలు ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి సాగు, విక్రయాలు, అక్రమ రవాణాకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



విద్యాసంస్థల పరిసరాల్లో డ్రగ్స్ విక్రయాలు జరగకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, గ్రామ, మండల స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ములుగు సామాజిక ఆసుపత్రి లో ప్రత్యేకంగా డి అడిక్షన్ కేంద్రం అందుబాటులో ఉందని మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రత్యేక వైద్య నిపుణులతో సైకాలజిస్ట్ లతో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో డీఎస్పీ కిషోర్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, డీఏఓ, డీసీఓ, కలెక్టరేట్ పర్యవేక్షకుడు మహేష్ బాబు,ఎక్సైజ్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నాందేడ్ల భాస్కర్ రావు మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాందేడ్ల భాస్కరరావు గారి మృతి పట్ల, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, తీవ్ర సంతాపం తెలిపారు, రాష్ట్ర శాసనసభ సభ్యుడిగా, మంత్రిగా, పార్లమెంటు సభ్యులుగా, ముఖ్యమంత్రిగా, సుదీర్ఘ రాజకీయ జీవితంలో, అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో, భాగస్వాములు అయ్యారని, నాందేడ్ల కుటుంబ సభ్యులకు, మనోధైర్యం కల్పించాలని, నాందేడ్ల భాస్కర్ రావు ఆత్మకు, శాంతి చేకూర్చాలని, మంత్రి దామోదర్ రాజనర్సింహ దేవుని ప్రార్థించారు

# హైకోర్టు తీర్పు రేవంత్ సర్కారుకు చెంపపెట్టు..
# చిల్లర రాజకీయాలు మాని మేడిగడ్డకు మరమ్మతులు చేయాలి.

**హైకోర్టు తీర్పు నేపథ్యంలో మీడియాతో మాజీ మంత్రి హరీశ్ రావు...**

**ప్రాథమిక హక్కులను, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు.**

**వంద కాంపోనెంట్లలో రెండు పిల్లర్లు కుంగితే లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ కాంగ్రెస్ చేసిన గోబెల్స్ ప్రచారం బట్టబయలైంది.**

**చిల్లర రాజకీయాలు, కక్షసాధింపులు మాని ఆ రెండు పిల్లర్లకు వెంటనే మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించాలి.**

**ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు బనాయించి లొంగదీసుకోవాలని చూస్తే భయపడేది లేదు, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం.**

**ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమ్మెకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుంది, తక్షణమే వారితో ప్రభుత్వం చర్చలు జరపాలి. మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్స్**

ఘగత బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లి రాజకీయ లబ్ధి పొందాలన్న దురుద్దేశంతోనే ఎన్నికల ముందు, గడచిన రెండేళ్లుగా కాంగ్రెస్ రకరకాల లీకులు ఇస్తూ, అక్రమ కేసులు బనాయిస్తూ వచ్చింది.ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు చెల్లదని, దాని ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు.

రేవంత్ రెడ్డి ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మాని కుంగిన రెండు పిల్లర్లను వెంటనే మరమ్మతులు చేసి రైతాంగానికి సాగునీరు అందించాలి.

ఇప్పటికే రెండున్నరేళ్ల విలువైన సమయాన్ని వృథా చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టులోని 100 కాంపోనెంట్లలో మేడిగడ్డ ఒకటి.

అందులో పదుల సంఖ్యలో ఉండే పిల్లర్లలో రెండు మాత్రమే కుంగితే, లక్ష కోట్లు కొట్టుకుపోయాయని అబద్ధాన్ని పదేపదే చెబుతూ కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారానికి పాల్పడింది.

ఈ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. కాళేశ్వరమే ఈ రాష్ట్రానికి ప్రాణాధారం.

హైదరాబాద్ తో సహా 70 శాతం తెలంగాణకు తాగునీరు, 37 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అద్భుత ప్రాజెక్టు.

రాజకీయాలు చేయడానికి అనేక వేదికలు ఉన్నాయి కానీ రాష్ట్ర ప్రయోజనాలను, రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయకూడదు.

నిజానికి ఒక 100, 200 కోట్లు ఖర్చు పెడితే కాళేశ్వరం ద్వారా మరో రెండు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది. కానీ గత రెండున్నరేళ్లుగా ల్యాండ్ అక్విజిషన్ కు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మోటార్లు, రిజర్వాయర్లు అన్నీ సిద్ధంగా ఉన్నాయి, కేవలం కుట్రతోనే ఆపారు.

పర్ఫార్మెన్స్ మీద రాజకీయాలు జరగాలి. మాకంటే మంచి సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీలు, 420 హామీల మీద దృష్టి పెట్టి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి.

ఎన్డీఎస్ఏ అనేది కేవలం ఇంజనీరింగ్ టెక్నికల్ రిపోర్ట్ మాత్రమే.

దాంట్లో ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధం ఉండదు. మళ్లీ అవే చిల్లర రాజకీయాలు చేస్తే న్యాయస్థానాలు మరోసారి తగిన బుద్ధి చెబుతాయి.

అసెంబ్లీ సాక్షిగా రెండున్నరేళ్లుగా ప్రభుత్వ వైఫల్యాలను, స్కాములను బయటపెడుతున్నాం. సమాధానం చెప్పుకోలేక మమ్మల్ని సస్పెండ్ చేయడమే కాకుండా, నేను అవినీతిని బయటపెట్టిన 48 గంటల్లోనే నా మీద రెండు ఎంక్వైరీలు వేశారు.

తప్పులు సరిదిద్దుకోవడం మానేసి ప్రతిపక్షాలను వేధించడం, అక్రమ కేసులతో లొంగదీసుకోవాలని చూస్తున్నారు.

మేము కేసీఆర్ నాయకత్వంలో రాటుదేలిన ఉద్యమకారులం, రాష్ట్ర ప్రయోజనాల కోసం రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా మా పోరాటం ఆగదు.

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. వరి ధాన్యంలో 5 కిలోల తరుగు తీస్తున్నారు, మొక్కజొన్న, సెనగలు, పొద్దుతిరుగుడు కొనే దిక్కు లేదు.

రుణమాఫీ కాలేదు, రైతు భరోసా పడలేదు. కరెంట్ లేక రైతులు రోడ్లెక్కినా ఏ ఒక్క మంత్రీ పట్టించుకోవడం లేదు.



ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యార్థులు, యాజమాన్యాలు రోడ్డున పడ్డారు.

సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడింది. రేవంత్ రెడ్డి ముందు వీటి మీద దృష్టి పెట్టాలి.

రాజకీయ కాలయాపన చేస్తే ప్రజాక్షేత్రంలో పీఠం కదిలిపోవడం ఖాయం. భయకంపితులై మాట్లాడుతున్న రేవంత్ మాటలే దీనికి నిదర్శనం.

కేంద్ర మంత్రి బండి సంజయ్ మాటలకు ఎలాంటి విలువ లేదు. ముందుగా గోదావరి ఝఅన్ఝఎష్ట్రవత్ఝశ్రీఝ లింక్ ద్వారా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకోవాలి.

ఆంధ్రాకు ప్యాకేజీలు, ప్రాజెక్టులు వస్తుంటే తెలంగాణకు ఏమొస్తుందో సంజయ్ సమాధానం చెప్పాలి.

ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది.

కేసీఆర్ ప్రభుత్వమే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపి, జీవో ఇచ్చింది.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కార్మికులు అడుగుతున్నారు. కొత్తవి ఏమీ అడగడం లేదు. మహాలక్ష్మి పథకం పెట్టి ఆర్టీసీకి ఇవ్వాల్సిన 3 వేల కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం చెల్లించడం లేదు.

నిధులు లేకపోవడంతో కార్మికులకు డీఏలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేకపోతున్నారు. బడ్జెట్ లో చూపిస్తున్నా నిధులు విడుదల చేయడం లేదు. బీఆర్ఎస్ హయాంలో ఏటా 1500 కోట్ల గ్రాంట్ ఇచ్చాం. తక్షణమే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలి.

# కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలను బయటపెడుతూ
# హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో హైకోర్టుకు కేటీఆర్ ధన్యవాదాలు

**ఇది ముమ్మాటికి తెలంగాణ ప్రజల మరియు తెలంగాణ రైతాంగ విజయం**

**ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రాజకీయాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును పండబెట్టడం పక్కన పెట్టడం అపాలి**

**రాజకీయాల కోసం రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేయవద్దు**

**ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని చేసిన రాజకీయం చాలించి చిల్లర ప్రచారాలు బంద్ చేసి ప్రాజెక్టు మరమ్మతుల పైన దృష్టి పెట్టాలి**

**ఇప్పటికైనా యాక్టింగ్ బంద్ చేసి వాటర్ లిఫ్టింగ్ మొదలు పెట్టాలని సూచన**

కాంగ్రెస్ పార్టీ ఇన్ని రోజుల పాటు కాళేశ్వరం ప్రాజెక్టు పైన చేసిన అన్ని కుట్రలకు ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుతోముగింపు పడిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాళేశ్వరాన్ని 'కూలేశ్వరం' అంటూ పిట్టల దొరల మాదిరి అడ్డగోలుగా అబద్ధపు ప్రచారాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టు చెంప చెల్లుమనిపించే తీర్పు ఇచ్చిందన్నారు. కూలింది కాళేశ్వరం కాదు అని, కాంగ్రెస్ పార్టీ గారడీ మాటలు, కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలు కూలిపోయాయని కేటీఆర్ అన్నారు. పీసీ ఘోష్ (గ్రాజ +ష్ట్రశీంవ) కమిషన్ నివేదిక కాదు అది, పీసీసీ నివేదిక అని ఎప్పటి నుంచో చెబుతున్నామని, కాంగ్రెస్ పార్టీ కావాలనే కాళేశ్వరం ప్రాజెక్టు పైన కుట్రలు చేస్తున్నదని ముందు నుంచి తాము చెబుతున్న మాటలకు హైకోర్టు తీర్పు సాక్ష్యంగా నిలిచిందన్నారు.

కాళేశ్వరం పైన కాంగ్రెస్ చేసిన దుష్ప్రచారం ఈ రోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో పటాపంచలైందన్నారు.

అబద్ధాలతో అద్భుతాల నిజాన్ని చాలా కాలం దాచలేరు. కాళేశ్వరం మహాత్మ్యాన్ని కూడా కనిపించకుండా చేయలేరని మళ్లీ తేలిపోయింది. రాహుల్ గాంధీ గారిని తీసుకొచ్చి ఆ బ్యారేజ్ మీద నిలబెట్టి, అక్కడ ఉన్న ఒక పర్రెను చూపిస్తూ "ఇది మొత్తం కూలిపోయింది, కొట్టుకుపోయింది" అని చెప్పి చేసిన చిల్లర ప్రచారం ఇవాళ కొట్టుకుపోయింది. అంతిమ విజయం సత్యానిదే అని రుజువైంది. గోబెల్స్‌ను మించి దుష్ప్రచారం చేసిన ధూర్తులందరికీ ఇవాళ గుణపాఠం చెప్పే తీర్పును మన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చింది. ముందుగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టుకు మా పార్టీ పక్షాన, మా అందరి పక్షాన, తెలంగాణ రైతాంగం పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అబాండాలు వేసి, అబద్ధాల ప్రచారం చేసి, ఇష్టం వచ్చినట్టు పిచ్చి ప్రచారాలు చేసిన రాజకీయ రాబందులకు చెంప చెల్లుమనిపించే విధంగా ఇవాళ రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఇవాళ గెలిచింది తెలంగాణ ప్రజలు. ఇవాళ గెలిచింది తెలంగాణ రైతులు అన్నారు.

60 ఏళ్ల పాటు తెలంగాణ కరువుతో, సాగునీటి కొరతతో ఇబ్బందులు పడిన విషయాన్ని గుర్తించి అయినా, కాళేశ్వరం పైన రాజకీయ రాబందుల మాదిరి వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ తీర్పుతో సిగ్గు తెచ్చుకొని జ్ఞానోదయం కలిగి వెంటనే దానిని మరమ్మతులు చేయాలని కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ దుర్మార్గులే ఏదో కుట్ర చేసి ఉంటారని, ఆ విషయం కూడా నిలకడగా తెలుస్తుందన్నారు.

94,000 కోట్ల రూపాయల కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్లు కూలి 400 కోట్ల రూపాయల మరమ్మతులు అవసరమయ్యాయని, వాటిని స్వయంగా కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సంస్థనే తిరిగి కడతామన్నా వారిని బెదిరించి మరి అడ్డుకొని కాళేశ్వరం పూర్తిగా కూలిపోయేలా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేసిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇన్ని రోజుల పాటు కాళేశ్వరం ప్రాజెక్టు పైన అడ్డగోలుగా కుట్రలు చేశారని కేటీఆర్ మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి తెలంగాణ సాగునీటి పైన, రైతాంగ భవిష్యత్తు పైన కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఆడిన కుట్రకు ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో సమాధానం దొరికిందన్నారు.

కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలను బయటపెడుతూ హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో హైకోర్టుకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఇది ముమ్మాటికి తెలంగాణ ప్రజల మరియు తెలంగాణ రైతాంగ విజయం అని కేటీఆర్ అన్నారు.గోదావరి నది ఉన్నంత కాలం కాళేశ్వరం ప్రాజెక్టు ఉంటుందని, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన చరిత్ర కేసీఆర్‌ది అని కేటీఆర్ అన్నారు.

ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రాజకీయాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును పండబెట్టడం పక్కన పెట్టి వెంటనే ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రయత్నం చేయాలన్నారు.

ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీకి భారత రాష్ట్ర సమితి పైన, పార్టీ నేతల పైన కోపం ఉంటే ఎన్ని విచారణలైనా చేసుకోండి కానీ రైతులను ఇబ్బంది పెట్టవద్దని కేటీఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇప్పటికైనా కాళేశ్వరం పైన దుష్ప్రచారాలు చేస్తూ గాసిప్స్ పైన దృష్టి పెట్టకుండా గవర్నెన్స్ మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పైన ఆగమేఘాల మీద స్పందించిన బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం, ఎందుకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూలిన ప్రాజెక్టుల పైన ఎందుకు స్పందించలేదు, కనీసం రిపోర్టు కూడా అడగలేదు అని మండిపడ్డారు.




ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని చేసిన రాజకీయం చాలించి చిల్లర ప్రచారాలు బంద్ చేసి ప్రాజెక్టు మరమ్మతుల పైన దృష్టి పెట్టాలని కేటీఆర్ సూచించారు. ఇప్పటికైనా యాక్టింగ్ బంద్ చేసి వాటర్ లిఫ్టింగ్ మొదలు పెట్టాలని సూచించారు.

రేవంత్ రెడ్డికి, కేంద్రానికి సంబంధం లేకపోతే కేంద్ర సోలిసిటర్ జనరల్ ఈ కేసును ఎందుకు ముందుకు తీసుకువెళ్లడం లేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్డీఏ భాగస్వామిలా మారిపోయారని, ఆయన ఒక 'హైబ్రిడ్ ముఖ్యమంత్రి' అని ఎద్దేవా చేశారు. పొద్దున్న కాంగ్రెస్ పాట పాడుతూ, సాయంత్రం బీజేపీతో కలిసిపోతున్నారని, ఏనాటికైనా కాంగ్రెస్‌ను 15 కిలోమీటర్ల లోపల బొందపెట్టి, ఆ పార్టీ మళ్ళీ కోలుకోకుండా చేసేది రేవంత్ రెడ్డే అని కేటీఆర్ జోస్యం చెప్పారు. చివరకు రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని అన్నారు. రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరుగుతూ, ఆయన ముమ్మాటికీ 'అజ్మల్ కసబ్' వంటి తీవ్రవాది అని విమర్శించారు. కసబ్ ఏ విధంగా అయితే కెమెరాలకు దొరికిపోయాడో, రేవంత్ రెడ్డి కూడా కెమెరాల సాక్ష్యంగా దొరికిపోయిన 'ఓటుకు నోటు' దొంగ అని మండిపడ్డారు.

అలాంటి కేసుకుని బిజెపి పట్టించుకోవడం లేదు అన్నారు. కేవలం

రేవంత్ అన్నట్లు మాకు ప్రతి పక్ష హోధా రాదు.... ముమ్మాటికి అధికార పక్షహోధానే వస్తుందని కెటిఅర్ అన్నారుస

## కాళేశ్వరం కేసులో న్యాయం గెలిచింది.. పీసీ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పుకు హర్షం..

### మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి..

కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పును మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించడం న్యాయం గెలిచినట్లేనని పేర్కొన్నారు. కమిషన్ విచారణలో ప్రాథమిక న్యాయ నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన బలం లేదని తేలిందన్నారు. ముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించడం అత్యంత కీలక పరిణామమని తెలిపారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు, మాజీ మంత్రి హరీష్ రావు గారిపై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కమిషన్‌లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడిందని విమర్శించారు.

అయితే న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడగా చివరకు నిజం గెలిచిందని అన్నారు. తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మరియు మాజీ మంత్రి హరీష్ రావు గారి ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కక్షపూరితంగా వ్యవహరించాయని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతులను సకాలంలో చేపట్టకుండా దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం చేశారని, గత్యంతరం లేక ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు.

కాళేశ్వరం అంశంలో కేసీఆర్ గారిపై చేసిన ఆరోపణలు నిరాధారమని ఈ తీర్పుతో స్పష్టమైందని, కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలకు ఈ తీర్పుతో కనువిప్పు కలగాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనే విశ్వాసానికి ఈ హైకోర్టు తీర్పు నిదర్శనమని తెలిపారు.



### ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు ఎలా ధారాదత్తం చేస్తారు: తలసాని ఆగ్రహం




తెలంగాణలో ఆర్టీసీ సమ్మె ప్రారంభమయింది. బస్సులు ఎక్కడికక్కడ డిపోలకే పరిమితమయ్యాయి. ఆర్టీసీ సమ్మె కారణంగా సాధారణ ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆయన మండిపడ్డారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com